# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఇరవై ఐదవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 25

[اللغة التلغو]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

25

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవై ఐదవ భాగం - ఇలైహి యురద్దు

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగఢీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878



ప్రకాశకులు:

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

25

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ
దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:
"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవై ఐదవ భాగం - ఇలైహి యురద్దు

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్‌జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878

ప్రకాశకులు:

## ఇదారా ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు

Contact Address:
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

47-54 వాక్యాల అనువాదం:

47 ఆ గడియకు సంబంధించిన జ్ఞానం అల్లాహ్ వద్దనే ఉన్నది. తమ తొడిమలనుండి బయటికి వచ్చే ఫలాలన్నింటినీ ఆయనే ఎరుగును. ఆయనకు తెలియకుండా ఏ స్త్రీ అయినా గర్భం దాల్చదు, ఏ స్త్రీ అయినా ప్రసవించదు. ఆయన వారిని కేకవేసి, "ఎక్కడ ఉన్నారు ఆ నా భాగ స్వాములు?" అని అడిగే రోజున వారు ఇలా అంటారు, "ఈనాడు మాలో దానికి సాక్ష్యమిచ్చేవాడు ఎవడూ లేడని మేము ఇది వరకే మనవి చేసుకున్నాము."48 ఆ సమయంలో వారు ఇంతకు పూర్వం మొరపెట్టుకున్న దైవాలన్నీ మటు మాయమైపోతాయి. ఇప్పుడు తమ కొరకు ఆశ్రయ స్థానమనేది ఏదీలేదని వారు గ్రహిస్తారు. 49 మానవుడు మేలు కోసం ప్రార్థిస్తూ ఎన్నడూ అలసిపోడు. అతనికి ఏదైనా ఆపద కలిగినప్పుడు, నిరాశా నిస్పృహలకు లోనై భగ్నహృదయుడవుతాడు. 50 కాని కష్టకాలం తీరిపోయిన తరువాత, మేము అతనికి మా కారుణ్యాన్ని రుచి చూపినప్పుడు ఇలా అంటాడు, "నేను అసలు దీనికే అర్హుణ్ణి. ప్రళయం ఎప్పుడైనా వస్తుందని నేను అనుకోవటం లేదు. కాని ఒకవేళ నిజంగానే నేను నా ప్రభువు వైపునకు మరలింపబడితే, అక్కడ కూడా నేను సుఖాలనే అనుభవిస్తాను." నిశ్చయంగా సత్య తిరస్కారులకు వారు ఏమేమి చేసి వచ్చారో మేము తప్పకుండా తెలియజేస్తాము. వారికి మేము జుగుప్సాకరమైన శిక్షను రుచి చూపిస్తాము. 51 మానవుడికి మేము కానుకలను ప్రసాదించినప్పుడు, ముఖం త్రిప్పుకుంటాడు, విర్రవీగుతాడు. కాని అతనికి ఏదైనా ఆపద కలిగినప్పుడు, సుదీర్ఘమైన ప్రార్థనలు చేస్తాడు. 52 ప్రవక్తా! వారితో ఇలా అను, "ఎప్పుడైనా మీరు ఇలా కూడా ఆలోచించారా- ఒకవేళ నిజంగానే ఈ ఖుర్‌ఆన్ అల్లాహ్ తరపు నుండి వచ్చి, దానిని గనక మీరు తిరస్కరిస్తూ ఉన్నట్లయితే, దానిని వ్యతిరేకించటంలో చాల దూరం వెళ్ళిపోయిన వ్యక్తిని మించిన మార్గభ్రష్టుడెవడు?" 53 మేము త్వరలోనే వారికి మా సూచనలను వారు ఉన్న ప్రపంచంలోనూ చూపిస్తాము, వారిలోనూ చూపిస్తాము. చివరకు ఈ ఖుర్‌ఆన్ నిస్సందేహంగా సత్యమైనదని వారికి విశదమైపోతుంది. నీ ప్రభువు ప్రతి దానికి సాక్షి అనే విషయం సరిపోదా? 54 తెలుసుకో, వారు తమ ప్రభువును కలుసుకునే విషయం పట్ల సందేహం కలిగి ఉన్నారు. విను, ఆయన ప్రతి వస్తువునూ పరివేష్టించి ఉన్నాడు.

إِلَيْهِ يُرَدُّ عِلْمُ السَّاعَةِ ۚ وَمَا تَخْرُجُ مِن ثَمَرَاتٍ
مِّنْ أَكْمَامِهَا وَمَا تَحْمِلُ مِنْ أُنثَىٰ وَلَا تَضَعُ إِلَّا
بِعِلْمِهِ ۚ وَيَوْمَ يُنَادِيهِمْ أَيْنَ شُرَكَائِي قَالُوا
آذَنَّاكَ مَا مِنَّا مِن شَهِيدٍ ﴿٤٧﴾ وَضَلَّ عَنْهُم مَّا
كَانُوا يَدْعُونَ مِن قَبْلُ ۖ وَظَنُّوا مَا لَهُم مِّن
مَّحِيصٍ ﴿٤٨﴾ لَّا يَسْأَمُ الْإِنسَانُ مِن دُعَاءِ الْخَيْرِ
وَإِن مَّسَّهُ الشَّرُّ فَيَئُوسٌ قَنُوطٌ ﴿٤٩﴾ وَلَئِنْ أَذَقْنَاهُ
رَحْمَةً مِّنَّا مِن بَعْدِ ضَرَّاءَ مَسَّتْهُ لَيَقُولَنَّ هَٰذَا
لِي وَمَا أَظُنُّ السَّاعَةَ قَائِمَةً وَلَئِن رُّجِعْتُ إِلَىٰ
رَبِّي إِنَّ لِي عِندَهُ لَلْحُسْنَىٰ ۚ فَلَنُنَبِّئَنَّ الَّذِينَ كَفَرُوا
بِمَا عَمِلُوا وَلَنُذِيقَنَّهُم مِّنْ عَذَابٍ غَلِيظٍ ﴿٥٠﴾
وَإِذَا أَنْعَمْنَا عَلَى الْإِنسَانِ أَعْرَضَ وَنَأَىٰ بِجَانِبِهِ
وَإِذَا مَسَّهُ الشَّرُّ فَذُو دُعَاءٍ عَرِيضٍ ﴿٥١﴾ قُلْ
أَرَأَيْتُمْ إِن كَانَ مِنْ عِندِ اللَّهِ ثُمَّ كَفَرْتُم
بِهِ مَنْ أَضَلُّ مِمَّنْ هُوَ فِي شِقَاقٍ بَعِيدٍ ﴿٥٢﴾
سَنُرِيهِمْ آيَاتِنَا فِي الْآفَاقِ وَفِي أَنفُسِهِمْ حَتَّىٰ
يَتَبَيَّنَ لَهُمْ أَنَّهُ الْحَقُّ ۗ أَوَلَمْ يَكْفِ بِرَبِّكَ أَنَّهُ
عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ﴿٥٣﴾ أَلَا إِنَّهُمْ فِي مِرْيَةٍ
مِّن لِّقَاءِ رَبِّهِمْ ۗ أَلَا إِنَّهُ بِكُلِّ شَيْءٍ مُّحِيطٌ ﴿٥٤﴾

## వాక్యాల సంబంధం

ప్రవక్త (స) ప్రళయం సంభవిస్తుందని, తీర్పుదినం రాబోతున్నదని, విశ్వసించి సత్కార్యాలు చేయమని హితబోధ చేసినప్పుడు అవిశ్వాసులు, విగ్రహారాధకులు అది ఎప్పుడు వస్తుంది? అని ఎగతాళిగా కొట్టిపారేసేవారు. ఇప్పటి వరకు ఎందుకురాలేదని, అది ఎంత మాత్రం రానేరాదని, ఈ ప్రవక్త అసత్యం పలుకుతున్నాడని అభాండాలు, నిందలు మోపేవారు. అంతేకాక ఈ ప్రవక్త ప్రళయం వచ్చే సమయాన్ని గురించి తెలుపలేదని, ఒకవేళ ప్రళయం వచ్చేదే అయితే, అది వచ్చే సమయాన్ని కూడా తెలిపేవారని మొండిగా వాదించేవారు" అని వెనుకటి వాక్యాల్లో పేర్కొనటం జరిగింది.

అయితే ఈ వాక్యాల్లో అల్లాహ్ సమాధానం కూడా ఇవ్వటం జరిగింది. దైవప్రవక్త బాధ్యత కేవలం ప్రళయం పట్ల హెచ్చరించడం మాత్రమే అని, ప్రళయం ఎప్పుడు వస్తుంది, ఎన్ని రోజులలో వస్తుంది, ఎన్ని సంవత్సరాల్లో వస్తుంది అని తెలియపర్చటం ప్రవక్త బాధ్యత కాదని గుర్తుచేయటం జరిగింది. ప్రళయానికి సంబంధించిన ఏ విషయమైనా అది కేవలం అల్లాహ్‌కే తెలుసు. అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ తెలియదు. అల్లాహ్ తానుకోరినప్పుడు ప్రళయాన్ని సంభవింపజేస్తాడు. ఈ ప్రపంచంలో మానవునికి తెలియని చాలా విషయాలు ఉన్నాయి. వాటిని గురించి అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియదు. ఉదాహరణకు చెట్ల ఫలాలు, ఆ పండ్లు పండుతాయా పండవా? దాని వల్ల మానవునికి లాభం కలుగుతుందా? లేదా? వీటిని గురించి మానవులకు ఏమాత్రం జ్ఞానం కూడా లేదు. అల్లాహ్ తలచుకుంటే పండ్లు పండుతాయి. మానవులకు లాభం కలుగుతుంది. లేకపోతే లేదు.

అదే విధంగా గర్భవతి బిడ్డను కంటుందా? లేక కనదా? ఆ పుట్టబోయే బిడ్డ మంచివాడవుతాడా? చెడ్డ వాడౌతాడా? వీటిని గురించి కూడా కేవలం అల్లాహ్‌కే తెలుసు. అదే విధంగా ప్రళయం ఎప్పుడు సంభవిస్తుంది అనేది కూడా మనకు తెలియదు. ఇవన్ని అల్లాహ్ ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉన్నాయి. అల్లాహ్ కోరినప్పుడు ఇవన్నీ సంభవిస్తాయి. అల్లాహ్ (త) సూరే లుఖ్మాన్‌లో ఇలా అంటున్నాడు: "ప్రళయానికి సంబంధించిన జ్ఞానం కేవలం అల్లాహ్ వద్దనే ఉంది. ఇంకా ఆయనే వర్షాన్ని కురిపిస్తాడు. తల్లి గర్భంలో ఏముందో కూడా ఆయనకే తెలుసు. తాను రేపు ఏమి సంపాదిస్తాడో కూడా ఏమానవునికీ తెలియదు. అదే విధంగా తాను ఎప్పుడు, ఎక్కడ మరణిస్తాడో కూడా ఏ మానవునికీ తెలియదు. అయితే అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి తెలుసు. (లుఖ్మాన్:34)

## 47-54 వాక్యాల వ్యాఖ్యానం:

47 అంటే అల్లాహ్‌కు తప్ప మరెవరికీ ప్రళయ జ్ఞానం లేదు. అందువల్లే జిబ్రయీల్ (అ) ప్రవక్త (స)ను ప్రళయం సంభవించటాన్ని గురించి ప్రశ్నిస్తే, ప్రవక్త (స) "దీని గురించి మీకెంత తెలుసో నాకూ అంతే తెలుసు" అని సమాధానం ఇచ్చారు (ముస్లిం). అంతేకాక సూరే నాజిఆత్‌లో కూడా దీన్ని గురించి పేర్కొనటం జరిగింది. (నాజిఆత్-44). అంటే ఇటువంటి పరిపూర్ణ జ్ఞానం ఎవరికీ లేదు. చివరకు దైవప్రవక్తలకూ లేదు. దైవదూతలకూ లేదు. వారికి అల్లాహ్ ప్రసాదించిన జ్ఞానం మాత్రమే ఉంది. అందువల్ల ప్రవక్తలు, దైవదూతలు ఎంతగొప్ప వారైనా సర్వజ్ఞానులు కాలేరు. ఇది కేవలం ఒక్క అల్లాహ్ గొప్పతనమే. ఇందులో ఇతరులెవ్వరూ ఆయనకు భాగస్వాములు కాలేరు. (అహ్సనుల్ బయాన్)

49 అంటే మానవుడు కోరికలు కోరటంలో ఏమాత్రం అలసట చెందడు. ధనసంపదల కొరకు ఆరోగ్యం, క్షేమం కొరకు ఎల్లప్పుడు ప్రార్థిస్తూ ఉంటాడు. అయితే ఒకవేళ ఏదైనా పెద్ద కష్టానికి గురైతే, లేదా పేదరికానికి గురైతే ఎంత నిరాశకు గురవుతాడంటే ఇంకెప్పుడూ మంచి రోజులు రానట్టుగా భావిస్తాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

50 ఒకవేళ అల్లాహ్ అతని కష్టాలను దూరంచేసి మళ్ళీ ధన సంపదలు ప్రసాదిస్తే గడిచిన కాలాన్ని మరచిపోతాడు. ప్రజల ముందు గర్వంగా, అహంకారాంగా ప్రవర్తిస్తాడు. అంతేకాక ఈ ధనసంపదలు, ఈ పేరు ప్రతిష్ఠలు, ఈ ఉన్నత పదవులు తన స్వశక్తివల్ల, స్వయం కృషివల్ల లభించాయని భావించి అల్లాహ్‌కు కృతజ్ఞతలు

తెలుపటం మరచిపోతాడు. ఇంకా అతనికి దానధర్మాలు చేయమని, ఉపకారం చేయమని తీర్పుదినం రానున్నదని హెచ్చరించినప్పుడు ఇవన్నీ ప్రాచీన కాలపు కల్పితాలే అని. మానవుని పుట్టుక ప్రకృతి ఫలితం అని, మానవుడు మరణించి కుళ్ళికృశించిపోతాడని, తిరిగిలేపబడటం సాధ్యం కాదని, ప్రళయం సంభవించదని ఒకవేళ సంభవించినా తన ప్రభువు వద్ద కూడా స్వర్గం లభిస్తుందని గొప్పలు చెప్పుకుంటూ ఎందుకంటే మేము అల్లాహ్ దృష్టిలో గొప్పవారమని, అందువల్లే ఇహలోకంలో కూడా మాకు అల్లాహ్ తన గొప్ప అనుగ్రహాలను ప్రసాదించాడని నిర్భయం వ్యక్తం చేస్తాడు.

అల్లాహ్ (త) ప్రళయాన్ని తిరస్కరించేవారికి, నమ్మకద్రోహులకు వారి విపరీత పర్యవసానం గురించి హెచ్చరిస్తూ, తీర్పుదినం నాడు వారి ముందు వారి అకృత్యాలను తెచ్చిపెట్టడం జరుగుతుందని, వారు తమ కళ్ళతో తాము చూసుకుంటారనీ, వారు కల్పించుకున్న ఊహాలు మట్టిలో కలసిపోతాయని, ఇంకా వారిని నరకంలో త్రోసివేయటం జరుగుతుందని, అందులో వారు శాశ్వతంగా కాలుతూ ఉంటారని స్పష్టంగా తెలియపరిచాడు. (తైసీరుర్రహ్మాన్)

54 అవిశ్వాసులు, విగ్రహారాధకులు కల్లోలాలకు, అల్లర్లకు ఉపద్రవాలకు పాల్పడటానికి అసలు కారణం వారు తిరిగి లేపబడతారని, వారిని విచారించటం జరుగుతుందని విశ్వాసం లేకపోవటమే. అల్లాహ్ అన్ని తెలిసినవాడని వారు గుర్తుంచుకోవాలి. ఆయన శక్తి సామర్థ్యాలు అందరికంటే గొప్పవి. తీర్పుదినం తప్పకుండా వస్తుంది. మరణానంతరం మానవులందరూ తప్పకుండా మహాశక్తి సంపన్నుడైన అల్లాహ్. వారిని విచారించి, వారి కర్మలకు తగిన ప్రతిఫలం ప్రసాదిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

# సూరతుష్షూరా పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 5 వాక్యాలు, 5 రుకూలు ఉన్నాయి. మా ప్రవక్త (స) మీకు తెలియపరుస్తున్న విషయాల పట్ల మీరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ అనేక విధాలుగా గుసగుసలాడుకుంటున్నారు. అయితే ఈ విషయాలు, గాథలు, హితబోధలు, క్రొత్తవేమీ కావు. ఇవన్నీ చారిత్రక వాస్తవాలు. అల్లాహ్ (త) మానవుల మార్గదర్శకత్వానికి వారిలోనుండే ఒక వ్యక్తిని దైవవాణి ఇచ్చి పంపడం జరిగింది. ఇందులో మార్గదర్శక సూత్రాలు ఉన్నాయి. ఈ విధంగా వెనుకటి ప్రవక్తలపై కూడా అవతరింపజేయటం జరిగింది. భూమ్యాకాశాల సృష్టికర్తను ఆరాధ్యుడుగా, పాలకుడుగా భావించటం ఆశ్చర్యకరమైన విషయం కాదు. ఆయన దాసులై, ఆయన రాజ్యంలో ఉంటూ మరొకర్ని ఆరాధ్యుడిగా భావించటమే ఆశ్చర్యకరమైన విషయం. మీరు అన్యాయంగా ఏక దైవారాధన సందేశాన్ని అందజేసే వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీరు మాత్రం వాస్తవ ఆరాధ్యునికి సాటి కల్పిస్తున్నారు. ఇది ఎలాంటి నేరం అంటే దానివల్ల వారిపై ఆకాశం బ్రద్ధలై పడినా ఆశ్చర్యం లేదు. మీ ఈ ధైర్యానికి దైవదూతలు కూడా నిర్ఘాంతపోతున్నారు. మీపై అల్లాహ్ ఆగ్రహం ఎప్పుడు విరుచుకుపడుతుందో అని వారు భయపడుతున్నారు.

దైవప్రవక్తగా నియమించబడిన వ్యక్తి మానవుల జాతకాల యజమాని అని భావించరాదు. అందరి జాతకాలు అల్లాహ్ చేతుల్లో ఉన్నాయి. దైవప్రవక్త కేవలం దారితప్పిన వారిని, ఏమరుపాటుకు గురైన వారిని సరైన మార్గం చూపడానికి వచ్చాడు. అతని హితోపదేశాలను స్వీకరించని వారిని, విచారించి శిక్షించడం, శిక్షించకపోవటం అల్లాహ్ ఇష్టం. ఇది ప్రవక్త చేతిలో లేదు కాని ఈనాడు చాలా మంది జాతకాలు మార్చగలమనీ, సంతానం ఇవ్వగలమని, కష్టాలు దూరం చేయగలమని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు.

ఆ తరువాత ఈ అనుచర సంఘానికి వాస్తవం గురించి తెలియపర్చటం జరిగింది. అందరినీ ఒకే మార్గంలో ఎందులో పెట్టలేదు. విబేధాలు ఎందుకు ఉంచాడు మానవులను ఇక్కడ పరీక్షించే నిమిత్తం సృష్టించటం

జరిగింది. మానవులు తమ శక్తియుక్తులను సన్మార్గంలో ఉపయోగించాలి. దైవాన్ని కాదని ఇతరులను ఆరాధిస్తే దైవకారుణ్యానికి దూరం అవుతారు. మానవుల శ్రేయోభిలాషి, సహాయకుడు కేవలం అల్లాహ్ మాత్రమే. అందుకే మానవులు తమ వాస్తవ ఆరాధ్యుడ్నే ఆరాధించాలి. ఆయనకే భయపడాలి. ఆయన్నే వేడుకోవాలి. ఆయనకే విధేయత చూపాలి.

---

### 1-18 వాక్యాల అనువాదం:

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1 హా.మీమ్.2 ఐన్. సీన్. ఖాఫ్. 3 ఇదే విధంగా శక్తి
మంతుడూ, వివేకవంతుడూ అయిన అల్లాహ్ నీవైపునకూ,
నీకు పూర్వం గతించిన దైవప్రవక్తల వైపునకూ వహీ ద్వారా
సందేశం పంపుతూ వచ్చాడు. 4 ఆకాశాలలో, భూమిలో
ఉన్నదంతా ఆయనదే. ఆయన మహోన్నతుడు, మహిమాన్వి
తుడు. 5 త్వరలోనే ఆకాశం పైనుంచి బ్రద్ధలైపోతుంది.
దైవదూతలు తమ ప్రభువును స్తుతిస్తూ, ఆయన పవిత్రతను
కొనయాడుతున్నారు, భూలోక వాసులను మన్నించమని
విన్నపాలు చేస్తున్నారు. వాస్తవానికి అల్లాహ్ మన్నించేవాడూ,
కరుణించేవాడూను అని తెలుసుకో. 6 ఆయనను త్రోసి
రాజని ఇతరులను తమ సంరక్షకులుగా చేసుకున్న వారిని
అల్లాహ్ కనిపెట్టే ఉన్నాడు. నీవువారికి కాపలాదారువు కావు.
7 అవును, ప్రవక్తా! ఇదే విధంగా, ఈ అరబ్బీ ఖుర్ఆన్‌ను
మేము నీవైపునకు వహీ ద్వారా పంపాము, నీవు మక్కా
నగరంలోనూ దాని పరిసరాలలోనూ ఉండే ప్రజలను హెచ్చ
రించాలనీ, సమావేశదినం గురించి వారిని భయపెట్టాలనీ;
అది వచ్చే విషయంలో ఏమాత్రం సందేహం లేదు. ఒక
వర్గం వారు స్వర్గానికిపోతారు, మరొక వర్గం వారు నరకానికి
పోతారు. 8 అల్లాహ్ కోరి ఉంటే, వారందరినీ ఒకే సంఘంగా
చేసి ఉండేవాడు. కాని ఆయన తాను కోరిన వారిని తమ
కృపకు పాత్రులను చేస్తాడు. దుర్మార్గులను రక్షించేవాడుగానీ,
వారికి సహాయపడేవాడుగానీ ఎవ్వడూ లేడు. 9 వారు
ఎంతటి అవివేకులు. ఆయనను కాదని ఇతరులను సంరక్ష
కులుగా చేసుకున్నారు? సంరక్షకుడు ఒక్క అల్లాహ్
మాత్రమే. ఆయనే మృతులను బ్రతికిస్తాడు. ఆయన ప్రతి
దానిపై అధికారం కలవాడు. 10 మీ మధ్య ఏ విషయంలో
అభిప్రాయబేధం తలెత్తినా, దానిని గురించి తీర్పు చెప్పటం
అల్లాహ్ పని. ఆ అల్లాహ్‌యే నా ప్రభువు, ఆయననే నేను
నమ్ముకున్నాను, ఆయన దిశకే నేను మరలుతాను. 11
ఆకాశాలకూ, భూమికీ సృష్టికర్త అయిన ఆయన, స్వయంగా
మీ జాతి నుండే మీకొరకు జంటలను సృజించాడు; ఇదే

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

حٰمٓ ۝ عٓسٓقٓ ۝ كَذٰلِكَ يُوْحِيْٓ اِلَيْكَ وَاِلَى
الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۙ اللّٰهُ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝ لَهٗ
مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَهُوَ الْعَلِيُّ
الْعَظِيْمُ ۝ تَكَادُ السَّمٰوٰتُ يَتَفَطَّرْنَ مِنْ
فَوْقِهِنَّ وَالْمَلٰۗىِٕكَةُ يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ
وَيَسْتَغْفِرُوْنَ لِمَنْ فِي الْاَرْضِ ۭ اَلَآ اِنَّ اللّٰهَ
هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ۝ وَالَّذِيْنَ اتَّخَذُوْا مِنْ
دُوْنِهٖٓ اَوْلِيَاۗءَ اللّٰهُ حَفِيْظٌ عَلَيْهِمْ ڮ وَمَآ اَنْتَ
عَلَيْهِمْ بِوَكِيْلٍ ۝ وَكَذٰلِكَ اَوْحَيْنَآ اِلَيْكَ
قُرْاٰنًا عَرَبِيًّا لِّتُنْذِرَ اُمَّ الْقُرٰى وَمَنْ حَوْلَهَا
وَتُنْذِرَ يَوْمَ الْجَمْعِ لَا رَيْبَ فِيْهِ ۭ فَرِيْقٌ فِي الْجَنَّةِ
وَفَرِيْقٌ فِي السَّعِيْرِ ۝ وَلَوْ شَاۗءَ اللّٰهُ لَجَعَلَهُمْ اُمَّةً
وَّاحِدَةً وَّلٰكِنْ يُّدْخِلُ مَنْ يَّشَاۗءُ فِيْ رَحْمَتِهٖ ۭ
وَالظّٰلِمُوْنَ مَا لَهُمْ مِّنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ۝ اَمِ
اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَاۗءَ ۚ فَاللّٰهُ هُوَ الْوَلِيُّ
وَهُوَ يُـحْيِ الْمَوْتٰى ۡ وَهُوَ عَلٰي كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝
وَمَا اخْتَلَفْتُمْ فِيْهِ مِنْ شَيْءٍ فَحُكْمُهٗٓ اِلَى اللّٰهِ ۭ
ذٰلِكُمُ اللّٰهُ رَبِّيْ عَلَيْهِ تَوَكَّلْتُ ڰ وَاِلَيْهِ اُنِيْبُ ۝
فَاطِرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ جَعَلَ لَكُمْ مِّنْ
اَنْفُسِكُمْ اَزْوَاجًا وَّمِنَ الْاَنْعَامِ اَزْوَاجًا ۚ
يَذْرَؤُكُمْ فِيْهِ ۭ لَيْسَ كَمِثْلِهٖ شَيْءٌ ۚ وَهُوَ السَّمِيْعُ
الْبَصِيْرُ ۝ لَهٗ مَقَالِيْدُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ يَبْسُطُ

విధంగా పశువులలో కూడా జంటలను సృష్టించాడు. ఈ
విధంగా ఆయన మీ సంతతులను వ్యాపింపజేస్తాడు.
ఆయనను పోలిన వస్తువు సృష్టిలో ఏదీలేదు. ఆయన అన్నీ
వినేవాడూ, అన్నీ చూసేవాడూను. 12 భూమ్యాకాశాలలోని
నిక్షేపాల తాళపు చెవులు ఆయన వద్దనే ఉన్నాయి. తాను
కోరిన వారికి ఆయన పుష్కలంగా ఉపాధిని ఇస్తాడు; తాను
కోరినవారికి ఆయన ఆచితూచి ఉపాధిని ఇస్తాడు. ఆయనకు
ప్రతి విషయం గురించీ తెలుసు. 13 ఆయన నూహ్ ప్రవక్తకు
ఆజ్ఞాపించిన ధర్మాన్నే నీకు కూడా నిర్ణయించాడు. దానినే
ఇప్పుడు నీ వైపునకు మేము వహీ ద్వారా పంపాము; దానినే
మేము ఇబ్రాహీమ్‌కు, మూసాకు, ఈసాకు బోధించాము;
ఈ ధర్మాన్ని స్థాపించండి అనీ, దానిని గురించి విభేదాలకు
లోనుకాకండి అనీ తాకీదు చేస్తూ. ఈ విషయమే ఈ
బహుదైవారాధకులకు ఎంతో అసహనం కలిగించింది; దాని
వైపునకే ముహమ్మద్ (స) నీవు వారిని ఆహ్వానిస్తున్నావు.
అల్లాహ్ తాను కోరిన వారిని తన వారుగా చేసుకుంటాడు.
ఆయన తన వైపునకు మరలే వారికి మాత్రమే తన వైపునకు
వచ్చే మార్గాన్ని చూపుతాడు. 14 ప్రజల వద్దకు జ్ఞానం వచ్చిన
తరువాతనే వారిలో విభేదం తల ఎత్తింది, వారు ఒకరికొకరు
అన్యాయం చేయదలచుకున్న కారణంగానే తల ఎత్తింది.
ఒక నిర్ణీత కాలం వరకు తీర్పు నిలిపివేయబడింది అని నీ
ప్రభువు మొదట్లోనే సెలవిచ్చి ఉండకపోతే, వారి వ్యవహారం
తేల్చివేయబడి ఉండేదే. యదార్థం ఏమిటంటే, వారి తరు
వాత గ్రంథానికి వారసులుగా చేయబడిన వారు దానిని
గురించి ఆందోళనకరమైన సంశయానికి గురి అయ్యారు.
15 కనుక ముహమ్మద్! ఇప్పుడు నీవు ఆ ధర్మం వైపునకే
ప్రజలను ఆహ్వానించు. నీకు ఆజ్ఞాపించబడిన విధంగా,
దానిపై స్థిరంగా ఉండు, వారి కోరికలను అనుసరించకు.
వారితో ఇలా అను, "అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్నల్లా
నేను విశ్వసించాను. మీమధ్య న్యాయం చేయమని నాకు
ఆజ్ఞాపించబడింది. మా ప్రభువూ అల్లాహ్‌యే, మీ ప్రభువు
కూడా అల్లాహ్‌యే. మాకర్మలు మాకే, మీ కర్మలు మీకే.
మీకూ మాకూమధ్య ఏ వివాదమూ లేదు. ఒక రోజున
అల్లాహ్ మన అందర్ని సమావేశపరుస్తాడు. అందరూ
ఆయన వైపునకే పోవలసి ఉన్నది." 16 అల్లాహ్ సందేశాన్ని
స్వీకరించిన తరువాత, అల్లాహ్‌ను గురించి వివాదపడే వారి
వాదం వారి ప్రభువు దృష్టిలో అసత్యమైనది, వారిపై అల్లాహ్
ఆగ్రహం పడుతుంది, వారికి కఠిన శిక్ష విధించబడుతుంది.

الرِّزْقَ لِمَنْ يَشَآءُ وَيَقْدِرُ ۚ إِنَّهُۥ بِكُلِّ شَيْءٍ
عَلِيمٌ ﴿١٢﴾ شَرَعَ لَكُم مِّنَ الدِّينِ مَا وَصَّىٰ بِهِۦ
نُوحًا وَالَّذِيٓ أَوْحَيْنَآ إِلَيْكَ وَمَا وَصَّيْنَا بِهِۦٓ
إِبْرَٰهِيمَ وَمُوسَىٰ وَعِيسَىٰٓ أَنْ أَقِيمُوا الدِّينَ
وَلَا تَتَفَرَّقُوا فِيهِ ۚ كَبُرَ عَلَى الْمُشْرِكِينَ مَا
تَدْعُوهُمْ إِلَيْهِ ۚ اللَّهُ يَجْتَبِيٓ إِلَيْهِ مَن يَشَآءُ
وَيَهْدِيٓ إِلَيْهِ مَن يُنِيبُ ﴿١٣﴾ وَمَا تَفَرَّقُوٓا إِلَّا
مِنۢ بَعْدِ مَا جَآءَهُمُ الْعِلْمُ بَغْيًۢا بَيْنَهُمْ ۚ وَلَوْلَا
كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ إِلَىٰٓ أَجَلٍ مُّسَمًّى لَّقُضِيَ
بَيْنَهُمْ ۚ وَإِنَّ الَّذِينَ أُورِثُوا الْكِتَٰبَ مِنۢ بَعْدِهِمْ
لَفِي شَكٍّ مِّنْهُ مُرِيبٍ ﴿١٤﴾ فَلِذَٰلِكَ فَادْعُ ۖ
وَاسْتَقِمْ كَمَآ أُمِرْتَ ۖ وَلَا تَتَّبِعْ أَهْوَآءَهُمْ ۖ وَقُلْ
ءَامَنتُ بِمَآ أَنزَلَ اللَّهُ مِن كِتَٰبٍ ۖ وَأُمِرْتُ
لِأَعْدِلَ بَيْنَكُمُ ۖ اللَّهُ رَبُّنَا وَرَبُّكُمْ ۖ لَنَآ أَعْمَٰلُنَا
وَلَكُمْ أَعْمَٰلُكُمْ ۖ لَا حُجَّةَ بَيْنَنَا وَبَيْنَكُمُ ۖ اللَّهُ
يَجْمَعُ بَيْنَنَا ۖ وَإِلَيْهِ الْمَصِيرُ ﴿١٥﴾ وَالَّذِينَ يُحَآجُّونَ
فِي اللَّهِ مِنۢ بَعْدِ مَا اسْتُجِيبَ لَهُۥ حُجَّتُهُمْ
دَاحِضَةٌ عِندَ رَبِّهِمْ وَعَلَيْهِمْ غَضَبٌ وَلَهُمْ عَذَابٌ
شَدِيدٌ ﴿١٦﴾ اللَّهُ الَّذِيٓ أَنزَلَ الْكِتَٰبَ بِالْحَقِّ
وَالْمِيزَانَ ۗ وَمَا يُدْرِيكَ لَعَلَّ السَّاعَةَ

قَرِيبٌ ۝ يَسْتَعْجِلُ بِهَا الَّذِينَ لَا يُؤْمِنُونَ بِهَا ۚ
وَالَّذِينَ آمَنُوا مُشْفِقُونَ مِنْهَا وَيَعْلَمُونَ أَنَّهَا
الْحَقُّ ۗ أَلَا إِنَّ الَّذِينَ يُمَارُونَ فِي السَّاعَةِ
لَفِي ضَلَالٍ بَعِيدٍ ۝ اللَّهُ لَطِيفٌ بِعِبَادِهِ يَرْزُقُ

17 సత్యసమేతమైన ఈ గ్రంథాన్నీ, తూనికనూ అల్లాహ్‌యే అవతరింపజేశాడు. మీకేమీ తెలుసు, బహుశా తీర్పు గడియ సమీపంలోనే ఉన్నదేమో. 18 దాని రాకను విశ్వసించనివారే, దాని కొరకు తొందరపెడతారు. కాని దానిని విశ్వసించేవారు మాత్రం దానికి భయపడతారు. అది తప్పకుండా వస్తుందని వారికి తెలుసు. బాగా వినండి, ఆ గడియను గురించి సందేహం రేకెత్తించే వాదనలు చేసేవారు అపమార్గంలో చాలా దూరం వెళ్ళిపోయారు.

---

వాక్యాల సంబంధం:

ఈ వాక్యాల్లో ఏకత్వ సందేశ ప్రచారం గురించి మీపై దైవవాణి అవతరింపజేయబడినట్లు మీకంటే ముందు వచ్చిన దైవప్రవక్తలపై కూడా అవతరింపజేయడం జరిగింది. అల్లాహ్ చాలా అత్యోన్నతుడు, గొప్పవాడూను. ఆయనే భూమ్యాకాశాలకు యజమాని. భూమ్యాకాశాల్లో ఉన్నదంతా ఆయన అధీనంలోనే ఉంది. ఆయన ఎంత బలవంతుడంటే ఆకాశం ఆయన భయం వల్ల వణుకుతూ ఉంటుంది. దైవదూతలు రాత్రీపగలు ఆయన గొప్పతనాన్ని కొనియాడుతూ ఉంటారు. పశ్చాత్తాపం చెందుతూ క్షమాపణ వేడుకుంటూ ఉంటారు. అల్లాహ్‌ను వదలి విగ్రహాలను, మరణించిన వారిని, సమాధులను ఆరాధిస్తున్నవారు, సహాయం కొరకు అర్థిస్తున్నవారు అల్లాహ్‌కు భయపడాలి. ఎందుకంటే ఇది సాటి కల్పించటం అవుతుంది. సాటి కల్పించినవారు ఉభయలోకాల్లోనూ అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకోలేరు. అల్లాహ్‌కు సాటి కల్పించేవారు మరణానంతరం నరకం పాలౌతారు. ఏక దైవారాధనను పాటించేవారు అంటే అల్లాహ్‌నే ఆరాధించేవారు, అల్లాహ్‌నే సహాయం కొరకు అర్థించేవారు. స్వర్గంలోనికి ప్రవేశిస్తారు.

1-18 వాక్యాల వ్యాఖ్యానం:

3- అంటే మీరు మొదటి ప్రవక్త కారు. మీకంటే ముందు చాలా మంది ప్రవక్తలు వచ్చారు. ఈ సంగతి మక్కావాసులకు తెలుసు. అందువల్ల ఒకవేళ అల్లాహ్ మీపై దైవవాణి అవతరింపజేస్తే ఇందులో వారు ఆశ్చర్య పడవలసిన పని ఏముంది? సూరే నిసాలో కూడా దీన్ని గురించి ప్రస్తావించడం జరిగింది. అన్‌నిసా-163ని చూడండి. (తైసీరుర్రహ్మాన్)

7- మీకంటే ముందు ఇతర దైవప్రవక్తలపై దైవవాణి అవతరింపజేసినట్లు మీపై కూడా ఈ ఖుర్‌ఆన్‌ను పరిపూర్ణమైన అరబీభాషలో అవతరింపజేయడం జరిగింది. దీని ద్వారా మీరు మక్కా వారికి ఇంకా దాని చుట్టు ప్రక్కల వారికి వారి భాషలోనే హెచ్చరించాలని. తీర్పుదినం నాడు మానవులందరినీ ఒకచోట చేర్చటం జరుగుతుంది. అందరి ముందు అవిశ్వాసులను, విగ్రహారాధకులను, నేరస్తులను వారి శాశ్వత నివాసం నరకం వైపునకు ఈడ్చుకుంటూ వెళ్ళటం జరుగుతుంది. ఇంకా విశ్వాసులను ప్రవక్త (స)ను అనుసరించేవాళ్ళను స్వర్గంలోనికి పంపడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

8- అల్లాహ్ కోరితే అందరినీ ఒకే వర్గంగా, అంటే విశ్వాసులుగా, స్వర్గవాసులుగా చేయగలడు. కాని అల్లాహ్ తన వివేకాన్ని, అధికారాన్ని దృష్టిలో పెట్టుకొని వారిపై బలవంతం చేయదలచుకోలేదు. మానవులను పరీక్షించడానికి వారికి స్వాతంత్రం ప్రసాదించాడు. ఈ స్వాతంత్ర్యాన్ని సరైన మార్గంలో ఉపయోగించినవాడు దైవకారుణ్యానికి అర్హుడౌతాడు. వక్రమార్గంలో ఉపయోగించినవాడు దైవ ఆగ్రహానికి గురవుతాడు. ఇలాంటి వారికి తీర్పు దినం నాడు సహాయకులెవరూ ఉండరు. (అహ్‌సనుల్ బయాన్)

9- విషయం ఇలా ఉంటే మరి అల్లాహ్‌యే కార్యసాధకుడు, ఆరాధనకు అర్హుడు. అంతేగాని ఏమీ లేనివారు దేనికీ అర్హులు కారు. వీరు వినలేరు, సమాధానం ఇవ్వనూలేరు. ఇంకా లాభనష్టాలు కూడా చేకూర్చలేరు. (అహ్సనుల్ బయాన్)

10- మానవులందరినీ ఉద్దేశించి జీవితంలోని ప్రతిరంగంలో ఎటువంటి సమస్యలు ఏర్పడినా, అభిప్రాయ భేదాలు ఏర్పడినా దాని గురించి అల్లాహ్ తీర్పు ఇస్తాడు. అల్లాహ్ ప్రతి తీర్పు న్యాయంగా, ధర్మంగా ఉంటుంది అని సెలవియ్యబడింది. ఈ వాక్యంలో ఇస్లాం మాత్రమే సత్యధర్మమనీ, అవిశ్వాసులు, విగ్రహారాధకులు అనుసరిస్తున్నవి మనోకాంక్షలని సూచించడం జరిగింది. ఈ సూరా మక్కాలో అవతరించబడినప్పటికీ సమస్యల్లో విభేదాలు ఏర్పడితే వాటిని గురించి ప్రవక్త (స) యొక్క సాంప్రదాయమే సరైన తీర్పు ఇవ్వగలదని ఈ సూరా సూచిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

12- విశ్వనిధుల తాళాలు అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయి. అంటే ఆయన్నే విశ్వప్రభువు, పాలకుడు, సర్వాధికారాలు గల రారాజు. ఆయనకు ఎవ్వరూ సాటిలేరు. ఆయన ప్రతి కార్యం వివేకంతో కూడుకొని ఉంటుంది. ఆయన ఎవరికీ అన్యాయం చేయడు. అల్లాహ్ జ్ఞానం సృష్టితాలన్నిటినీ చుట్టుముట్టి ఉంది.

13- అంటే అల్లాహ్ (త) మీకూ, ఈ వాక్యంలో ప్రస్తావించబడిన నలుగురు ప్రవక్తలకు ఒకే విషయం గురించి ఆదేశించాడు. అదేమిటంటే కేవలం ఎవరూ సాటిలేని ఆయన్నే ఆరాధించాలి. అబూహురైరహ్ (ర) ఉల్లేఖన; ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "మేము ప్రవక్తలందరము ఒక తల్లి బిడ్డల వంటివారం. మా ధర్మం ఒక్కటే. (అంటే అల్లాహ్ విధేయత, అయితే మా జీవన విధానాలు వేరు). ఈ ఐదుగురు ప్రవక్తలను ఎందుకు పేర్కొనడం జరిగిందంటే వీరు గొప్పప్రవక్తలు, వీరి జీవన విధానాలు కూడా చాలా గొప్పవి. అంతేకాక వీరిని అనుసరించేవారు కూడా అధికసంఖ్యలో ఉన్నారు. ఇందులో అవిశ్వాసుల హృదయాలను ఇస్లాం వైపు మరలించే ప్రయత్నం కూడా ఉంది. (తైసీరుర్రహ్మాన్)

14- అంటే సత్యాసత్యాలు ప్రస్ఫుటం అయిన తరువాతే అభిప్రాయభేదాలు, శత్రుత్వాలు, తగాదాలు అన్ని పుట్టుకొచ్చాయి. ఒకవేళ విచారణ కొరకు తీర్పుదినం నిర్ణయించబడి ఉండకపోతే ఈ దుర్మార్గులకు ఇహలోకంలోనే ప్రతిపాప కార్యానికి తగిన విధంగా శిక్షించడం జరిగి ఉండేది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

16- ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఇస్లాం స్వీకరించటం చూసిన కొందరు అవిశ్వాసులు మళ్ళీ అజ్ఞానకాలం తిరిగి వస్తే ఎంత బాగుండేది. ఇస్లాంలో చేరుతున్న ఈ జన ప్రవాహం ఆగిపోతుంది అని తమ మనస్సుల్లో కోరేవారు. అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది. అంటే ఎవరూ ఇస్లాం స్వీకరించకూడదు అని కోరేవారు. అయితే తీర్పుదినం నాడు వీరి అసత్యపు సాక్ష్యాధారాలు దేనికీ పనికిరావు. మిట్ట మధ్యాహ్నపు సూర్యునిలా స్పష్టంగా ఉన్న సత్యాన్ని తిరస్కరించినందుకు వారిపై అల్లాహ్ ఆగ్రహం అవతరిస్తుంది. అంతేకాక వారిని కఠినంగా శిక్షించటం కూడా జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

17- "అల్ కితాబ్" అంటే ప్రవక్తలపై అవతరించబడిన దైవగ్రంథాలు. ఇవన్ని సత్యమైనవి, వాస్తవమైనవి. ప్రత్యేకంగా ఖుర్ఆన్‌ను సూచించడం జరిగింది. దాని సత్యాసత్యాలను విశదపర్చడం జరిగింది. "మీజాన్' అంటే న్యాయం, ధర్మం. (అహ్సనుల్ బయాన్)

18- అంటే తీర్పు దినాన్ని తిరస్కరించినవారే దాన్ని గురించి తొందరపెడుతుంటారు. ఎందుకంటే వారు తీర్పు దినం సంభవించటం అసాధ్యంగా భావిస్తారు. అయితే దాన్ని విశ్వసించేవారు మాత్రం భయపడుతూ ఉంటారు. ఎందుకంటే తీర్పుదినం తప్పనిసరి అని వారికి తెలుసు. అందువల్లే దానికి భయపడుతూ ఆనాడు పనికివచ్చే సత్కార్యాలను మాత్రమే చేస్తూ ఉంటారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

**19-31 వాక్యాల అనువాదం:**

19 అల్లాహ్ తన దాసుల పట్ల ఎంతో దయకలవాడు, తాను
ఎవరికీ ఏది ఇవ్వాలని కోరుకుంటాడో, అది వారికి ఇస్తాడు.
ఆయన ఎంతో బలవంతుడు, ఎంతో శక్తిమంతుడూను. 20
పరలోకపు పంటను ఎవడు కోరుకుంటాడో, మేము అతనికై
ఆ పంటను వృద్ధిపరుస్తాము. ఇహలోకపు పంటను ఎవడు
కోరుకుంటాడో, మేముఅతనికి ఇహలోకంలోనిది మాత్రమే
ఇస్తాము. కాని అతనికి పరలోకంలో మాత్రం ఏ వాటా
ఉండదు. 21 అల్లాహ్ అనుమతించకుండానే, ధర్మం వంటి
స్వభావం గల ఒక విధానాన్ని తమ కొరకు రూపొందించిన
దైవ భాగస్వాములనెవరినైనా వారు కలిగి ఉన్నారా? తీర్పు
విషయం నిర్ణయింపబడి ఉండకపోతే, వారి వ్యవహారం
ఎప్పుడో తేల్చివేయబడివుండేది. నిశ్చయంగా ఈ దుర్మార్గు
లకు వ్యధాభరితమైన శిక్షపడుతుంది. 22 అప్పుడు ఈ
దుర్మార్గులు తాము చేసినదాని పరిణామానికి భయపడుతూ
ఉండటాన్ని నీవు చూస్తావు. అది తప్పకుండా వారి మీదకు
వచ్చిపడుతుంది. దీనికి భిన్నంగా విశ్వసించి, సత్కార్యాలు
చేసినవారు స్వర్గ వనాలలో ఉంటారు. వారు తాము కోరిన
దానిని తమ ప్రభువు వద్ద పొందుతారు. ఇదే గొప్ప
అనుగ్రహం. 23 దీని శుభవార్తనే అల్లాహ్ విశ్వసించి, సత్కా
ర్యాలు చేసే తన దాసులకు తెలియజేస్తున్నాడు. ప్రవక్తా!
వారితో ఇలా అను, "నేను ఈ పనికి మీనుండి ఏ ప్రతి
ఫలాన్నీ కోరను. అయితే బంధు ప్రేమను తప్పకుండా
కోర్తాను." ఎవడు మంచిని సంపాదించుకుంటాడో, మేము
అతని మంచిని మరింత పెంచుతాము. నిస్సందేహంగా
అల్లాహ్ ఎంతో మన్నించేవాడూ, విలువ నిచ్చి గుర్తించే
వాడూను. 24 అతను అల్లాహ్‌ను గురించి అభాండాన్ని
కల్పించాడని వారు అంటున్నారా? అల్లాహ్ కోరితే నీ హృద
యానికి సీలు వేస్తాడు. ఆయన అసత్యాన్ని రూపుమాపు
తాడు, సత్యాన్ని తన వచనాల ద్వారా సత్యంగా నిరూపిస్తాడు.
ఆయన, గుండెలలో దాగి ఉన్న రహస్యాలను సైతం
ఎరుగును. 25 ఆయనే తన దాసులనుండి పశ్చాత్తాపాన్ని
స్వీకరిస్తాడు, వారి చెడులను ఉపేక్షిస్తాడు. వాస్తవానికి మీ
చేష్టలన్నీ ఆయనకు తెలుసు. 26 ఆయన, విశ్వసించి
మంచిపనులు చేసే వారి ప్రార్థనలను అంగీకరిస్తాడు. తన
కృప నుండి వారికి ఇంకా ఎక్కువగా ఇస్తాడు. ఇక తిరస్క

مَنْ يَّشَآءُ ۚ وَهُوَ الْقَوِيُّ الْعَزِيْزُ ۝19 مَنْ كَانَ
يُرِيْدُ حَرْثَ الْاٰخِرَةِ نَزِدْ لَهٗ فِيْ حَرْثِهٖ ۚ وَمَنْ
كَانَ يُرِيْدُ حَرْثَ الدُّنْيَا نُؤْتِهٖ مِنْهَا ۙ وَمَا لَهٗ فِي
الْاٰخِرَةِ مِنْ نَّصِيْبٍ ۝20 اَمْ لَهُمْ شُرَكٰٓؤُا شَرَعُوْا
لَهُمْ مِّنَ الدِّيْنِ مَا لَمْ يَاْذَنْۢ بِهِ اللّٰهُ ۭ وَلَوْلَا كَلِمَةُ
الْفَصْلِ لَقُضِيَ بَيْنَهُمْ ۭ وَاِنَّ الظّٰلِمِيْنَ لَهُمْ
عَذَابٌ اَلِيْمٌ ۝21 تَرَى الظّٰلِمِيْنَ مُشْفِقِيْنَ مِمَّا
كَسَبُوْا وَهُوَ وَاقِعٌۢ بِهِمْ ۭ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ فِيْ رَوْضٰتِ الْجَنّٰتِ ۚ لَهُمْ مَّا يَشَآءُوْنَ
عِنْدَ رَبِّهِمْ ۭ ذٰلِكَ هُوَ الْفَضْلُ الْكَبِيْرُ ۝22 ذٰلِكَ الَّذِيْ
يُبَشِّرُ اللّٰهُ عِبَادَهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۭ
قُلْ لَّآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا اِلَّا الْمَوَدَّةَ فِي الْقُرْبٰى ۭ
وَمَنْ يَّقْتَرِفْ حَسَنَةً نَّزِدْ لَهٗ فِيْهَا حُسْنًا ۭ اِنَّ اللّٰهَ
غَفُوْرٌ شَكُوْرٌ ۝23 اَمْ يَقُوْلُوْنَ افْتَرٰى عَلَي اللّٰهِ كَذِبًا ۚ
فَاِنْ يَّشَاِ اللّٰهُ يَخْتِمْ عَلٰي قَلْبِكَ ۭ وَيَمْحُ اللّٰهُ
الْبَاطِلَ وَيُحِقُّ الْحَقَّ بِكَلِمٰتِهٖ ۭ اِنَّهٗ عَلِيْمٌۢ
بِذَاتِ الصُّدُوْرِ ۝24 وَهُوَ الَّذِيْ يَقْبَلُ التَّوْبَةَ
عَنْ عِبَادِهٖ وَيَعْفُوْا عَنِ السَّيِّاٰتِ وَيَعْلَمُ مَا
تَفْعَلُوْنَ ۝25 وَيَسْتَجِيْبُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ وَيَزِيْدُهُمْ مِّنْ فَضْلِهٖ ۭ وَالْكٰفِرُوْنَ لَهُمْ
عَذَابٌ شَدِيْدٌ ۝26 وَلَوْ بَسَطَ اللّٰهُ الرِّزْقَ لِعِبَادِهٖ
لَبَغَوْا فِي الْاَرْضِ وَلٰكِنْ يُّنَزِّلُ بِقَدَرٍ مَّا يَشَآءُ ۭ

إِنَّهُ بِعِبَادِهِ خَبِيرٌ بَصِيرٌ ﴿٢٧﴾ وَهُوَ الَّذِي يُنَزِّلُ
الْغَيْثَ مِنْ بَعْدِ مَا قَنَطُوا وَيَنْشُرُ رَحْمَتَهُ ۚ وَهُوَ
الْوَلِيُّ الْحَمِيدُ ﴿٢٨﴾ وَمِنْ آيَاتِهِ خَلْقُ السَّمَاوَاتِ وَ
الْأَرْضِ وَمَا بَثَّ فِيهِمَا مِنْ دَابَّةٍ ۚ وَهُوَ عَلَىٰ
جَمْعِهِمْ إِذَا يَشَاءُ قَدِيرٌ ﴿٢٩﴾ وَمَا أَصَابَكُمْ مِنْ
مُصِيبَةٍ فَبِمَا كَسَبَتْ أَيْدِيكُمْ وَيَعْفُو عَنْ كَثِيرٍ ﴿٣٠﴾
وَمَا أَنْتُمْ بِمُعْجِزِينَ فِي الْأَرْضِ ۖ وَمَا لَكُمْ مِنْ
دُونِ اللَّهِ مِنْ وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿٣١﴾ وَمِنْ آيَاتِهِ الْجَوَارِ

రించే వారి విషయం: వారికైతే కఠిన శిక్షపడుతుంది. 27 ఒకవేళ అల్లాహ్‌తన దాసులందరికీ పుష్కలంగా ఉపాధి ఇచ్చినట్లయితే, వారు ధరిణిపై తిరుగుబాటు చేసి ఉండే వారు. కాని ఆయన ఒక లెక్క ప్రకారం తాను కోరినంత దానిని అవతరింపజేస్తాడు. నిశ్చయంగా ఆయన తన దాసులను బాగా ఎరుగును. ఆయన వారిని కనిపెట్టే ఉంటాడు. 28 ప్రజలు నిరాశకు గురి అయినప్పుడు ఆయనే వర్షాన్ని కురిపిస్తాడు. తన కారుణ్యాన్ని వ్యాపింపజేస్తాడు. ఆయనే సకల ప్రశంసలకూ అర్హుడైన సంరక్షకుడు. 29 ఈ భూమ్యాకాశాల సృష్టి, ఆ రెండు చోట్లా ఆయన వ్యాపింప జేసిన ఈ జీవరాసులూ ఆయన సూచనలలోనివే. ఆయన తాను కోరినప్పుడు వాటిని సమీకరించగలడు. 30 మీపైకి వచ్చిన ఆపద, మీరు మీ చేజేతులా చేసుకున్న దాని వల్లనే వచ్చింది. చాలాపొరపాట్లను ఆయన ఇట్టే మన్నించి వేస్తాడు 31 మీరు భూమిలో అశక్తుడుగా చేయలేరు; అల్లాహ్‌కు వ్యతిరేకంగా మీకు సహాయపడేవాడూ, మిమ్మల్ని రక్షించే వాడూ ఎవ్వడూ లేడు.

వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే అని, ప్రవక్తలందరూ తమ, తమ అనుచర సంఘాలను అల్లాహ్‌నే ఆరాధించాలని గుచ్చి చెప్పారనీ, విగ్రహాలను, మహాపురుషులను ఆరాధించకూడదని హెచ్చరించారనీ, ముహమ్మద్ ప్రవక్త (స) కూడా దాన్ని గురించే ప్రచారం చేశారని పేర్కొనడం జరిగింది.

ఒకవేళ అవిశ్వాసుల ఆరాధ్యులుగాని, మహాపురుషులుగానీ, వేరే ధర్మం కల్పించుకుంటే అది అల్లాహ్ వద్ద ఎంతమాత్రం పనికి వచ్చేది కాదు. తీర్పుదినం నాడు వీరు తమ కర్మలను చూచి, తమ దురదృష్టంపై తలలు బాదుకుంటారు. తీర్పుదినం నాడు సాఫల్యం కేవలం విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికే వరిస్తుంది.

**19-31 వాక్యాల వ్యాఖ్యానం:**

19 అంటే అల్లాహ్ (త) తన దాసులను ఎల్లప్పుడూ కారుణ్య దృష్టితోనే చూస్తాడు. ప్రతి వ్యక్తికీ ఏదో ఒక విధంగా ఆహారం ప్రసాదిస్తూ ఉంటాడు. ఎవరినీ మరచిపోకుండా అందరిపై దృష్టిని కేంద్రీకరించి ఉంచుతాడు. అందరూ ఆయన వద్ద నుండే ఆహారం పొందుతూ ఉన్నారు. (హూద్ 11-6)ని చూడండి. ప్రతి ప్రాణి ఎక్కడ నివసిస్తుందో, ఎక్కడ మరణిస్తుందో అన్ని తెలిసినవాడు. ఇవన్ని దివ్యగ్రంథంలో లిఖించబడి ఉన్నాయి. ఆయన తాను కోరిన వారికి పుష్కలంగా ఆహారం ప్రసాదిస్తాడు. తాను కోరిన వారికి చాలీచాలని ఆహారం ప్రసాదిస్తాడు. ఇతరులెవ్వరూ ఆయన ఇచ్చింది తీసుకోలేరు, ఆయన ఆపి వేసింది ఇవ్వనూ లేరు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

20 పరలోకం కొరకు తన విశ్వాసం, సత్కార్యాల ద్వారా పుణ్యం, ప్రతిఫలం సంపాదించే కోరిక ఉన్నవారికి అల్లాహ్(త) మరీ అధికం చేసి అంటే ఒకటికి పది రెట్లు నుండి ఏడువందల రెట్లుచేసి ప్రసాదిస్తాడు. ఇహలోకం కోరుకునే వారికి కోరినంత దొరకదు. అల్లాహ్(త) కోరినంతే దొరుకుతుంది. (అహ్‌సనుల్ బయాన్)

24 ముహమ్మద్ (స) అసత్యవాది అని, దైవప్రవక్త కాదని, అతనిపై ఏ దైవవాణి అవతరించలేదని అవిశ్వాసులు అభాండాలు వేసేవారు. ఈవాక్యంలో వారిని ఖండించడం జరిగింది. ఖుర్ఆన్ అవతరణ కొనసాగుతూ ఉంది. ఇస్లామీయ ఆదేశాలు అందించబడుతూ ఉన్నాయి. ఆయన అల్లాహ్ ప్రవక్త అని, ఖుర్ఆన్ అల్లాహ్ గ్రంథం అని అవిశ్వాసులు అసత్యవాదులని విశదపర్చబడింది. అల్లాహ్ అవిశ్వాసుల కుట్రలను కుతంత్రాలను పారనివ్వడు. అల్లాహ్ (త) ఖుర్ఆన్ ద్వారా సత్యసందేశ ప్రచారవ్రేళ్ళను పటిష్టపరుస్తాడు. అయితే అలాగే జరిగింది. ప్రవక్త (స) మరణించటానికి ముందు అరబ్ దేశమంతా అవిశ్వాసం నుండి పరిశుద్ధమైపోయింది. అన్ని వైపుల ఏకదైవారాధన పతాకం రెపరెపలాడింది. (తైసీరుర్రహ్మాన్)

26 అంటే వారి ప్రార్థనలను వింటాడు. ఇంకా వారి కోరికలను, కాంక్షలను పూర్తి చేస్తాడు. అయితే వాటికి సంబంధించిన నియమనిబంధనలను పాటించాలి. ఒక హదీసులో ఇలా ఉంది: "మీలో ఎవరి ఒంటె అయినా నీళ్ళు, పచ్చిక లభించని ఎడారిలో తప్పిపోయిందనుకోండి. అతని అన్నపానీయాలు కూడా ఆ ఒంటె మీదనే ఉన్నాయనుకోండి, అతను తన ఒంటె కోసం గాలించి నిరాశ చెందుతాడు. చివరికి జీవితంపై విరక్తి కలిగి ఒక చెట్టు క్రిందకుపోయి చావు కోసం నిరీక్షిస్తూ ఉంటాడు. సరిగ్గా అదే సమయంలో తన ఒంటె వచ్చి నిలబడిందనుకోండి. ఇక అతడు ఆనందంతో ఎంత పొంగిపోతాడో ఆలోచించండి. అలాగే మీలో ఎవరయినా దారి తప్పి మళ్ళీ దారిలోకి వచ్చినప్పుడు మీ ప్రభువు అంతకన్నా అత్యధికంగా సంతోషిస్తాడు." (తిర్మిజి) అప్పుడు ఆ దాసుడు "ఓ అల్లాహ్! నీవు నా దాసుడవు నేనే నీ ప్రభువును" అని అంటాడు. (ముస్లిమ్), (అహ్సనుల్ బయాన్)

27 ఒకవేళ అల్లాహ్ (త) ప్రతి ఒక్కరికీ అవసరానికి మించిన ధన సంపదలు ప్రసాదిస్తే ఎవరూ ఎవరికీ అణిగి ఉండరు. ప్రతి వ్యక్తి కల్లోలాలకు, ఉపద్రవాలకు పాల్పడి ఒకర్ని ఒకరు అధికమించటానికి ప్రయత్నిస్తారు. (అహ్సనుల్ బయాన్)

30 ఇహలోకంలో మానవుడు చేసిన పాపకార్యాల వల్లే అతనికి ఆపదలు, కష్టాలు వస్తాయి. అయితే కరుణామయుడైన అల్లాహ్ చాలా పాపాలను, అపరాధాలను క్షమించి వేస్తాడు. ఒకవేళ అల్లాహ్ ప్రతి పాపానికి మానవున్ని శిక్షిస్తే భూమిపై మానవ జీవనం దుర్భరమైపోతుంది. ఒక హదీసులో ఇలా ఉంది: "విశ్వాసులకు వచ్చిన కష్టాల వల్ల, నష్టాల వల్ల దుఃఖాల వల్ల బదులుగా వారి పాపాలను, పొరపాట్లను క్షమించి వేస్తాడు. చివరకు ముళ్ళు గుచ్చుకున్నా, అది పాప పరిహారం అవుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

## 32-53 వాక్యాల అనువాదం:

32 సముద్రంలో కొండలు మాదిరిగా కనిపించే ఈ ఓడలు ఆయన సూచనలలోనివే. 33 అల్లాహ్ తాను కోరినప్పుడు గాలిని స్తంభింపజేస్తాడు, అప్పుడు అవి సముద్రం వీపుపై నిలిచి ఉన్నవి నిలిచి ఉన్నట్లుగానే ఉండిపోతాయి- సహనమూ కృతజ్ఞతా కల ప్రతి వ్యక్తికీ ఇందులో గొప్ప సూచనలు ఉన్నాయి. 34 లేదా వాటిపై ప్రయాణం చేసే వారి అనేక పాపాలను క్షమిస్తూనే, వారు చేసిన కొన్ని అకృత్యాల ఫలితంగానే వారిని ముంచివేయవచ్చు. 35 అప్పుడు మా వాక్యాలను గురించి వివాదాలకు దిగే వారికి, తమకు ఆశ్రయం లభించే స్థలం ఏదీలేదని తెలిసిపోతుంది. 36 మీకు ఇవ్వబడినదంతా కేవలం కొన్ని రోజుల ప్రాపంచిక జీవితపు సామగ్రి మాత్రమే. కాని అల్లాహ్ వద్ద ఉన్నది

فِي الْبَحْرِ كَالْأَعْلَامِ ۞ إِن يَشَأْ يُسْكِنِ الرِّيحَ فَيَظْلَلْنَ
رَوَاكِدَ عَلَىٰ ظَهْرِهِ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّكُلِّ صَبَّارٍ
شَكُورٍ ۞ أَوْ يُوبِقْهُنَّ بِمَا كَسَبُوا وَيَعْفُ عَن
كَثِيرٍ ۞ وَيَعْلَمَ الَّذِينَ يُجَادِلُونَ فِي آيَاتِنَا مَا
لَهُم مِّن مَّحِيصٍ ۞ فَمَا أُوتِيتُم مِّن شَيْءٍ فَمَتَاعُ
الْحَيَاةِ الدُّنْيَا ۖ وَمَا عِندَ اللَّهِ خَيْرٌ وَأَبْقَىٰ لِلَّذِينَ
آمَنُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ۞ وَالَّذِينَ يَجْتَنِبُونَ

శ్రేష్ఠమైనది, శాశ్వతమైనది. అది విశ్వసించి, తమ ప్రభువును నమ్ముకున్నవారికోసం, 37 పెద్దపెద్ద పాపాలకూ, సిగ్గు మాలిన పనులకూ దూరంగా ఉండేవారికోసం, కోపం వచ్చినప్పుడు కూడా క్షమించేవారికోసం, 38 తమ ప్రభువు ఆజ్ఞను పాలించేవారికోసం, నమాజ్‌ను స్థాపించేవారికోసం, తమ వ్యవహారాలను పరస్పర సంప్రదింపుల ద్వారా నడుపుకునే వారి కోసం, మేము వారికి ఇచ్చిన ఉపాధినుండి ఖర్చుచేసే వారి కోసం, 39 తమపై దౌర్జన్యం జరిగినప్పుడు దానిని ఎదుర్కొనేవారికోసం- 40 చెడుకు ప్రతిక్రియ అదేరకమైన చెడు. కాని ఎవడైనా క్షమించి, రాజీపడితే దానికి ప్రతిఫలం ఇవ్వటం అల్లాహ్ బాధ్యత. అల్లాహ్ దుర్మార్గులంటే ఇష్టపడడు. 41 తమకు అపకారం జరిగినప్పుడు ఎవరైనా ప్రతీకారం చేస్తే, వారిని నిందించటానికి వీలులేదు. 42 అసలు నిందార్హులు ఇతరులకు అన్యాయం చేసేవారే, భూమిపై అన్యాయంగా దౌర్జన్యాలు చేసేవారే. అటువంటి వారికి వ్యధాపూరితమైన శిక్షపడుతుంది. 43 అయితే ఎవరైనా సహనంతో వ్యవహరిస్తే, క్షమించివేస్తే, అది పెద్ద సాహసంతో, దృఢ సంకల్పంతో కూడుకున్న పని. 44 అల్లాహ్‌యే మార్గం తప్పించిన వాడిని ఆదుకునే వాడు అల్లాహ్ తప్ప మరెవ్వడూ లేడు. ఈ దుర్మార్గులు శిక్షను చూసినప్పుడు, వెనక్కి వెళ్ళిపోవటానికి మార్గమేదైనా ఉందా? అని అడగటాన్ని నీవు చూస్తావు. 45 వారిని నరకం ముందుకు తీసుకువచ్చినప్పుడు వారు అవమానభారంతో క్రుంగిపోవటాన్నీ, దానిని దొంగచూపులతో చూడటాన్నీ నీవు గమనిస్తావు. అప్పుడు విశ్వాసులు ఇలా అంటారు, "ప్రళయ దినం నాడు తననూ, తన సంబంధీకులనూ నష్టానికి గురిచేసేవాడే అసలు నష్టపోయేవాడు. జాగ్రత్త! దుర్మార్గులు శాశ్వతమైన యాతనకు గురిఅవుతారు. 46 అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారి సహాయానికి వచ్చే సహాయకులు గానీ, సంరక్షకులుగానీ ఎవ్వరూ ఉండరు. అల్లాహ్ అపమార్గం పట్టించిన వాడికి దాని నుండి బయపటడే మార్గమేదీ ఉండదు. 47 అల్లాహ్ తరఫు నుండి తొలగింపబడే అవకాశం ఏ మాత్రం లేనటువంటి ఆ రోజు రాక మునుపే, మీరు మీ ప్రభువు మాటను స్వీకరించండి. ఆ రోజున మీకు ఎక్కడా ఆశ్రయం లభించదు, మీ స్థితిని మార్చటానికి ప్రయత్నం చేసే వాడూ ఎవడూ ఉండడు. 48 ఇప్పుడు ఒకవేళ వారు ముఖం తిప్పుకుంటే, ప్రవక్తా! మేము నిన్ను వారిపై కాపలాదారుగా నియమించి పంపలేదుకదా! కేవలం మాటను అందజేసే బాధ్యతమాత్రమే నీపై ఉన్నది. మాన

كَبٰٓئِرَ الْاِثْمِ وَالْفَوَاحِشَ وَاِذَا مَا غَضِبُوْا هُمْ يَغْفِرُوْنَ ۝٣٧
وَالَّذِيْنَ اسْتَجَابُوْا لِرَبِّهِمْ وَاَقَامُوا الصَّلٰوةَ ۠ وَاَمْرُهُمْ
شُوْرٰى بَيْنَهُمْ ۠ وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ۝٣٨ وَالَّذِيْنَ
اِذَآ اَصَابَهُمُ الْبَغْيُ هُمْ يَنْتَصِرُوْنَ ۝٣٩ وَجَزٰٓؤُا سَيِّئَةٍ
سَيِّئَةٌ مِّثْلُهَا ۚ فَمَنْ عَفَا وَاَصْلَحَ فَاَجْرُهٗ عَلَى
اللّٰهِ ۭ اِنَّهٗ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ۝٤٠ وَلَمَنِ انْتَصَرَ بَعْدَ
ظُلْمِهٖ فَاُولٰۗئِكَ مَا عَلَيْهِمْ مِّنْ سَبِيْلٍ ۝٤١ اِنَّمَا السَّبِيْلُ
عَلَى الَّذِيْنَ يَظْلِمُوْنَ النَّاسَ وَيَبْغُوْنَ فِي الْاَرْضِ
بِغَيْرِ الْحَقِّ ۭ اُولٰۗئِكَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝٤٢ وَلَمَنْ صَبَرَ
وَغَفَرَ اِنَّ ذٰلِكَ لَمِنْ عَزْمِ الْاُمُوْرِ ۝٤٣ وَمَنْ يُّضْلِلِ
اللّٰهُ فَمَا لَهٗ مِنْ وَّلِيٍّ مِّنْۢ بَعْدِهٖ ۭ وَتَرَى الظّٰلِمِيْنَ
لَمَّا رَاَوُا الْعَذَابَ يَقُوْلُوْنَ هَلْ اِلٰى مَرَدٍّ مِّنْ
سَبِيْلٍ ۝٤٤ وَتَرٰىهُمْ يُعْرَضُوْنَ عَلَيْهَا خٰشِعِيْنَ مِنَ
الذُّلِّ يَنْظُرُوْنَ مِنْ طَرْفٍ خَفِيٍّ ۭ وَقَالَ الَّذِيْنَ
اٰمَنُوْٓا اِنَّ الْخٰسِرِيْنَ الَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَ
اَهْلِيْهِمْ يَوْمَ الْقِيٰمَةِ ۭ اَلَآ اِنَّ الظّٰلِمِيْنَ فِيْ
عَذَابٍ مُّقِيْمٍ ۝٤٥ وَمَا كَانَ لَهُمْ مِّنْ اَوْلِيَاۗءَ
يَنْصُرُوْنَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ ۭ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ
فَمَا لَهٗ مِنْ سَبِيْلٍ ۝٤٦ اِسْتَجِيْبُوْا لِرَبِّكُمْ مِّنْ
قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا مَرَدَّ لَهٗ مِنَ اللّٰهِ ۭ مَا لَكُمْ
مِّنْ مَّلْجَاٍ يَّوْمَىِٕذٍ وَّمَا لَكُمْ مِّنْ نَّكِيْرٍ ۝٤٧ فَاِنْ
اَعْرَضُوْا فَمَآ اَرْسَلْنٰكَ عَلَيْهِمْ حَفِيْظًا ۭ اِنْ عَلَيْكَ
اِلَّا الْبَلٰغُ ۭ وَاِنَّآ اِذَآ اَذَقْنَا الْاِنْسَانَ مِنَّا رَحْمَةً
فَرِحَ بِهَا ۚ وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌۢ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ
فَاِنَّ الْاِنْسَانَ كَفُوْرٌ ۝٤٨ لِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ۭ يَخْلُقُ مَا يَشَاۗءُ ۭ يَهَبُ لِمَنْ يَّشَاۗءُ اِنَاثًا

وَيَهَبُ لِمَنْ يَّشَآءُ الذُّكُوْرَ ۝٤٩ اَوْ يُزَوِّجُهُمْ ذُكْرَانًا وَّ
اِنَاثًا ۚ وَيَجْعَلُ مَنْ يَّشَآءُ عَقِيْمًا ؕ اِنَّهٗ عَلِيْمٌ قَدِيْرٌ ۝٥٠
وَمَا كَانَ لِبَشَرٍ اَنْ يُّكَلِّمَهُ اللّٰهُ اِلَّا وَحْيًا اَوْ مِنْ
وَّرَآئِ حِجَابٍ اَوْ يُرْسِلَ رَسُوْلًا فَيُوْحِيَ بِاِذْنِهٖ
مَا يَشَآءُ ؕ اِنَّهٗ عَلِيٌّ حَكِيْمٌ ۝٥١ وَكَذٰلِكَ اَوْحَيْنَآ
اِلَيْكَ رُوْحًا مِّنْ اَمْرِنَا ؕ مَا كُنْتَ تَدْرِيْ مَا الْكِتٰبُ
وَلَا الْاِيْمَانُ وَلٰكِنْ جَعَلْنٰهُ نُوْرًا نَّهْدِيْ بِهٖ مَنْ
نَّشَآءُ مِنْ عِبَادِنَا ؕ وَاِنَّكَ لَتَهْدِيْٓ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝٥٢
صِرَاطِ اللّٰهِ الَّذِيْ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ؕ اَلَآ اِلَى اللّٰهِ تَصِيْرُ الْاُمُوْرُ ۝٥٣

వుడి స్థితి ఎటువంటిదంటే, మేము అతనికి మా కారుణ్యాన్ని
రుచి చూపించినప్పుడు, దానికి అతడు ఆనం దంతో
పొంగిపోతాడు. ఒకవేళ అతడు తన చేతులతో చేసిందే ఆపద
రూపంలో అతడిపైకి వచ్చిపడితే, అతడు కరుడుకట్టిన
కృతఘ్నుడైపోతాడు. 49 భూమ్యాకాశాల సామ్రాజ్యానికి
అల్లాహ్ ప్రభువు; ఆయన తాను కోరిన దానిని సృష్టిస్తాడు;
తనకు ఇష్టమైన వారికి కూతుళ్ళనూ, తానుకోరినవారికి
కొడుకులనూ ఇస్తాడు; 50 తనకు ఇష్టమైన వారికి
కొడుకులనూ, కూతుళ్లనూ కలిపి ఇస్తాడు. తాను కోరినవారికి
అసలు సంతానమే ఇవ్వడు. ఆయనకు అంతా తెలుసు,
ఆయనకు అన్నిటిపైనా అధికారం ఉంది. 51 అల్లాహ్
ముఖాముఖి మాట్లాడే అంత స్థానం మానవునిది కాదు.
ఆయన మాట్లాడటం అనేది వహీ ద్వారానైనా జరుగుతుంది
లేదా తెర వెనుక నుండి అయినా జరుగుతుంది. లేదా
ఆయన సందేశహరుణ్ణి ఎవరినైనా పంపుతాడు; అతను
ఆయన ఆజ్ఞానుసారం ఆయన కోరిన దానిని వహీ చేస్తాడు.
ఆయన ఉన్నతుడూ, వివేకవంతుడూనూ. 52 ఇదే విధంగా
ప్రవక్తా! మేము మా ఆజ్ఞ ద్వారా ఒక ఆత్మను నీవైపునకు
వహీ చేశాము. గ్రంథం అంటే ఏమిటో, విశ్వాసం అంటే
ఏమిటో నీవు అసలు ఎరుగవు. కాని మేము ఆ ఆత్మను
ఒక జ్యోతిగా చేసి దాని ద్వారా మా దాసులలో మేము
కోరిన వారికి మార్గం చూపుతాము. నిశ్చయంగా నీవు రుజు
మార్గం వైపునకు దారి చూపుతున్నావు, 53 భూమ్యాకాశా
లలో ఉన్న ప్రతి దానికీ ప్రభువైన దేవుని మార్గం వైపునకు
దారి చూపుతున్నావు. జాగ్రత్త! వ్యవహారాలన్నీ అల్లాహ్
వైపునకే మరలుతాయి.

---

### వాక్యాల సంబంధం:

ఈ సూరా వలసపోవటానికి కొన్ని రోజుల ముందు అవతరించబడింది. అవిశ్వాసులు ముస్లిముల పట్ల ఎంతగా హింసా దౌర్జన్యాలకు పాల్పడ్డారంటే ముస్లిములు భరించలేక వలసపోవటానికి సిద్ధపడ్డారు. ఈ సూరాలో అల్లాహ్ ముస్లిముల సద్గుణాలను గురించి పేర్కొన్నాడు. అంటే వీరు మహాపాపకార్యాలకు, అశ్లీల, నీచకార్యాలకు దూరంగా ఉంటారు. కోపంలో కూడా క్షమించే గుణం కలిగి ఉంటారు. ఇంకా నమాజును క్రమం తప్పకుండా కూడా పాటిస్తారు. జకాత్ చెల్లిస్తారు. ఐకమత్యంగా ఉంటారు. తమ ప్రాపంచిక వ్యవహారాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరిస్తారు. ఈ సద్గుణాలన్ని కలిగివున్న ముస్లిములను సాఫల్యం, విజయం వరిస్తాయి.

### 32-53 వాక్యాల వ్యాఖ్యానం:

32 అల్లాహ్ (త) శక్తిసామర్థ్యాలు, జ్ఞానం, వివేకానికి సంబంధించిన ఎన్నో నిదర్శనాలు మనకు కనబడుతూనే ఉంటాయి. సముద్రంలో ప్రయాణించే కొండల్లాంటి నౌకలు, నావలు. ఇవి అల్లాహ్‌శక్తి వల్లే ఒక నగరం నుండి

మరో నగరానికి ప్రయాణం చేస్తాయి. అల్లాహ్ తలచుకుంటే గాలిని ఆపి అవి ప్రయాణించకుండా చేయగలడు. లేదా తుఫానుల ద్వారా నౌకల్లో ఉన్న వారందరినీ నాశనం చేయగలడు. కాని అల్లాహ్ తన దాసుల అనేక పాపాలను క్షమించి వేస్తాడు. ఇవన్ని అల్లాహ్ ఉనికిని, ఆయనే కరుణామయుడని, శక్తివంతుడని, వివేకవంతుడని నిరూపిస్తున్నాయి. ఇవన్ని వాస్తవ నిదర్శనాలు వీటి ద్వారా అల్లాహ్ విధేయతా మార్గంలో కష్టనష్టాలను భరించేవారు. ఆయన అనుగ్రహాలను పొంది వాటి ద్వారా, ఆచరణద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటారు. (తైసీరుర్రహ్మాన్)

36 జీవిత సామగ్రి అంటే ఏ మాత్రం విలువలేనివి. అవి ఖారూన్ నిధులైనాసరే. వాటిని చూసి, పొంది మోసానికి గురికాకూడదు. ఇవన్ని తాత్కాలికమైనవి, నశించేవి. సత్కార్యాల ప్రతిఫలం అల్లాహ్ వద్ద లభిస్తుంది. ఆ ప్రతిఫలం సామగ్రి కంటే ఎన్నో రెట్లు ఉన్నతమైనదిగా శాశ్వతమైనది. దానికి పతనం కాని వినాశనంగాని లేవు. అంటే పరలోకంకంటే ఇహలోకానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వకండి, అలా చేస్తే విచారించవలసి వస్తుంది. (అహ్సనుల్ బయాన్)

37 అంటే ప్రజలను క్షమించటం, వారి తప్పులను కప్పివేయటం వారి సహజ స్వభావం. ప్రతీకారం తీర్చుకోవటం కాదు. హదీసుల్లో ప్రవక్త(స) గురించి ఇలా ఉంది: "ప్రవక్త (స) తన గురించి ఏనాడూ ప్రతీకారం తీర్చుకోలేదు. అల్లాహ్ నిషిద్ధాలను ఉల్లంఘిస్తే మాత్రం సహించలేకపోయేవారు." (అహ్సనుల్ బయాన్)

38 అంటే అల్లాహ్ ఆదేశాలను పాలిస్తారు. ప్రవక్త (స)ను అనుసరిస్తారు. ధర్మబద్ధమైనటువంటి వాటిని అనుసరిస్తారు. నిషిద్ధాల నుండి దూరంగా ఉంటారు. నమాజులను క్రమం తప్పకుండా పాటిస్తారు. ముఖ్య కార్యాల్లో పరస్పరం సంప్రదిస్తారు. స్వయంగా అల్లాహ్ (త) తన ప్రవక్తను ఆదేశిస్తున్నాడు. (ఆలి ఇమ్రాన్:3-159). ప్రవక్త (స) సమస్య ఏదైనా సరే తన సహచరులను సంప్రదించేవారు. సహచరులు ఆయన పట్ల సంతోషంగా ఉండేవారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

40 పై వాక్యంలో విశ్వాసుల, స్వర్గవాసుల పదవ సద్గుణాన్ని వివరించటం జరిగింది. అదేమిటంటే వారు దుర్మార్గాన్ని ఒప్పుకోరు. వీరు దుర్మార్గున్ని వాడి దుర్మార్గానికి తగిన విధంగానే శిక్షిస్తారు. హద్దులను అతిక్రమించరు. ఎందుకంటే క్షమించి వేయటం, ఇతరుల అపరాధాలను కప్పిపుచ్చటం అంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టం. ఇలాంటి వారికి గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. తనపై దుర్మార్గం, అత్యాచారం జరిగిన వ్యక్తి ప్రతీకారం తీర్చుకుంటే అతడ్ని విచారించటం జరుగదు. ఇతరులను హింసా దౌర్జన్యాలకు గురిచేసేవారిని, అన్యాయంగా భూమిపై ఉపద్రవాలను, అల్లకల్లోలాలను సృష్టించేవారిని విచారించడం జరుగుతుంది. అయితే పశ్చాత్తాపం చెంది, క్షమాపణ కోరితే వారిని క్షమించడం జరుగుతుంది. కాని పక్షంలో వారిని ఉభయ లోకాల్లోనూ శిక్షించడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

45 అంటే భూలోకంలో ఈ అవిశ్వాసులు మమ్మల్ని అమాయకులుగా, పిచ్చివాళ్ళుగా భావిస్తున్నారు. అయితే మేము మాత్రం భూలోకం కంటే పరలోకానికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాము. ప్రాపంచిక లాభనష్టాలకు మా దృష్టిలో ఎటువంటి ప్రాముఖ్యత లేదు. నష్టాల్లో ఎవరు పడి ఉన్నారో ఈనాడు వాస్తవం తెలిసిపోయింది. తాత్కాలిక నష్టాలను ఇహలోకంలో భరించినవారు ఈనాడు శాశ్వత స్వర్గసుఖాలను పొందుతున్నారు. ఇహలోకాన్ని అంతా ఇదే అని భావించేవాళ్ళు ఈనాడు విముక్తి పొందలేని నరకంలో పడి ఉన్నారు. (అహ్సనుల్ బయాన్)

48 ఒకవేళ వీరు మీ ఏకత్వ సందేశ ప్రచారాన్ని తిరస్కరిస్తుంటే తిరస్కరించనివ్వండి. మీరు వారికి బాధ్యులుగా చేసి పంపబడలేదు. మీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయడమే. దాన్ని మీరు నిర్వర్తిస్తున్నారు. వారి అవిశ్వాసాన్ని గురించి, సాటి కల్పించటాన్ని గురించి విచారించకండి. వారి వ్యవహారాన్ని మాకు అప్పగించండి.

వాక్యం రెండవ భాగంలో అవిశ్వాసుల గురించి, విశ్వాస బలహీనుల గురించి పేర్కొనడం జరిగింది. ఒకవేళ అల్లాహ్ (త) వారికి తన అనుగ్రహాలను ప్రసాదించినప్పుడు సంతోషం పట్టలేక పట్టు తప్పుతారు. కృతజ్ఞత తెలుపటం మరచిపోతారు. ఒకవేళ మానవుడు తన పాపాల కారణంగా ఏదైనా ఆపద సంభవిస్తే అల్లాహ్ ఉపకారాన్ని, ఆయన అనుగ్రహాన్ని మరచిపోతాడు. ఒక్క ఆ ఆపదనే గుర్తు చేసుకుంటూ కృతఘ్నుతకు పాల్పడతాడు. ఈ అవిశ్వాసికే విశ్వాసభాగ్యం కలిగితే అతని పరిస్థితే మారిపోతుంది. మానసికంగా పరిశుద్ధత పొందుతాడు. అల్లాహ్ అనుగ్రహాలను పొందితే కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. కష్టాలు, ఆపదలు వస్తే సహనం పాటిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

51 ఈ వాక్యంలో దైవవాణిని మూడు విధాలుగా పేర్కొనడం జరిగింది. 1. హృదయాన్ని ప్రేరేపించుట, కలలో చూపించుట. 2. తెరవెనుక నుండి మాట్లాడుట, మూసాతో మాట్లాడినట్లు. 3. దైవదూత ద్వారా దైవవాణి పంపుట. జిబ్రయీల్ అందించినట్లు. (అహ్సనుల్‌బయాన్)

52 రూహ్ అంటే ఖుర్ఆన్. అంటే ఏ విధంగా మీకంటే ముందు ప్రవక్తలపై దైవవాణిని అవతరింపజేశామో అదే విధంగా మేము మీపై కూడా ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము. ఎందుకంటే ఖుర్ఆన్ వల్ల హృదయాలకు జీవితం లభిస్తుంది. (అహ్సనుల్ బయాన్)

53 జీవిత విధాన చట్టాలే సరైన మార్గాలు. వీటిని స్వయంగా అల్లాహ్‌యే సంకలనం చేశాడు. ఆయనే విశ్వానికి రారాజు, సర్వాధికారీను. ఆయన ఆదేశాన్ని ఎవరూ రద్దు చేయలేరు. కర్మలన్నీ ఆయన వైపుకే మరలిపోతాయి. ఆయనే అందరి విషయాల పట్ల తీర్పుచెబుతాడు. ఆయనే ఉత్తముడు, గొప్పవాడూను.
(తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

# సూరహ్ జుఖ్రుఫ్ పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. ఇందులో 89 వాక్యాలు, 7 రుకూలు ఉన్నాయి. ఈ సూరాలో అరబ్బుల మరియు ఖురైష్‌ల అజ్ఞానకాలపు మూఢనమ్మకాలను మూఢ విశ్వాసాల పట్ల కఠినంగా విమర్శించడం జరిగింది. స్పష్టంగా వాటిని పరికించి వాటి వాస్తవాల్ని విశదపర్చడం జరిగింది. బుద్ధిజ్ఞానాలు గల ప్రతి వ్యక్తి వీటిని గురించి ఆలోచించేటట్టు ప్రేరేపించబడింది. మీరు మీ అకృత్యాల వల్ల ఈ గ్రంథ అవతరణను ఆపివేయాలని ప్రయత్నిస్తున్నారు. కాని ఏనాడూ అల్లాహ్ వీరివల్ల వారి వల్ల ప్రవక్తలను పంపడం, గ్రంథాలను అవతరింపజేయడం ఆపలేదు. అల్లాహ్ మార్గంలో అడ్డగించేవారిని అల్లాహ్ నాశనం చేసివేశాడు. ఇప్పుడు అదే జరుగుతుంది. ప్రవక్త (స) బద్ధ శత్రువులకు ప్రవక్త(స) ఉన్నా లేకున్నా మేము వారిని వదిలేది లేదని హెచ్చరించడం జరిగింది. ఆ తరువాత వారు అవలంబిస్తున్న ధర్మాన్ని గురించి దాని మూలస్తంభాలను గురించి విశదపర్చటం జరిగింది. వీటి అన్నిటినీ సృష్టించింది అల్లాహ్‌యే అని నమ్ముతారు. తాము అనుభవిస్తున్న అనుగ్రహాలన్ని అల్లాహ్‌వేనని కూడా ఒప్పుకుంటారు. అయినప్పటికీ ఇతరులను అల్లాహ్‌కు సాటి కల్పిస్తున్నారు. దాన్నే మొండిగా అనుసరిస్తూపోతున్నారు. దాసులను అల్లాహ్ సంతానంగా అంతేకాక కుమార్తెలుగా పరిగణిస్తున్నారు. తమకోసం మాత్రం వారంటే అసహ్యించుకుంటారు. వీరు దైవదూతలను ఆరాధిస్తున్నారు. ఇంకా వారిని మొరపెట్టుకుంటున్నారు. అసలు దైవదూతలు స్త్రీలని వారికి ఎలా తెలిసింది? అల్లాహ్ కోరినందువల్లే మేము ఇదంతా చేయగలుగుతున్నామని వాదిస్తున్నారు. అలాగైతే విగ్రహారాధన, దొంగతనం, వ్యభిచారం, దోపిడి, హత్యలు అన్ని జరుగుతున్నాయి. ఇవన్ని అల్లాహ్ కోరినందువల్లే జరుగుతున్నాయా?

ఈ విధంగా అవిశ్వాసుల మూఢనమ్మకాల్ని, మూఢ విశ్వాసాల్ని వెలికి తీసి విమర్శించి సరైన ఆధారాలతో వాటిని రద్దు చేయడం జరిగింది.

## 1-25 వాక్యాల అనువాదం:

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1 హా.మీమ్. 2 స్పష్టమైన ఈ గ్రంథం సాక్షిగా! 3 మీరు అర్థం చేసుకోవాలని మేము దీనిని అరబ్బీ భాషలో ఖుర్ఆన్‌గా చేశాము. 4 వాస్తవానికి ఇది మా వద్ద ఉన్న మూలగ్రంథంలో లిఖించబడి ఉన్నది. మహోన్నతమైన స్థానం గల వివేకంతో నిండిన గ్రంథం ఇది. 5 ఇప్పుడు మేము మీతో విసిగిపోయి కేవలం మీరు హద్దులు మీరి పోయారనే కారణంగా ఈ హితబోధను మీ వద్దకు పంపటం మానెయ్యాలా? 6 పూర్వం గతించిన జాతుల వద్దకు కూడ మేము ఎంతోమంది ప్రవక్తలను పంపాము. 7 దైవప్రవక్త ఎవరైనా వారి వద్దకు రావటం, వారు అతనిని ఎగతాళి చేయకుండా ఉండటం అనేది ఎన్నడూ జరగలేదు. 8 కనుక వీరి కంటే ఎన్నోరెట్లు ఎక్కువ శక్తిమంతులైన వారిని మేము నాశనం చేశాము. పూర్వపు జాతుల దృష్టాంతాలు కాల గర్భంలో కలిసిపోయాయి. 9 ఒకవేళ నీవు వారిని, 'భూమినీ, ఆకాశాలనూ ఎవడు సృష్టించాడు?' అని అడిగితే, స్వయంగా వారే, 'వాటిని ఆ మహాబలవంతుడే, ఆ మహాజ్ఞానియే సృష్టించాడు' అని అంటారు. 10 మీ కొరకు ఈ భూమిని పాన్పుగా చేసినవాడూ, అందులో మీకై మార్గాలను ఏర్ప రచినవాడూ- మీరు గమ్యస్థానానికి చేరేమార్గం పొందాలని; 11 ఒక ప్రత్యేక పరిమాణంలో ఆకాశం నుండి నీటిని దించి, దాని ద్వారా మృతభూమిని జీవం పోసినవాడు ఆయనే కదా! ఇదే విధంగా ఒకనాడు మీరు నేలనుండి బయటకు తీయబడతారు- 12 ఈ జంటలనన్నింటినీ పుట్టించిన వాడు ఆయనే కదా! మీ కొరకు పడవలనూ, పశువులనూ వాహనాలుగా చేసినవాడు ఆయనే కదా! 13 మీరు వాటి వీపులపై ఎక్కటానికి; మీరు వాటి మీద కూర్చున్నప్పుడు మీ ప్రభువు ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకొని ఇలా అనండి; 'వాటిని మాకు వశపరచినవాడు పరిశుద్ధుడు, లేకపోతే వాటిని వశపరచుకునే శక్తిమాకు లేదు. ఒకరోజున మేము మా ప్రభువు వైపునకు మరలిపోవలసి ఉన్నది. 15 ఇదంతా తెలిసి, కూడా వారు ఆయన దాసులలో కొందరిని ఆయనలో భాగాలు చేసివేశారు. మానవుడు పరమ కృతఘ్నుడు అనేది వాస్తవం. 16 అల్లాహ్ తన సృష్టిలోనుండి తన కొరకు కూతుళ్లను ఎన్నుకొని, మీ కొరకు కొడుకులను వదలివేశాడా? 17 అసలు పరిస్థితి ఏమిటంటే; వారు కరుణా మయుడైన దేవునికి అంటగట్టే సంతానమే వారిలోని ఒకడికి కలిగిందనే వార్త అందజేస్తే, అతడి ముఖం నల్లబడిపోతుంది, అతడు

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
حٰمٓ ۝ وَالْكِتٰبِ الْمُبِيْنِ ۝ اِنَّا جَعَلْنٰهُ قُرْءٰنًا
عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ۝ وَاِنَّهٗ فِيْٓ اُمِّ الْكِتٰبِ
لَدَيْنَا لَعَلِيٌّ حَكِيْمٌ ۝ اَفَنَضْرِبُ عَنْكُمُ الذِّكْرَ صَفْحًا
اَنْ كُنْتُمْ قَوْمًا مُّسْرِفِيْنَ ۝ وَكَمْ اَرْسَلْنَا مِنْ نَّبِيٍّ
فِي الْاَوَّلِيْنَ ۝ وَمَا يَاْتِيْهِمْ مِّنْ نَّبِيٍّ اِلَّا كَانُوْا بِهٖ
يَسْتَهْزِءُوْنَ ۝ فَاَهْلَكْنَآ اَشَدَّ مِنْهُمْ بَطْشًا وَّمَضٰى
مَثَلُ الْاَوَّلِيْنَ ۝ وَلَئِنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ لَيَقُوْلُنَّ خَلَقَهُنَّ الْعَزِيْزُ الْعَلِيْمُ ۝ الَّذِيْ
جَعَلَ لَكُمُ الْاَرْضَ مَهْدًا وَّجَعَلَ لَكُمْ فِيْهَا سُبُلًا
لَّعَلَّكُمْ تَهْتَدُوْنَ ۝ وَالَّذِيْ نَزَّلَ مِنَ السَّمَآءِ مَآءًۢ
بِقَدَرٍ فَاَنْشَرْنَا بِهٖ بَلْدَةً مَّيْتًا كَذٰلِكَ تُخْرَجُوْنَ ۝
وَالَّذِيْ خَلَقَ الْاَزْوَاجَ كُلَّهَا وَجَعَلَ لَكُمْ مِّنَ
الْفُلْكِ وَالْاَنْعَامِ مَا تَرْكَبُوْنَ ۝ لِتَسْتَوٗا عَلٰى ظُهُوْرِهٖ
ثُمَّ تَذْكُرُوْا نِعْمَةَ رَبِّكُمْ اِذَا اسْتَوَيْتُمْ عَلَيْهِ وَ
تَقُوْلُوْا سُبْحٰنَ الَّذِيْ سَخَّرَ لَنَا هٰذَا وَمَا كُنَّا لَهٗ
مُقْرِنِيْنَ ۝ وَاِنَّآ اِلٰى رَبِّنَا لَمُنْقَلِبُوْنَ ۝ وَجَعَلُوْا لَهٗ
مِنْ عِبَادِهٖ جُزْءًا اِنَّ الْاِنْسَانَ لَكَفُوْرٌ مُّبِيْنٌ ۝
اَمِ اتَّخَذَ مِمَّا يَخْلُقُ بَنٰتٍ وَّاَصْفٰىكُمْ بِالْبَنِيْنَ ۝
وَاِذَا بُشِّرَ اَحَدُهُمْ بِمَا ضَرَبَ لِلرَّحْمٰنِ مَثَلًا ظَلَّ
وَجْهُهٗ مُسْوَدًّا وَّهُوَ كَظِيْمٌ ۝ اَوَمَنْ يُّنَشَّؤُا فِي

الْحِلْيَةِ وَهُوَ فِي الْخِصَامِ غَيْرُ مُبِينٍ ۝ وَجَعَلُوا
الْمَلَائِكَةَ الَّذِينَ هُمْ عِبَادُ الرَّحْمَٰنِ إِنَاثًا ۚ أَشَهِدُوا
خَلْقَهُمْ ۚ سَتُكْتَبُ شَهَادَتُهُمْ وَيُسْأَلُونَ ۝ وَقَالُوا
لَوْ شَاءَ الرَّحْمَٰنُ مَا عَبَدْنَاهُمْ ۗ مَا لَهُمْ بِذَٰلِكَ مِنْ عِلْمٍ ۖ
إِنْ هُمْ إِلَّا يَخْرُصُونَ ۝ أَمْ آتَيْنَاهُمْ كِتَابًا مِنْ قَبْلِهِ
فَهُمْ بِهِ مُسْتَمْسِكُونَ ۝ بَلْ قَالُوا إِنَّا وَجَدْنَا آبَاءَنَا
عَلَىٰ أُمَّةٍ وَإِنَّا عَلَىٰ آثَارِهِمْ مُهْتَدُونَ ۝ وَكَذَٰلِكَ مَا
أَرْسَلْنَا مِنْ قَبْلِكَ فِي قَرْيَةٍ مِنْ نَذِيرٍ إِلَّا قَالَ
مُتْرَفُوهَا إِنَّا وَجَدْنَا آبَاءَنَا عَلَىٰ أُمَّةٍ وَإِنَّا عَلَىٰ
آثَارِهِمْ مُقْتَدُونَ ۝ قَالَ أَوَلَوْ جِئْتُكُمْ بِأَهْدَىٰ مِمَّا
وَجَدْتُمْ عَلَيْهِ آبَاءَكُمْ ۖ قَالُوا إِنَّا بِمَا أُرْسِلْتُمْ بِهِ
كَافِرُونَ ۝ فَانْتَقَمْنَا مِنْهُمْ ۖ فَانْظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُكَذِّبِينَ ۝ وَإِذْ قَالَ إِبْرَاهِيمُ لِأَبِيهِ

దుఃఖంలో మునిగిపోతాడు. 18 నగల మధ్య పెంచబడే సంతానం, వాదప్రతివాదాలలో తన అభి ప్రాయాన్ని పూర్తిగా వివరించలేని సంతానం అల్లాహ్ భాగానికి చెందిందా? 19 దయామయుడైన దేవుని ప్రత్యేకదాసులైన దైవదూతలను వారు స్త్రీలుగా నిర్ణయించారు. వారి శరీర నిర్మాణాన్ని వారు చూశారా? వారి సాక్ష్యం రాయబడుతుంది: వారు దానికి సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. 20 "దయామయు డైన దేవుడు మేము వారిని ఆరాధించకూడదని కోరి ఉన్నట్లయితే, మేము వారిని ఎన్నటికీ పూజించి ఉండేవారం కాదు." అని వారు అంటారు. వారు ఈ వ్యవహారం యొక్క వాస్తవాన్ని ఏమాత్రం ఎరుగరు. కేవలం ఊహాగానాలు చేస్తున్నారు. 21 మేము దీనికి పూర్వం, వారికి ఏదైనా గ్రంథాన్ని ఇచ్చి ఉన్నామా, దాని ప్రమాణం వారి వద్ద ఉండటానికి? 22 లేదు, కాని వారు ఏమంటారంటే, 'మేము మా తాతముత్తాతలు ఒక మార్గంలో నడుస్తూ ఉండగా చూశాము; మేము వారి అడుగుజాడలలోనే నడుస్తున్నాము." 23 ఇదే విధంగా నీకు పూర్వం మేము హెచ్చరించేవాణ్ణి ఏ పట్టణానికి పంపినా, అక్కడి సంపన్నులు ఇలానే అన్నారు, 'మేము మా పూర్వీకులు ఒక మార్గంలో నడుస్తూ ఉండగా చూశాము, మేము వారి అడుగుజాడలనే అనుసరిస్తు న్నాము." 24 ప్రతి ప్రవక్త వారిని ఇలా అడిగాడు; "మీ పూర్వీకులు నడుస్తూ ఉండగా మీరు చూసిన మార్గంకంటే సరియైన, ఉత్తమమైన మార్గాన్ని నేను మీకు చూపినప్పటికీ మీరు ఆ పూర్వమార్గంలోనే నడుస్తారా?" 25 వారు దైవప్రవక్త లందరికీ ఇలానే సమాధానం ఇచ్చారు, "నీవు ఏ ధర్మం వైపునకు పిలవటానికి పంపబడ్డావో, మేము ఆ ధర్మాన్ని తిరస్కరిస్తున్నాము." చివరకు మేము వారికి తగిన శిక్షను విధించాము. చూడండి, సత్యతిరస్కారులగతి ఏమ యిందో!

**వాక్యాల సంబంధం:**

ఖుర్ఆన్ ద్వారా అల్లాహ్ (త) మానవులపై మహోపకారం చేసాడని, ఈ విధంగా వారిపై తన బాధ్యతను పూర్తి చేశాడనీ, ఒకవేళ ఈ ప్రజలు ఆయనను తిరస్కరిస్తూ వెనుకటి జాతుల్లా ప్రవర్తిస్తే వారిని సంహరించినట్టు వీరినీ సంహరించటం జరుగుతుందని. వారు వీరికంటే అన్ని విధాలా బలవంతులని హెచ్చరించటం జరిగింది.

మక్కా అవిశ్వాసులు, విగ్రహారాధకులు అల్లాహ్యే భూమ్యాకాశాలకు సృష్టికర్త అని నమ్మేవారు. దీన్ని విశ్వసించిన తర్వాత అల్లాహ్కు భాగస్వాములను అంటగట్టడం ఎంతమాత్రం తగదు. మనం ఆకాశం వైపు చూసినా, భూమి వైపు చూసినా ఏకదైవారాధనే కానవస్తుంది. ఇక్కడ రెండు లేదా అంతకంటే ఎక్కువమంది దేవుళ్ళకు తావేలేదు. అరబ్బులు తమ తాతముత్తాతలను అనుసరిస్తూ దైవదూతలను భాగస్వాములుగా భావించేవారు.

**1-25 వాక్యాల వ్యాఖ్యానం:**

3- అరబీ భాష ప్రపంచంలోని గొప్ప భాషల్లో ఒకటి. అందరికంటే ముందు అరబ్బులనే ఉద్దేశించటం

జరిగింది. వారి భాషలోనే ఖుర్‌ఆన్‌ను అవతరింపజేయటం జరిగింది. వారు సులభంగా అర్థం చేసుకోవటానికి. (అహ్‌సనుల్‌బయాన్)

4- అంటే దివ్యగ్రంథంలో భద్రంగా మా వద్ద ఉన్నది. ఖుర్‌ఆన్ గొప్ప ఉన్నతమైన దైవగ్రంథం. ఇందులో గొప్పగొప్ప విషయాలు, రహస్యాలు ఉన్నాయి. ఇందులో అసత్యం రవ్వంత కూడా లేదు. ఆకాశవాసుల దృష్టిలో ఈ గ్రంథం చాలా గౌరవం గలది. భూవాసులు కూడా దీన్ని గౌరవించాలి. ఈ గొప్ప అనుగ్రహాన్ని పొంది సంతోషించాలి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

5- ఇందులో రెండు విషయాలున్నాయి. 1. మీరు తల బిరుసుతనంగా ప్రవర్తిస్తున్నందుకు, అవిధేయత చూపుతున్నందుకు మేము మిమ్మల్ని విడిచి పెట్టేస్తామని, మిమ్మల్ని దండించమని, శిక్షించకుండా ఉంటామని మీరు ఎలా భావించారు. 2. ఈ అనుచర సంఘంలోని పూర్వీకులు ఈ ఖుర్‌ఆన్‌ను తిరస్కరించినందుకు దీన్ని ఎత్తివేసి ఉంటే ఈ ప్రపంచాన్నే సర్వనాశనం చేసి ఉండేవాళ్ళం. కాని అలా చేయలేదు. ఎందుకంటే అల్లాహ్ విశాలమైన కారుణ్యం గలవాడు. ఖుర్‌ఆన్ అనేక సంవత్సరాల వరకు అవతరించబడుతూ ఉంది. వారిని ఉపదేశించటం కూడా జరిగింది. బుద్ధిగలవారు సన్మార్గంలోకి తిరిగి వస్తారనీ, పాపుల పట్ల తమ బాధ్యత తీరిపోతుందని. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

12- అంటే మానవులనూ, జంతువులనూ, వృక్షాలనూ జతలుగా సృష్టించాడు. అంతేకాక రాత్రీపగలు, ఆరోగ్యం అనారోగ్యం, న్యాయం అన్యాయం, ధర్మం అధర్మం, మంచి చెడు, విశ్వాసం అవిశ్వాసం, సుకుమారం, కాఠిన్యత అయితే అందరినీ సృష్టించిన వాడు అల్లాహ్‌యే. (అహ్‌సనుల్ బయాన్)

15- అంటే దైవదూతలు. అవిశ్వాసులు వీరిని అల్లాహ్ కుమార్తెలుగా భావించి వీరిని ఆరాధించేవారు. సృష్టితాలను అల్లాహ్ భాగస్వాములుగా భావించేవారు. అయితే అల్లాహ్ వీటన్నిటికీ అతీతుడు. ఇతరుల పేర నైవేద్యాలు, మొక్కుబడులు చెల్లించేవారు. దీన్ని గురించి అల్ అన్‌ఆమ్-136లో కూడా ప్రస్తావించబడింది. (అహ్‌సనుల్ బయాన్)

18- స్త్రీలు పురుషులకన్నా బలహీనులు. వీరు తమ లోపాలను ఆభరణాల ద్వారా కప్పిపుచ్చుతారు. వీరు యుద్ధాలకు తగరు. ఇటువంటి సృష్టితాలను అల్లాహ్‌కు అంటగడుతున్నారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

20,21- మీరు ఏ కారణాల వల్ల, ఏ సాక్ష్యాధారాల వల్ల విగ్రహాలను, దైవదూతలను ఆరాధిస్తున్నారు? అని వారిని ప్రశ్నిస్తే, దానికి వారు మేము వాటిని ఆరాధిస్తున్న సంగతి అల్లాహ్‌కు బాగా తెలుసు. ఒకవేళ ఆయనకు ఇష్టంలేకపోతే తన శక్తి ద్వారా వారించి ఉండేవాడు. కాని ఇవన్ని వారి మొండి చేష్టలు. వారికి మేము గ్రంథం ద్వారా కాని, ప్రవక్త ద్వారా గానీ సమర్థించి ఉండలేదని అల్లాహ్ స్పష్టం చేశాడు. (తైసీరుర్రహ్మాన్)

24- వారు తమ తాతముత్తాతల అనుసరణలో ఎంత నిమగ్నమయి పోయారంటే ప్రవక్త హితబోధలు, సూచనలు, హెచ్చరికలు కూడా వారిని వాటి నుండి మరలించలేకపోయాయి. ఈ వాక్యం అంధానుసరణ రద్దుకు అన్నిటికంటే గొప్ప సాక్ష్యం. వివరాలకు ఫత్‌హుల్ ఖదీర్‌ని చూడండి. (అహ్‌సనుల్ బయాన్)

---

**26-45 వాక్యాల అనువాదం:**

26 ఇబ్రాహీమ్ తన తండ్రికీ, తన జాతి వారికీ ఇలా చెప్పిన ఆ సమయాన్ని జ్ఞాపకం తెచ్చుకో, 'మీరు పూజిస్తున్న వాటితో నాకు ఏ సంబంధమూ లేదు. 27 నా సంబంధం కేవలం నన్ను సృష్టించినవానితోనే ఉన్నది. ఆయనే నాకు మార్గం చూపుతాడు.' 28 ఇబ్రాహీమ్ ఈ వచనాన్నే తన తరువాత తన సంతానం కోసం విడిచివెళ్ళాడు, వారు దానివైపునకు

وَقَوْمِهٖٓ اِنَّنِيْ بَرَآءٌ مِّمَّا تَعْبُدُوْنَ ﴿٢٦﴾ اِلَّا الَّذِيْ فَطَرَنِيْ
فَاِنَّهٗ سَيَهْدِيْنِ ﴿٢٧﴾ وَجَعَلَهَا كَلِمَةًۢ بَاقِيَةً فِيْ
عَقِبِهٖ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿٢٨﴾ بَلْ مَتَّعْتُ هٰٓؤُلَآءِ وَ

اٰبَآءَهُمْ حَتّٰى جَآءَهُمُ الْحَقُّ وَرَسُوْلٌ مُّبِيْنٌ ۝ وَلَمَّا
جَآءَهُمُ الْحَقُّ قَالُوْا هٰذَا سِحْرٌ وَّاِنَّا بِهٖ كٰفِرُوْنَ ۝
وَقَالُوْا لَوْلَا نُزِّلَ هٰذَا الْقُرْاٰنُ عَلٰى رَجُلٍ مِّنَ
الْقَرْيَتَيْنِ عَظِيْمٍ ۝ اَهُمْ يَقْسِمُوْنَ رَحْمَتَ رَبِّكَ
نَحْنُ قَسَمْنَا بَيْنَهُمْ مَّعِيْشَتَهُمْ فِى الْحَيٰوةِ الدُّنْيَا وَ
رَفَعْنَا بَعْضَهُمْ فَوْقَ بَعْضٍ دَرَجٰتٍ لِّيَتَّخِذَ بَعْضُهُمْ
بَعْضًا سُخْرِيًّا ۗ وَرَحْمَتُ رَبِّكَ خَيْرٌ مِّمَّا يَجْمَعُوْنَ ۝ وَلَوْلَآ
اَنْ يَّكُوْنَ النَّاسُ اُمَّةً وَّاحِدَةً لَّجَعَلْنَا لِمَنْ يَّكْفُرُ
بِالرَّحْمٰنِ لِبُيُوْتِهِمْ سُقُفًا مِّنْ فِضَّةٍ وَّمَعَارِجَ عَلَيْهَا
يَظْهَرُوْنَ ۝ وَلِبُيُوْتِهِمْ اَبْوَابًا وَّسُرُرًا عَلَيْهَا
يَتَّكِـُٔوْنَ ۝ وَزُخْرُفًا ۗ وَاِنْ كُلُّ ذٰلِكَ لَمَّا مَتَاعُ
الْحَيٰوةِ الدُّنْيَا ۗ وَالْاٰخِرَةُ عِنْدَ رَبِّكَ لِلْمُتَّقِيْنَ ۝ وَمَنْ
يَّعْشُ عَنْ ذِكْرِ الرَّحْمٰنِ نُقَيِّضْ لَهٗ شَيْطٰنًا فَهُوَ لَهٗ
قَرِيْنٌ ۝ وَاِنَّهُمْ لَيَصُدُّوْنَهُمْ عَنِ السَّبِيْلِ وَيَحْسَبُوْنَ
اَنَّهُمْ مُّهْتَدُوْنَ ۝ حَتّٰىٓ اِذَا جَآءَنَا قَالَ يٰلَيْتَ بَيْنِىْ
وَبَيْنَكَ بُعْدَ الْمَشْرِقَيْنِ فَبِئْسَ الْقَرِيْنُ ۝ وَلَنْ
يَّنْفَعَكُمُ الْيَوْمَ اِذْ ظَّلَمْتُمْ اَنَّكُمْ فِى الْعَذَابِ
مُشْتَرِكُوْنَ ۝ اَفَاَنْتَ تُسْمِعُ الصُّمَّ اَوْ تَهْدِى الْعُمْىَ
وَمَنْ كَانَ فِىْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝ فَاِمَّا نَذْهَبَنَّ بِكَ

మరలేందుకు. 29 దీని తరువాత కూడా వారు ఇతరులను పూజించటం మొదలుపెట్టినప్పుడు, నేను వారిని రూపు మాపలేదు. కాని నేను వారికీ, వారి పూర్వీకులకూ ప్రాపంచిక జీవిత సంపదను ఇస్తూనే వచ్చాను. చివరకు వారి వద్దకు సత్యం వచ్చింది, స్పష్టంగా వివరించి చెప్పే దైవప్రవక్త కూడ వచ్చేశాడు. 30 కాని ఆ సత్యం వారి వద్దకు వచ్చినప్పుడు, వారు, “ఇది మంత్రజాలం. మేము దానిని విశ్వసించము, తిరస్కరిస్తున్నాము” అని అనేశారు. 31 వారు ఇలా అంటారు, “ఈ ఖుర్‌ఆన్ రెండునగరాలలోని పెద్ద మనుష్యులలో ఏ ఒక్క పెద్ద మనిషిపైనైనా ఎందుకు అవతరించ లేదు?”32 నీ ప్రభువు కారుణ్యాన్ని పంచిపెట్టేవారు వారేనా? ఈ ప్రపంచ జీవితంలో వారి బ్రతుకు తెరువు మార్గాలను మేమే వారి మధ్య పంచాము. వారిలో కొందరికి మరి కొందరిపై అంతస్తుల వారిగా ఆధిక్యం ప్రసాదించాము, వారు ఒకరినొకరు సేవించుకోవటానికి. నీ ప్రభువు కారుణ్యం వారు సమీకరించే సంపదకంటే ఎంతో విలువైనది.33 మానవులందరూ ఒకే మార్గాన్ని అనుసరిస్తారేమో అనే భయం లేకపోతే మేము కరుణామయుడైన దేవుణ్ణి తిరస్కరించే వారి ఇళ్ళకప్పులనూ, వారు తమ మేడలపైకి ఎక్కే మెట్లనూ, 34 వారి తలుపులనూ, వారు దిండ్లపై ఆనుకుని కూర్చునే తఖతులనూ, అన్నింటినీ వెండితో, బంగారంతో చేయించి ఉండేవారమే. ఇవి కేవలం ఐహిక జీవిత సంపదలు మాత్రమే. నీ ప్రభువు దగ్గర గల పరలోకం కేవలం దేవుని పట్ల భయభక్తులుగల వారికే లభిస్తుంది. 36 కరుణామయుని నిర్లక్ష్యం చేసే వ్యక్తిపై మేము ఒక షైతానును నియమిస్తాము, వాడు అతని సహచరుడవుతాడు. 37 ఈ షైతానులు అలాంటి వారిని రుజుమార్గంపైకి రాకుండా ఆపుతారు. వారు, “మేము సక్రమమైన మార్గంలోనే పయనిస్తున్నాము” అని అనుకుంటారు. 38 చివరకు ఆ వ్యక్తి మా వద్దకు వచ్చినప్పుడు, తనవెంట ఉన్న షైతానుతో ఇలా అంటాడు, “నీకూ, నాకూ మధ్య తూర్పు పడమరల మధ్య ఉన్నంత దూరం ఉండి ఉంటే ఎంత బాగుండేది! నీవు అతి చెడ్డ స్నేహితుడవని నిరూపించుకున్నావు.” అప్పుడు వారితో ఇలా అనటం జరుగుతుంది. మీరు దుర్మార్గం చేశారు; 39 కనుక ఈనాడు మీరూ, మీ షైతానులూ శిక్షను సమిష్టిగా పంచుకుంటారు అనే విషయం మీకు ఏమాత్రం లాభం కలిగించదు. 40 ప్రవక్తా! నీవు చెవిటి వారికి వినిపించగలవా? అంధులకూ, స్పష్టంగా మార్గం తప్పిన వారికీ మార్గం చూపగలవా? ఇప్పుడు మేము

فَإِنَّا مِنْهُم مُّنتَقِمُونَ ﴿٤١﴾ أَوْ نُرِيَنَّكَ الَّذِي وَعَدْنَاهُمْ
فَإِنَّا عَلَيْهِم مُّقْتَدِرُونَ ﴿٤٢﴾ فَاسْتَمْسِكْ بِالَّذِي أُوحِيَ
إِلَيْكَ ۖ إِنَّكَ عَلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٤٣﴾ وَإِنَّهُ لَذِكْرٌ لَّكَ
وَلِقَوْمِكَ ۖ وَسَوْفَ تُسْأَلُونَ ﴿٤٤﴾ وَاسْأَلْ مَنْ أَرْسَلْنَا
مِن قَبْلِكَ مِن رُّسُلِنَا أَجَعَلْنَا مِن دُونِ الرَّحْمَٰنِ
آلِهَةً يُعْبَدُونَ ﴿٤٥﴾ وَلَقَدْ أَرْسَلْنَا مُوسَىٰ بِآيَاتِنَا إِلَىٰ

వారిని శిక్షించవలసియే ఉన్నది: 41 మేము నిన్ను ప్రపంచం నుండి తీసుకుపోయినా 42 లేదా మేము వారికి వాగ్దానం చేసిన ముగింపును నీకు చూపినా, వారిపై మాకు పూర్తి అధికారం ఉన్నది. 43 కనుక నీవు వహీ ద్వారా నీ వద్దకు పంపబడిన గ్రంథాన్ని గట్టిగా పట్టుకో. నిశ్చయంగా నీవు రుజుమార్గంలో ఉన్నావు. వాస్తవం ఏమిటంటే, 44 ఈ గ్రంథం నీకూ, నీ జాతి వారికీ ఒక పెద్దగౌరవం. త్వరలోనే మీరు దీనిని గురించి జవాబు చెప్పుకోవలసి ఉన్నది. 45 నీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలను అడిగి చూడు, మేము కరుణామయుడైన దేవుణ్ణి తప్ప ఇతర దైవాలను కూడా ఆరాధనకు నిర్ణయించామా అని.

### వాక్యాల సంబంధం:

అవిశ్వాసులు ఈ మా ధర్మం మాకు వంశపారంపర్యంగా లభించింది. ఇబ్రాహీమ్ (అ) కూడా ఈ ధర్మానికి చెందినవారే అని అంటూ ఉండేవారు. దానికి అల్లాహ్ (త) ఓ అరబ్బు ప్రజలారా! మీ తాతముత్తాతలు ఇబ్రాహీమ్ మరియు ఇస్మాయీల్ (అ)లు వారు విగ్రహారాధకులు కారు. వారు ఏకదైవారాధకులు అని సమాధానం ఇచ్చారు. ఓ ముహమ్మద్! మీరు ఏకత్వాన్నే ప్రచారం చేస్తున్నారు. దానిపైనే నిలకడగా ఉండండి. అల్లాహ్(త) మీకూ మీ శత్రువులకు మధ్య తీర్పు చేస్తాడు. అల్లాహ్ (త) వారికి కొంతగడువు ఇస్తాడు. కాని ఉభయలోకాల్లోనూ వారిని శిక్షిస్తాడు అని అల్లాహ్ ఓదార్చాడు.

### 26-45 వాక్యాల వ్యాఖ్యానం:

26,28 అవిశ్వాసులు తాము ఇబ్రాహీమ్ (అ) మార్గంపై ఉన్నామని భావించేవారు. అందుకే అల్లాహ్ (త) వారి ముందు ఇబ్రాహీమ్ (అ) సాంప్రదాయాన్ని పెట్టాడు. ఇంకా ఇబ్రాహీమ్ ప్రవక్తలకు తండ్రి వంటివారని, ఏకదైవారాధకుల నాయకులని, అల్లాహ్ ప్రియప్రవక్తలు, తన జాతివారిని, తన తండ్రిని మీకూ నాకూ ఎటువంటి సంబంధం లేదని ప్రకటించాడు. నన్ను సృష్టించినవాడే నా ఆరాధ్యుడని నేను మీ విగ్రహాల పట్ల విసుగు చెందానని అన్నారు. అల్లాహ్ (త) అతని సత్యసంధతకు బదులుగా వారికి ఏకదైవారాధనను ప్రసాదించాడు. వారి సంతతిలో ఏకత్వ వచనం తీర్పు దినం వరకు ఉంటుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

29,30 అవిశ్వాసులు, విగ్రహారాధకులు సాటి కల్పించినా, అవిధేయతకు పాల్పడినా, ప్రాపంచిక సుఖాలకు, భోగాలకు దూరం చేయబడలేదు. వారిపై దైవకారుణ్య వర్షం కురుస్తూనే ఉంది. వారు ధనసంపదల మత్తులో సత్యాన్ని, ప్రవక్తలను ధిక్కరించారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

31 రెండు పట్టణాలు అంటే మక్కా మరియు తాయిఫ్. ప్రముఖ వ్యక్తులు అంటే మక్కాకు చెందిన వలీద్ బిన్ ముగీర, తాయిఫ్‌కు చెందిన ఉర్‌వహ్ బిన్ మస్‌ఊద్ సఖఫీ. అంటే ఖుర్ఆన్ అవతరించబడితే ప్రముఖ వ్యక్తులపైనే అవతరించబడి ఉండేది. ముహమ్మద్ (స)పై కాదు. ఎందుకంటే అతని వద్ద ధనసంపదలూ లేవు, అధికారమూలేదు. (అహ్సనుల్ బయాన్)

32 అంటే అనుగ్రహం అని అర్థం. ఇక్కడ అన్నిటికంటే గొప్ప అనుగ్రహం దైవదౌత్యం. ఇది వారికీ, ఇది వీరికి అనే అధికారం వారికి ఎంతమాత్రం లేదు. ఇది అల్లాహ్ ఇష్టం. ఎందుకంటే ఆయనే సర్వజ్ఞాని. తాను తలచుకున్న వారికి ప్రసాదిస్తాడు. (అహ్సనుల్ బయాన్)

33 ఇహలోక జీవితం అల్లాహ్ దృష్టిలో చాలా హీనమైనది. ప్రాపంచిక అనుగ్రహాలకు అల్లాహ్ దృష్టిలో

ఎటువంటి స్థానమూ లేదు. అసలు సాఫల్యం అంటే పరలోక సాఫల్యం. అదే విధంగా శాశ్వత అనుగ్రహం స్వర్గం. ఇది దైవభీతిగల వారికే లభిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

36- ఈ వాక్యంలో అల్లాహ్ (త) ఖుర్అన్ ప్రాముఖ్యతను, ప్రత్యేకతను పేర్కొన్నాడు. అదే విధంగా ఖుర్అన్‌ను దాని ఆదేశాలను తిరస్కరించేవారు. వాటిని కాదని ఇతర వక్రమార్గాలను అవలంభించే వారి వెనుక ఒక షైతాన్‌ను నియమించి ఉంచుతాడు. ఆ షైతాన్ ఆ వ్యక్తిని ఎల్లప్పుడూ మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. ఫలితంగా ఆ వ్యక్తి సత్యమార్గాన్ని ఎన్నడూ కనుగొనలేడు. ఆ వ్యక్తి షైతాన్‌కు విధేయుడైపోతాడు. ప్రతి వ్యవహారంలో షైతాన్‌నే అనుసరిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

40- దురదృష్టవంతుడు హితబోధలను, దైవాదేశాలను, హితోపదేశాలను స్వీకరించడు. మీ సందేశ ప్రచారం వల్ల వీరు సన్మార్గంలోనికి రాలేరు. అంధుడు చూడలేడు. చెవిటివాడు వినలేడు. ఇటువంటి వారు విశ్వసించని పక్షంలో మీరు ఆందోళన చెందనక్కరలేదు. (అహ్సనుల్ బయాన్)

45- ప్రవక్తలందరూ ఒకే సందేశాన్ని గురించి ప్రచారం చేశారు. ఏకదైవారాధనను అందరూ ఏకీభవించారు. ప్రవక్తలందరూ ఏకదైవారాధనను వ్యాపింపజేశారు. అవిశ్వాస వేళ్ళను కోసివేశారు. అన్నహ్ల్ 16-36లో కూడా దీని గురించి ప్రస్తావించటం జరిగింది. అంటే ప్రతి జాతి వైపు పంపబడిన ప్రవక్తలందరూ అల్లాహ్‌నే ఆరాధించాలని, ఇతరులను ఆరాధించరాదని ఆదేశించారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

### 46-64 వాక్యాల అనువాదం:

46 మేము మూసాను మా సూచనలతో ఫిర్ఔన్ వద్దకూ, అతన్ని ప్రభుత్వాధికారుల వద్దకూ పంపాము. అతను అక్కడకు పోయి, 'నేను సకలలోకాల ప్రభువు యొక్క ప్రవక్తను', అని అన్నాడు. 47 తరువాత అతను మా సూచనలను వారి ముందు పెట్టినప్పుడు వారు ఎగతాళి చేస్తూ నవ్వసాగారు. 48 మేము వారికి ఎన్నో సూచనలను ఒక దానిని మించిన మరొక దానిని వరుసగా చూపిస్తూ పోయాము. వారు తమ వైఖరిని మార్చుకోవాలని మేము వారిని శిక్షకు గురిచేశాము. 49 శిక్షకు గురి అయినప్పుడుల్లా వారు, "మాంత్రికుడా! నీ ప్రభువు తరపునుండి నీకు లభించిన పదవి ఆధారంగా మా కొరకు ఆయనను ప్రార్థించు, మేము తప్పకుండా సన్మార్గం వైపునకు వస్తాము' అని అనేవారు. 50 కాని మేము వారి మీద నుండి శిక్షను తొలగించనంతనే, వారు ఆడినమాటను తప్పుతారు. 51 ఒక రోజు ఫిర్ఔన్ తన జాతివారి మధ్యకుపోయి ఇలా ప్రకటించాడు, "ప్రజలారా! ఈజిప్టు సామ్రాజ్యం నాదికదా, ఈ కాలువలు నా క్రింద ప్రవహించటం లేదా? మీకు కనిపించటం లేదా, 52 శ్రేష్ఠుణ్ణి నేనా లేక నీచుడూ, అల్పుడూ, తన మాటను సైతం స్పష్టంగా వివరించలేని ఇతడా? 53 ఇతనిపై బంగారం కంకణాలు ఎందుకు

فِرْعَوْنَ وَمَلَا۠ئِهٖ فَقَالَ اِنِّيْ رَسُوْلُ رَبِّ الْعٰلَمِيْنَ ﴿٤٦﴾
فَلَمَّا جَآءَهُمْ بِاٰيٰتِنَآ اِذَا هُمْ مِّنْهَا يَضْحَكُوْنَ ﴿٤٧﴾ وَمَا نُرِيْهِمْ
مِّنْ اٰيَةٍ اِلَّا هِيَ اَكْبَرُ مِنْ اُخْتِهَا ؗ وَاَخَذْنٰهُمْ بِالْعَذَابِ
لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿٤٨﴾ وَقَالُوْا يٰۤاَيُّهَ السّٰحِرُ ادْعُ لَنَا رَبَّكَ
بِمَا عَهِدَ عِنْدَكَ ۚ اِنَّنَا لَمُهْتَدُوْنَ ﴿٤٩﴾ فَلَمَّا كَشَفْنَا
عَنْهُمُ الْعَذَابَ اِذَا هُمْ يَنْكُثُوْنَ ﴿٥٠﴾ وَنَادٰى فِرْعَوْنُ
فِيْ قَوْمِهٖ قَالَ يٰقَوْمِ اَلَيْسَ لِيْ مُلْكُ مِصْرَ وَهٰذِهِ
الْاَنْهٰرُ تَجْرِيْ مِنْ تَحْتِيْ ۚ اَفَلَا تُبْصِرُوْنَ ﴿٥١﴾ اَمْ اَنَا
خَيْرٌ مِّنْ هٰذَا الَّذِيْ هُوَ مَهِيْنٌ ۙ وَّلَا يَكَادُ يُبِيْنُ ﴿٥٢﴾
فَلَوْلَآ اُلْقِيَ عَلَيْهِ اَسْوِرَةٌ مِّنْ ذَهَبٍ اَوْ جَآءَ مَعَهُ
الْمَلٰٓئِكَةُ مُقْتَرِنِيْنَ ﴿٥٣﴾ فَاسْتَخَفَّ قَوْمَهٗ فَاَطَاعُوْهُ ؕ

اِنَّهُمْ كَانُوْا قَوْمًا فٰسِقِيْنَ ۝٥٤ فَلَمَّآ اٰسَفُوْنَا انْتَقَمْنَا
مِنْهُمْ فَاَغْرَقْنٰهُمْ اَجْمَعِيْنَ ۝٥٥ فَجَعَلْنٰهُمْ سَلَفًا وَّمَثَلًا
لِّلْاٰخِرِيْنَ ۝٥٦ وَلَمَّا ضُرِبَ ابْنُ مَرْيَمَ مَثَلًا اِذَا قَوْمُكَ
مِنْهُ يَصِدُّوْنَ ۝٥٧ وَقَالُوْٓا ءَاٰلِهَتُنَا خَيْرٌ اَمْ هُوَ ۭ مَا
ضَرَبُوْهُ لَكَ اِلَّا جَدَلًا ۭ بَلْ هُمْ قَوْمٌ خَصِمُوْنَ ۝٥٨
اِنْ هُوَ اِلَّا عَبْدٌ اَنْعَمْنَا عَلَيْهِ وَجَعَلْنٰهُ مَثَلًا لِّبَنِيْٓ
اِسْرَاۗءِيْلَ ۝٥٩ وَلَوْ نَشَاۗءُ لَجَعَلْنَا مِنْكُمْ مَّلٰۗىِٕكَةً فِي
الْاَرْضِ يَخْلُفُوْنَ ۝٦٠ وَاِنَّهٗ لَعِلْمٌ لِّلسَّاعَةِ فَلَا تَمْتَرُنَّ
بِهَا وَاتَّبِعُوْنِ ۭ هٰذَا صِرَاطٌ مُّسْتَقِيْمٌ ۝٦١ وَلَا يَصُدَّنَّكُمُ
الشَّيْطٰنُ ۚ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ۝٦٢ وَلَمَّا جَاۗءَ عِيْسٰى
بِالْبَيِّنٰتِ قَالَ قَدْ جِئْتُكُمْ بِالْحِكْمَةِ وَلِاُبَيِّنَ لَكُمْ
بَعْضَ الَّذِيْ تَخْتَلِفُوْنَ فِيْهِ ۚ فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ۝٦٣
اِنَّ اللّٰهَ هُوَ رَبِّيْ وَرَبُّكُمْ فَاعْبُدُوْهُ ۭ هٰذَا صِرَاطٌ
مُّسْتَقِيْمٌ ۝٦٤ فَاخْتَلَفَ الْاَحْزَابُ مِنْۢ بَيْنِهِمْ ۚ

దించబడలేదు? దైవదూతల బృందం పరిచారకులుగా ఇతని వెంట ఎందుకు రాలేదు?" 54 అతడు తన జాతి వారిని తేలికగా చూశాడు. వారూ అతడు చెప్పినట్లే విన్నారు. వాస్తవానికి వారు పాపాత్ములు. 55 చివరకు వారు మాకు ఆగ్రహం కలిగించినప్పుడు, మేము వారికి ప్రతీకారం చేశాము. వారందరినీ కలిపి ముంచి వేశాము, 56 వారిని ముందు తరాల వారికి పూర్వీకులుగా గుణపాఠం గరిపే ఒక నిదర్శనంగా చేశాము. 57 మర్యమ్ కుమారుణ్ణి ఒక ఉదాహరణగా పేర్కొనగానే, నీజాతి ప్రజలుదానిని గురించి పెద్ద గొడవ చేస్తూ, 58 మా దేవుళ్లు మంచివారా లేక అతడా? అని అనసాగారు. ఈ అభ్యంతరాన్ని వారు కేవలం పిడివాదం కోసమే నీముందుకు తీసుకు వచ్చారు. వాస్తవం ఏమిటంటే, వారు స్వతహాగా కలహప్రియులు. 59 మర్యమ్ కుమారుడు ఒక దాసుడు తప్ప మరేమీ కాడు. మేము అతనిని అనుగ్రహించాము, ఇస్రాయీల్ సంతతి వారికి అతనిని మా శక్తికి నిదర్శనంగా చేశాము. 60 మేము కోరితే మీ తరువాత భూమిపై మీ స్థానాన్ని ఆక్రమించగల దైవదూతలను మీ నుండి పుట్టించగలము. 61 నిజానికి అతను ప్రళయానికి సూచన. కనుక మీరు దానిని శంకించకండి, నామాట నమ్మండి. ఇదే సరియైన మార్గం. 62 షైతాన్ మిమ్మల్ని దానివైపునకు పోకుండా ఆపకూడదు. అతడు మీకు బహిరంగ శత్రువు. 63స్పష్టమైన సూచనలను తీసుకువచ్చిన ఈసా ఇలా అన్నాడు, 'నేను మీ వద్దకు వివేకం తీసుకుని వచ్చాను. మీరు విభేదాలకు లోనైన కొన్ని విషయాల వాస్తవాన్ని మీకు స్పష్టంగా వివరించటానికి వచ్చాను. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి, నన్ను అనుసరించండి. 64 యదార్థం ఏమిటంటే, అల్లాహ్‌యే మీ ప్రభువూ, నా ప్రభువూనూ, ఆయననే మీరు ఆరాధించండి. ఇదే సరియైన మార్గం."

వాక్యాల సంబంధం:

దైవప్రవక్తలను తిరస్కరించిన జాతిని, ఏకదైవారాధనను తిరస్కరించిన జాతిని దైవశిక్షకు గురిచేయటం జరుగుతుంది. ఈ శిక్ష ప్రవక్త (స) జీవించి ఉండగానే రావచ్చు లేదా ప్రవక్త(స) వలసపోయిన తరువాత అయినా రావచ్చు, లేదా ప్రవక్త(స) మరణించిన తరువాత అయినా రావచ్చు. అని పై వాక్యాల్లో పేర్కొనడం జరిగింది. ఇంకా ఈవాక్యాల్లో అవిశ్వాస జాతులతో ప్రతీకారం తీర్చుకోవటం అల్లాహ్ సాంప్రదాయం అని, అల్లాహ్ పట్టు నుండి ఏ జాతి తప్పించుకోలేదని. ఫిర్ఔన్‌లాంటి సర్వశక్తివంతుడు కూడా అల్లాహ్ పట్టునుండి తప్పించుకోలేక పోయాడు. వాడిని, వాడి సైన్యాలను ముంచివేయడం జరిగింది. వాడి బలం, వాడి శక్తి, వాడి అధికారం దేనికీ పనికి రాకుండా పోయాయి. అల్లాహ్ పంపిన ప్రవక్తలందరూ ఏకదైవారాధననే బోధించారు. ఆరాధనకు అర్హుడు అల్లాహ్‌మాత్రమేనని, ఆయన తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులుకారని బోధించారు అని పేర్కొనడం జరిగింది.

## 46-64 వాక్యాల వ్యాఖ్యానం:

46 "అల్లాహ్ ఎవరినైనా ప్రవక్తగా పంపదలిస్తే మక్కా, తాయిఫ్‌లలో ప్రముఖ ధనవంతుల్నే పంపి ఉండేవాడు" అని అవిశ్వాసులు అనేవారు. ఫిర్‌ఔన్ కూడా ఇలానే అన్నాడు. అందువల్లే ఇక్కడ మూసా మరియు ఫిర్‌ఔన్‌ల వృత్తాంతాన్ని పేర్కొనడం జరిగింది. అంతేకాక ఇందులో ప్రవక్త (స) ను కూడా ఓదార్చటం జరిగింది. (అహ్‌సనుల్ బయాన్)

47 ఫిర్‌ఔన్ మరియు వాడి ప్రజలు కేవలం, అహంకారం వల్ల, తలబిరుసుతనం వల్ల మూసా ప్రదర్శించిన దైవనిదర్శనాల పట్ల ఎగతాళి చేసేవారు. ప్రతి నిదర్శనం దానికంటే ముందు నిదర్శనం కంటే గొప్పగా ఉండేది. వాడు తన్నుతాను సరిదిద్దుకొని సన్మార్గంలోనికి తిరిగివస్తాడని ఇహలోకంలో కూడా దైవశిక్షలకు గురిచేశాము. భరించలేక అల్లాహ్‌ను ప్రార్థించమని మూసాను కోరారు. కాని దైవశిక్షను తొలగించిన వెంటనే వాగ్దాన భంగం చేసి తమ పాత ధర్మాన్నే అంటిపెట్టుకొని ఉన్నారు. (తైసీరుర్రహ్మాన్)

51 మూసా (అ) అనేక గొప్పగొప్ప నిదర్శనాలను ప్రదర్శించారు. అవి చూసిన ఫిర్‌ఔన్ తన జాతి మూసా వైపు మరలిపోతారేమోనని భయపడ్డాడు. తన ఓటమి తప్పదని భావించి తన అధికారాన్ని, తన వైభవాన్ని చూసి మూసా (అ) ఈర్ష్య చెందుతున్నాడని మూసాను హీనంగా చూపాడు. (అహ్‌సనుల్ బయాన్)

55 ఫిర్‌ఔన్ మరియు ఫిర్‌ఔన్ ప్రజలు అల్లాహ్ ఆగ్రహావేశాలను రగిలింపజేశారు, మూసాను, అతని నిదర్శనాలను ధిక్కరించారు. అతన్ని మాంత్రికుడని నిందలువేశారు. విశ్వసిస్తామని వాగ్దానం చేసి వాగ్దానభంగం చేశారు. అప్పుడు మేము వారితో ప్రతీకారం తీర్చుకున్నాము. వారందరినీ సముద్రంలో ముంచివేశాము. ఇంకా రాబోయే తరాల వారికి గుణపాఠం, సూచనంగా చేసి వేశాము అని తెలియపర్చాడు. (తైసీరుర్రహ్మాన్)

59 ఈ వాక్యంలో ఈసా (అ) కూడా అల్లాహ్ దాసులే అని, వారికి కూడా దైవదౌత్యం ప్రసాదించబడిందని, గొప్ప దైవసూచనగా చేసి ఇస్రాయీలు ప్రజల వైపుపంపడం జరిగిందని దీనివల్ల అల్లాహ్ సర్వశక్తిసంపన్నుడని తెలుస్తుందని అల్లాహ్ (త) వివరించాడు. (ఇబ్నెకసీర్)

60 అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు. ఆయన తలచుకుంటే మానవులను నాశనం చేసి వారి స్థానంలో దైవదూతలను రప్పించగల సమర్థుడు. వారు ఆయనను ఆరాధిస్తారు. ఆయనకు ఎవరినీ సాటి కల్పించరు. దైవదూతలు ఆకాశంలో నివశించటం వల్ల వారిలో దైవత్వం చోటుచేసుకోలేదు. ఆరాధనకు అర్హులూకాలేదు. (తైసీరుర్రహ్మాన్)

61 చాలా మంది వ్యాఖ్యానకర్తల ప్రకారం ప్రళయానికి ముందు ఈసా (అ) ఆకాశం నుండి దిగుతారు. ఇవన్నీ ప్రామాణిక హదీసుల్లో పేర్కొనబడ్డాయి. కొందరు వీరిని ప్రళయ సూచనగా భావిస్తారు. అంటే అతన్ని తండ్రి లేకుండా సృష్టించిన అల్లాహ్ అదే విధంగా అల్లాహ్ తీర్పుదినం నాడు మానవులందరినీ తిరిగి సజీవులుగా చేస్తాడు. ఇందులో అనుమానం లేని వారికి అందులోనూ అనుమానం ఉండరాదు. (అహ్‌సనుల్ బయాన్)

63 ఈసా (అ) తన జాతివారిని "నేను వివేకం అంటే దైవదౌత్యం ఇచ్చి మీ మార్గదర్శకత్వానికి పంపబడ్డాను. ధార్మిక విషయాల్లో మీ అభిప్రాయ బేధాలను దూరంచేసి సరైన విషయాన్ని మీకు చూపించడానికి వచ్చాను. అందువల్ల ఈ ఆదేశాలు,నియమాలు నావి కావు. అల్లాహ్‌వి. అల్లాహ్‌కు భయపడుతూ ఎటువంటి సంకోచానికి గురికాకుండా ఆయన ఆదేశాలను పాలించండి" అని హితబోధ చేశారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

فَوَيۡلٌ لِّلَّذِيۡنَ ظَلَمُوۡا مِنۡ عَذَابِ يَوۡمٍ اَلِيۡمٍ ۝ هَلۡ
يَنۡظُرُوۡنَ اِلَّا السَّاعَةَ اَنۡ تَاۡتِيَهُمۡ بَغۡتَةً وَّهُمۡ لَا
يَشۡعُرُوۡنَ ۝ اَلۡاَخِلَّاۤءُ يَوۡمَىِٕذٍۢ بَعۡضُهُمۡ لِبَعۡضٍ عَدُوٌّ
اِلَّا الۡمُتَّقِيۡنَ ۝ يٰعِبَادِ لَا خَوۡفٌ عَلَيۡكُمُ الۡيَوۡمَ وَلَاۤ اَنۡتُمۡ
تَحۡزَنُوۡنَ ۝ اَلَّذِيۡنَ اٰمَنُوۡا بِاٰيٰتِنَا وَكَانُوۡا مُسۡلِمِيۡنَ ۝
اُدۡخُلُوا الۡجَـنَّةَ اَنۡتُمۡ وَاَزۡوَاجُكُمۡ تُحۡبَرُوۡنَ ۝ يُطَافُ
عَلَيۡهِمۡ بِصِحَافٍ مِّنۡ ذَهَبٍ وَّاَكۡوَابٍ ۚ وَفِيۡهَا
مَا تَشۡتَهِيۡهِ الۡاَنۡفُسُ وَتَلَذُّ الۡاَعۡيُنُ ۚ وَاَنۡتُمۡ فِيۡهَا
خٰلِدُوۡنَ ۝ وَتِلۡكَ الۡجَـنَّةُ الَّتِىۡۤ اُوۡرِثۡتُمُوۡهَا بِمَا كُنۡتُمۡ
تَعۡمَلُوۡنَ ۝ لَـكُمۡ فِيۡهَا فَاكِهَةٌ كَثِيۡرَةٌ مِّنۡهَا تَاۡكُلُوۡنَ ۝
اِنَّ الۡمُجۡرِمِيۡنَ فِىۡ عَذَابِ جَهَنَّمَ خٰلِدُوۡنَ ۝ لَا
يُفَتَّرُ عَنۡهُمۡ وَهُمۡ فِيۡهِ مُبۡلِسُوۡنَ ۝ وَمَا ظَلَمۡنٰهُمۡ
وَلٰـكِنۡ كَانُوۡا هُمُ الظّٰلِمِيۡنَ ۝ وَنَادَوۡا يٰمٰلِكُ لِيَقۡضِ
عَلَيۡنَا رَبُّكَ ؕ قَالَ اِنَّكُمۡ مّٰكِثُوۡنَ ۝ لَقَدۡ جِئۡنٰكُمۡ
بِالۡحَـقِّ وَلٰـكِنَّ اَكۡثَرَكُمۡ لِلۡحَـقِّ كٰرِهُوۡنَ ۝ اَمۡ اَبۡرَمُوۡۤا
اَمۡرًا فَاِنَّا مُبۡرِمُوۡنَ ۝ اَمۡ يَحۡسَبُوۡنَ اَنَّا لَا نَسۡمَعُ سِرَّهُمۡ
وَنَجۡوٰٮهُمۡ ؕ بَلٰى وَرُسُلُنَا لَدَيۡهِمۡ يَكۡتُبُوۡنَ ۝ قُلۡ اِنۡ
كَانَ لِلرَّحۡمٰنِ وَلَدٌ ۖ فَاَنَا اَوَّلُ الۡعٰبِدِيۡنَ ۝ سُبۡحٰنَ
رَبِّ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ رَبِّ الۡعَرۡشِ عَمَّا يَصِفُوۡنَ ۝

## 65-89 వాక్యాల అనువాదం:

65 కాని అతను చేసిన స్పష్టమైన ఈ బోధ తరువాత కూడా వర్గాలు విభేదాలకే లోనయ్యాయి, కనుక దుర్మార్గానికి ఒడిగట్టిన వారు వ్యధాభరితమైన ఒకదినాన పడే శిక్ష వల్ల సర్వనాశనం అవుతారు. 66 ఇప్పుడు వారు కేవలం తమకు తెలియకుండానే తమపైకి అకస్మాత్తుగా ప్రళయం వచ్చిపడాలని నిరీక్షిస్తున్నారా? 67 ఆ దినం వచ్చినప్పుడు- స్నేహితులందరూ భయభక్తులు కలవారు తప్ప ఒకరికొకరు శత్రువులై పోతారు. 68 ఆ రోజున మా వాక్యాలనూ విశ్వసించి, మా ఆజ్ఞలకు బద్ధులై జీవితం గడిపిన వారితో ఇలా అనబడుతుంది: 69 "నా దాసులారా! 70 ఈనాడు మీకు ఏ భయమూ లేదు, మీకు ఏ దుఃఖమూ కలుగదు. 71 మీరూ, మీ భార్యలూ స్వర్గంలో ప్రవేశించండి, మిమ్మల్ని ఆనందింపజేయటం జరుగుతుంది." వారి మధ్య బంగారు పళ్లాలూ, గిన్నెలూ త్రిప్పబడతాయి. మనస్సు ఇష్టపడే, కళ్లకు ఇంపుగా ఉండే ప్రతి వస్తువూ అక్కడ ఉంటుంది. వారితో ఇలా అనబడుతుంది: 'ఇక మీరు ఇక్కడ శాశ్వతంగా ఉంటారు. 72 మీరు ప్రపంచంలో చేసిన కర్మలు కారణంగా మీరు ఈ స్వర్గానికి వారసులయ్యారు. 73 మీకు ఇక్కడ పండ్లూ ఫలాలూ పుష్కలంగా లభిస్తాయి, వాటిని మీరు తింటారు." 74 ఇక అపరాధులు, వారు నరక శిక్షను శాశ్వతంగా అనుభవిస్తూ ఉంటారు. 75 వారి శిక్ష తగ్గటం అనేది ఎన్నటికీ జరగదు; వారు అందులో హతాశులైపడి ఉంటారు. 76 మేము వారికి అన్యాయం చేయలేదు; వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు. 77 వారు, "ఓ మాలిక్! నీ ప్రభువు మమ్మల్ని అంతం చేస్తే బాగుంటుంది" అని వేడుకుంటారు. దానికి అతడు, "మీరు ఇలాగే పడి ఉంటారు" అని అంటాడు. 78 మేము మీ దగ్గరకు సత్యాన్ని తీసుకుని వచ్చాము. కాని మీలో చాలామందికీ సత్యం అంటేనే గిట్టేది కాదు" అని సమాధానం చెబుతాడు. 79 వారు ఏదైనా చర్యను తీసుకోవటానికి నిర్ణయించుకున్నారా? అలా అయితే మేము కూడా ఒక నిర్ణయం తీసుకుంటాము. 80 మేము వారి రహస్య విషయాలనూ, వారి గుసగుసలనూ వినటం లేదని వారు అనుకుంటున్నారా? మేము అన్నీ వింటూనే ఉన్నాము. అంతేకాదు మా దూతలు వారి వద్దనే ఉండి వ్రాస్తున్నారు. 81 వారితో ఇలా అను, "ఒకవేళ నిజంగానే కరుణామయునికి సంతానం ఉంటే, అందరికంటే ముందు నేనే వారిని ఆరాధించి ఉండేవాణ్ణి." 82 భూమ్యాకాశాల పాలకుడూ, సింహాసన ప్రభువూ అయిన ఆయన, వారు ఆపాదించే సకల విషయాలకు అతీతుడు, పరి

షుద్ధుడునూ. 83 సరే, మంచిది, వారిని తమ అసత్యపు ఆలోచనలలో మునిగి ఉండనీ, తమ ఆటలలో నిమగ్నులై ఉండనీ. చివరకు వారు, తమను ఏ దినం గురించి భయ పెట్టటం జరుగుతుందో, ఆ దినాన్ని చూస్తారు. 84 ఆకాశం లోనూ, భూమిలోనూ దేవుడు ఆయన ఒక్కడే. ఆయనే వివేకవంతుడు, జ్ఞానసంపన్నుడు; 85 భూమ్యాకాశాల మీదా, వాటి మధ్యనున్న ప్రతివస్తువు మీదా అధికారం గల ఆయన ఎంతో ఉన్నతుడు. ప్రళయ గడియను గురించి తెలిసినవాడు కూడ ఆయనే. ఆయనవైపునకే మీరంతా మరలింపబడ నున్నారు. 86 ఆయనను త్రోసిరాజని వారు వేడుకునే దేవుళ్లకు సిఫారసు చేసే అధికారం ఏమాత్రమూ లేదు, ఎవరైనా జ్ఞానం ఆధారంగా ఇది సత్యమని, సాక్ష్యం పలికితే తప్ప. 87 నీవు, "మిమ్మల్ని ఎవరు పుట్టించారు" అని వారిని అడిగితే, స్వయంగా వారే 'అల్లాహ్' అని అంటారు. అయితే వారు ఎలా మోసపోతున్నారు? 88 ప్రవక్త యొక్క ఈ సూక్తి సాక్షిగా! "ప్రభూ! ఈ ప్రజలు విశ్వసించేవారుకారు." 89 మంచిది, ప్రవక్తా! వారిని మన్నించు. 'మీకు సలామ్' అని వారితో అను. త్వరలోనే వారికి తెలిసిపోతుందిలే.

فَذَرْهُمْ يَخُوضُوا وَيَلْعَبُوا حَتّٰى يُلٰقُوا يَوْمَهُمُ
الَّذِي يُوعَدُونَ ۝ وَهُوَ الَّذِي فِي السَّمَآءِ اِلٰهٌ
وَّفِي الْاَرْضِ اِلٰهٌ ۚ وَهُوَ الْحَكِيمُ الْعَلِيمُ ۝ وَتَبٰرَكَ
الَّذِي لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ۚ
وَعِنْدَهٗ عِلْمُ السَّاعَةِ ۚ وَاِلَيْهِ تُرْجَعُونَ ۝ وَلَا
يَمْلِكُ الَّذِينَ يَدْعُونَ مِنْ دُونِهِ الشَّفَاعَةَ اِلَّا
مَنْ شَهِدَ بِالْحَقِّ وَهُمْ يَعْلَمُونَ ۝ وَلَئِنْ سَاَلْتَهُمْ
مَّنْ خَلَقَهُمْ لَيَقُولُنَّ اللّٰهُ فَاَنّٰى يُؤْفَكُونَ ۝ وَقِيلِهٖ
يٰرَبِّ اِنَّ هٰۤؤُلَآءِ قَوْمٌ لَّا يُؤْمِنُونَ ۝ فَاصْفَحْ عَنْهُمْ
وَقُلْ سَلٰمٌ ۚ فَسَوْفَ يَعْلَمُونَ ۝

వాక్యాల సంబంధం

ఈ వాక్యాల్లో విశ్వాసుల మంచి పర్యవసానం గురించి అవిశ్వాసుల చెడు పర్యవసానం గురించి ప్రస్తావించ బడింది. పరలోక అసత్య నమ్మకంతోనే అవిశ్వాసులు ఏకదైవారాధనను తిరస్కరిస్తున్నారు. తీర్పుదినం నాడు అధికారం కేవలం అల్లాహ్ చేతుల్లోనే ఉంటుంది. అల్లాహ్ సంతృప్తి చెందిన వారికి సాఫల్యం, సంతృప్తి చెందని వారికి అసఫలత దక్కుతుంది. అల్లాహ్ (త) అవిశ్వాసులందరినీ నరకంలో పడవేస్తాడు. వారిని రక్షించడానికి మహానుభావులుగాని, దైవదూతలుగానీ, విగ్రహాలు గానీ రారు. ఎందుకంటే సిఫారసు చేయటం, చేయబడటం, స్వీకరించటం అంతా అల్లాహ్ చేతుల్లోనే ఉంది. అవిశ్వాసిని రక్షించే శక్తి ఎవరిలోనూ లేదు. అవిశ్వాసులు ప్రవక్తలను, మహాపురుషులను, దైవదూతలను అల్లాహ్ కంటే శక్తివంతులుగా భావించి, వీరు ఏది తలచుకుంటే అది చేయగలరని భావించి, అల్లాహ్ బలహీనుడని, నిస్సహాయుడని భావించి వీరిని ఆరాధిస్తున్నారు. అయితే వాస్తవం అలా లేదు. అల్లాహ్ సర్వశక్తిమంతుడు. అల్లాహ్ తప్ప మిగతా వారందరూ సృష్టితాలు, బలహీనులు, నిస్సహాయులు. ఇలాంటి పరిస్థితిలో వారు వీరి కోసం సిఫారసు ఎలా చేయగలరు?

**65-89 వాక్యాల వ్యాఖ్యానం:**

65 అంటే యూదులు మరియు క్రైస్తవులు. యూదులు ఈసా (అ)లో లోపాలను వెదికారు. ఇంకా అతన్ని అధర్మ (వ్యభిచార) సంతానంగా పరిగణించారు. అయితే క్రైస్తవులు ఈసా (అ)ను ఆరాధ్యునిగా భావించారు. క్రైస్తవుల్లో అనేక వర్గాలు ఉన్నాయి. వీరిలో చాలా పెద్ద అభిప్రాయభేదాలు ఉన్నాయి. వీరి మధ్య ఒకరు అల్లాహ్ కుమారుడని, మరొకరు ముగ్గురిలో ఒకరని, మరొకరు ముస్లిముల్లా దైవదాసులని, దైవప్రవక్తలని భావిస్తారు. (అహ్సనుల్ బయాన్)

67 అవిశ్వాసుల పరస్పర స్నేహసంబంధాలు అవిశ్వాసంపైనే ఆధారపడి ఉంటాయి. ఈ అవిశ్వాసమే

వారి శిక్షకు కారణమౌతుంది. అయితే తీర్పుదినం నాడు ఒకర్ని ఇంకొకరు ఆరోపించుకుంటారు. పరస్పరం శత్రువులుగా మారుతారు. కాని విశ్వాసుల స్నేహసంబంధాలు విశ్వాసం, దైవప్రీతి పైనే ఆధారపడి ఉన్నాయి. ఈ ధార్మిక విశ్వాసమే వారికి లాభం చేకూరుస్తుంది. వీరి సంబంధాలు, బంధుత్వాలు ఉభయలోకాల్లోనూ నిలకడగా ఉంటాయి. (అహ్సనుల్ బయాన్)

71 స్వర్గవాసుల కోసం బంగారు కంచాలలో రుచికరమైన పదార్థాల్ని అందించటం జరుగుతుంది. అనేక రకాల రుచికరమైన పానీయాలు అందించటం జరుగుతుంది. హుజైఫ (ర) ఉల్లేఖన ప్రకారం ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. "మీరు పట్టును, బంగారాన్ని వెండిని ఉపయోగించకండి. ఇవి ఇహలోకంలో అవిశ్వాసుల కొరకు ఉన్నాయి. పరలోకంలో మీ కోసం స్వర్గంలో ఉన్నాయి." (బుఖారీ, ముస్లిం)

స్వర్గంలో కోరినవన్నీ లభిస్తాయి. వీటివల్ల కళ్ళకు చల్లదనం, మనశ్శాంతి లభిస్తుంది. ఇక్కడ చావురాదు, ఇక్కడి అనుగ్రహాలు నశించవు. స్వర్గవాసులు చేసిన సత్కార్యాలకు బదులుగా ఈ స్వర్గం లభిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

74 అవిధేయులు నరకంలోనే శాశ్వతంగా శిక్షను అనుభవిస్తూ ఉంటారు. ఒక్క సెకెనుకైనా శిక్ష తొలగించ బడదు. వారు అన్నిటి నుండీ నిరాశ చెంది ఉంటారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

78 అల్లాహ్ లేదా దైవదూతలు, నరకవాసులు లేదా నాయకులు. సత్యం అంటే దైవప్రవక్తల ద్వారా అందిన ధర్మసందేశం. చివరి హక్కు ఖుర్ఆన్ మరియు ఇస్లామ్ ధర్మం. (అహ్సనుల్ బయాన్)

81 ఎందుకంటే నేను అల్లాహ్ విధేయుడిని, ఆజ్ఞాపాలన చేసేవాడ్ని. ఒకవేళ అల్లాహ్‌కు సంతానమే ఉంటే అందరికంటే ముందు నేను ఆరాధిస్తాను. అంటే అవిశ్వాసుల భావనను, నమ్మకాలను రద్దుచేయడం, ఖండించటం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

84 విశ్వంలో ఉన్న ప్రతి వస్తువూ, ఆయన్నే ఆరాధిస్తున్నది. ఆయన ముందే సాష్టాంగ ప్రమాణం చేస్తున్నది. ఎందుకంటే అల్లాహ్ మహా వివేకవంతుడు, సంపూర్ణ జ్ఞానం గలవాడూను. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

86 దైవదూతలు ఇంకా ఇతర విగ్రహాలు తీర్పుదినం నాడు సిఫారసు చేస్తారని అవిశ్వాస అరబ్బులు నమ్మేవారు. అందువల్లే వారిని ఆరాధించేవారు. ఈ వాక్యంలో వారి మూఢనమ్మకాలను, మూఢవిశ్వాసాలను ఖండించటం జరిగింది. వారికి సిఫారసు చేసే రవ్వంత శక్తి కూడా లేదని తెల్పిచెప్పటం జరిగింది. ఏకదైవారాధకులకే సిఫారసు చేసే, చేయబడే అనుమతి లభిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

89 అంటే అవిశ్వాసులను మన్నిస్తూ ఉండండి. వారి దుష్ప్రవర్తనకు సమాధానం ఇవ్వకండి. వారిపట్ల మంచిగా ప్రవర్తించండి. వారి క్షేమం కొరకు ప్రార్థించండి. త్వరలోనే వారికి వారి శిక్షకు గురిచేయడం జరుగు తుంది. ఈ వాక్యంలో వారిని హెచ్చరించటం జరిగింది. చివరికి వారిపై తొలిగించబడని శిక్ష అవతరించింది. బద్ర్ యుద్ధంలో పెద్దపెద్ద నాయకులు క్రిందపడ్డారు. ధర్మ సంరక్షించబడింది. ప్రజలు తంతోపతండాలుగా ఇస్లాం స్వీకరించసాగారు. తూర్పు పడమరల వరకు ఇస్లాం వ్యాపించింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

# సూరహ్ దుఖాన్ పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. ఇందులో 59 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి. మక్కా అవిశ్వాసులను బోధించటానికి, హెచ్చరించటానికి ఈ సూరా అధ్యాయాల రూపంలో ప్రవక్త (స)పై అవతరించ బడింది. మీరు ఖుర్ఆన్‌ను ముహమ్మద్ (స) రచనగా భావించడం మహా అపరాధం అని హెచ్చరించడం జరిగింది. ఇది ఏ మానవుని రచన కాదని, ఇది అల్లాహ్ గ్రంథం అనటానికి దానికదే సాక్ష్యం. దాన్ని గుర్తించడంలో

కూడా మీరు పొరపాటు పడుతున్నారు. ఇది శుభాలు గల గ్రంథం. మీరు దైవప్రవక్తను, గ్రంథాన్ని ఓడించాలని ప్రయత్నిస్తున్నారు.

ఏ అల్లాహ్‌ను మీరు భూమ్యాకాశాలకు పాలకుడని నమ్ముతున్నారో ఆ అల్లాహ్ అవతరించిన దైవగ్రంథం ఇది. జీవన్మరణాలు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. మిమ్మల్ని అన్ని విధాలుగా సంరక్షించడానికే అల్లాహ్ మీ వద్దకు తన గ్రంథాన్ని పంపాడు. అదే విధంగా ప్రవక్త (స) కాలంలో ఏర్పడిన కరవు గురించి ప్రస్తావించబడింది. ఉదాహరణగా ఫిర్‌ఔన్, వాడి ప్రజల గురించి పేర్కొనడం జరిగింది. ఆ తరువాత తీర్పు దినాన్ని గురించి ప్రస్తావించబడింది. ఎందుకంటే వీరు ఏ విధంగానూ నమ్మటానికి సిద్ధం కాలేరు. ఆ తరువాత అల్లాహ్ న్యాయస్థానం గురించి తెలుపబడింది. అక్కడ ఎవరికీ ఎటువంటి అన్యాయమూ జరుగదు.

---

**1-29 వాక్యాల అనువాదం:**

1 హా.మీమ్. 2 స్పష్టమైన ఈ గ్రంథం సాక్షిగా! 3 మేము దానిని ఎంతో మేలైన, అత్యంత శుభవంతమైన రాత్రివేళ అవతరింపజేశాము. ఎందుకంటే మేము ప్రజలను హెచ్చరించదలచాము. 4 ఈ రాత్రే ప్రతి విషయానికీ సంబంధించిన వివేకవంతమైన నిర్ణయం 5 మా ఆజ్ఞానుసారం జారీ అవుతుంది. మేము ఒక ప్రవక్తను 6 నీ ప్రభువు కారుణ్యంగా పంపాలనుకున్నాము. నిశ్చయంగా ఆయన మాత్రమే అన్నీ వినేవాడు, అన్నీ తెలిసినవాడు, 7 ఆకాశాలకూ భూమికీ ప్రభువు, భూమ్యాకాశాల మధ్య ఉన్న ప్రతి వస్తువునకూ ప్రభువు - మీరు నిజంగా విశ్వాసులే అయితే ఈ విషయాన్ని గ్రహించండి. 8 ఆయన తప్ప ఆరాధ్య దైవం ఎవ్వడూ లేడు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు, ఆయనే మరణాన్నీ ఇస్తాడు. ఆయనే మీ ప్రభువు, గతించిన మీ పూర్వీకుల ప్రభువు. 9 కాని వాస్తవంగా వారికి నమ్మకం లేదు. అయితే వారు అనుమానంతో ఆడుకుంటున్నారు. 10 సరే, స్పష్టమైన పొగను ఆకాశం తీసుకుని వచ్చే దినం కొరకు వేచివుండండి. 11 అది ప్రజలను కమ్ముకుంటుంది. ఇదే, వ్యథాభరితమైన శిక్ష. 12 అప్పుడు వారు ఇలా అంటారు; "ఓ ప్రభూ! ఈ శిక్షను మాపై నుండి తొలగించు. మేము విశ్వసిస్తున్నాము." 13 వారి అశ్రద్ధ ఎలా దూరం అవుతుంది? వారి వద్దకు సాక్షాత్తుగా ఒక ప్రవక్త వచ్చినప్పటికీ. 14 వారు అతని పట్ల శ్రద్ధ చూపలేదు సరికదా పైగా, 'ఇతను ఒక పిచ్చివాడు, ఇతరుల నుండి నేర్చుకున్నాడు' అని అన్నారు. 15 ఇలా ఉంది వారి పరిస్థితి. మేము శిక్షను కొంచెం తొలగిస్తే, మీరు పూర్వం చేస్తూ ఉన్న దానినే మళ్లీ చేస్తారు. 16 మేము గట్టిదెబ్బ కొట్టే ఆ రోజు, మేము మీకు ప్రతీకారం చేసేరోజు

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

حٰمٓ ۞ وَالْكِتٰبِ الْمُبِيْنِ ۞ اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةٍ
مُّبٰرَكَةٍ اِنَّا كُنَّا مُنْذِرِيْنَ ۞ فِيْهَا يُفْرَقُ
كُلُّ اَمْرٍ حَكِيْمٍ ۞ اَمْرًا مِّنْ عِنْدِنَا ۭ اِنَّا كُنَّا
مُرْسِلِيْنَ ۞ رَحْمَةً مِّنْ رَّبِّكَ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ
الْعَلِيْمُ ۞ رَبِّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ۘ
اِنْ كُنْتُمْ مُّوْقِنِيْنَ ۞ لَآ اِلٰهَ اِلَّا هُوَ يُحْيٖ وَيُمِيْتُ ۭ
رَبُّكُمْ وَرَبُّ اٰبَاۗىِٕكُمُ الْاَوَّلِيْنَ ۞ بَلْ هُمْ
فِيْ شَكٍّ يَّلْعَبُوْنَ ۞ فَارْتَقِبْ يَوْمَ تَاْتِي السَّمَاۗءُ
بِدُخَانٍ مُّبِيْنٍ ۞ يَّغْشَى النَّاسَ ۭ هٰذَا عَذَابٌ
اَلِيْمٌ ۞ رَبَّنَا اكْشِفْ عَنَّا الْعَذَابَ اِنَّا مُؤْمِنُوْنَ ۞
اَنّٰى لَهُمُ الذِّكْرٰى وَقَدْ جَاۗءَهُمْ رَسُوْلٌ مُّبِيْنٌ ۞
ثُمَّ تَوَلَّوْا عَنْهُ وَقَالُوْا مُعَلَّمٌ مَّجْنُوْنٌ ۞ اِنَّا
كَاشِفُوا الْعَذَابِ قَلِيْلًا اِنَّكُمْ عَاۗىِٕدُوْنَ ۞
يَوْمَ نَبْطِشُ الْبَطْشَةَ الْكُبْرٰى ۚ اِنَّا مُنْتَقِمُوْنَ ۞

وَلَقَدْ فَتَنَّا قَبْلَهُمْ قَوْمَ فِرْعَوْنَ وَجَآءَهُمْ رَسُولٌ
كَرِيمٌ ﴿١٧﴾ أَنْ أَدُّوٓا إِلَىَّ عِبَادَ ٱللَّهِ ۖ إِنِّى لَكُمْ
رَسُولٌ أَمِينٌ ﴿١٨﴾ وَأَن لَّا تَعْلُوا عَلَى ٱللَّهِ ۖ إِنِّىٓ
ءَاتِيكُم بِسُلْطَٰنٍ مُّبِينٍ ﴿١٩﴾ وَإِنِّى عُذْتُ بِرَبِّى
وَرَبِّكُمْ أَن تَرْجُمُونِ ﴿٢٠﴾ وَإِن لَّمْ تُؤْمِنُوا لِى
فَٱعْتَزِلُونِ ﴿٢١﴾ فَدَعَا رَبَّهُۥٓ أَنَّ هَٰٓؤُلَآءِ قَوْمٌ
مُّجْرِمُونَ ﴿٢٢﴾ فَأَسْرِ بِعِبَادِى لَيْلًا إِنَّكُم مُّتَّبَعُونَ ﴿٢٣﴾
وَٱتْرُكِ ٱلْبَحْرَ رَهْوًا ۖ إِنَّهُمْ جُندٌ مُّغْرَقُونَ ﴿٢٤﴾
كَمْ تَرَكُوا مِن جَنَّٰتٍ وَعُيُونٍ ﴿٢٥﴾ وَزُرُوعٍ وَ
مَقَامٍ كَرِيمٍ ﴿٢٦﴾ وَنَعْمَةٍ كَانُوا فِيهَا فَٰكِهِينَ ﴿٢٧﴾
كَذَٰلِكَ ۖ وَأَوْرَثْنَٰهَا قَوْمًا ءَاخَرِينَ ﴿٢٨﴾ فَمَا
بَكَتْ عَلَيْهِمُ ٱلسَّمَآءُ وَٱلْأَرْضُ وَمَا كَانُوا
مُنظَرِينَ ﴿٢٩﴾ وَلَقَدْ نَجَّيْنَا بَنِىٓ إِسْرَٰٓءِيلَ مِنَ

అవుతుంది. 17 మేము వారికి పూర్వం, ఫిర్ఔన్ జాతి వారిని ఇటువంటి పరీక్షకే గురిచేశాము. వారి వద్దకు ఎంతో మర్యాదస్తుడైన ఒక ప్రవక్తవచ్చాడు. 18 అతను ఇలా అన్నాడు, "అల్లాహ్ సేవకులను నాకు అప్పగించండి. నేను మీ కొరకు వచ్చిన ఒక నమ్మకస్తుడైన ప్రవక్తను. 19 అల్లాహ్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయకండి. నేను మీ ముందు నా నియామకానికి సంబంధించిన స్పష్టమైన ప్రమాణాన్ని ఉంచుతున్నాను. 20 మీరు నా మీద దాడి చేయకుండా నేను మన ప్రభువు యొక్క శరణుపొందాను. 21 ఒకవేళ మీరు నామాట నమ్మకపోతే సరే, నాజోలికి మట్టుకు రాకండి." 22 చివరకు అతను, "ఈ ప్రజలు అపరాధులు" అని తనప్రభువుతో చెప్పుకున్నాడు. 23 ఇలా జవాబుఇవ్వ బడింది: "మంచిది. రాత్రికిరాత్రే నా సేవకులను తీసుకుని బయలుదేరు. మిమ్మల్ని వెంటాడటం జరుగుతుంది. 24 సముద్రాన్ని అది ఉన్న స్థితిలోనే విడిచిపెట్టు. అప్పుడు ఈ సైన్యం అంతా మునిగిపోతుంది." 25 వారు ఎన్ని తోటలను, ఎన్ని నీటిచలమలను, 26 ఎన్ని పొలాలను, ఎన్ని అందమైన భవనాలను వదలివెళ్ళారు! 27 వారు అనుభవిస్తూ ఉన్న విలాసవస్తువులు ఎన్నో వారివెనుకనే ఉండిపోయాయి! 28 ఇలా జరిగింది వారి ముగింపు. మేము ఇతరులను ఈ వస్తువులకు వారసులుగా చేశాము. 29 తరువాత వారి కొరకు ఆకాశమూ విలపించలేదు, భూమీ పెడబొబ్బలు పెట్టలేదు.

---

**వాక్యాల సంబంధం:**

ఈ వాక్యాల్లో ఖుర్ఆన్ గొప్పతనాన్ని ప్రకటించడం జరిగింది. ఈ గ్రంథం ఒక శుభరాత్రిలో అవతరించబడింది. ఈ రాత్రిలో అందరి జాతకాల నిర్ణయం జరుగుతుంది. ఇది సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ గ్రంథం. ఏమరుపాటుకు గురైన వారిని హెచ్చరించటం, నిద్రపోతున్నవారికి మేల్కొలపటం వారిని పరలోకానికి సిద్ధం కమ్మని హితబోధ చేయటమే దీని ఉద్దేశ్యం. అవిశ్వాసులు శిక్షను చూపించమని ఎగతాళి చేసేవారు. శిక్షను చూసి విశ్వసించడంలో లాభం లేదు. శిక్షను చూడక ముందు విశ్వసిస్తేనే లాభం ఉంది అని సంస్కరించడం జరిగింది.

**1-29 వాక్యాల వ్యాఖ్యానం:**

3 అంటే మేము ఈ దివ్యమైన ఖుర్ఆన్ గ్రంథాన్ని శుభాల రాత్రి అయిన షబెఖదర్‌లో అవతరింపజేశాము. (అల్‌ఖదర్-97/1). అదే విధంగా మరోచోట మేము ఖుర్ఆన్‌ను అవతరింపజేసిన నెల రమజాన్ నెల (అల్‌బఖర-2/85). ప్రామాణిక హదీసుల ద్వారా షబెఖదర్ రమజాన్ మాసంలో చివరి దశకంలో వస్తుంది అని ధృవీకరించడం జరిగింది. ఆ తరువాత మేము ప్రజలను మంచీచెడుల ద్వారా, కష్టనష్టాల ద్వారా పరీక్షించడం జరుగుతుంది. ప్రజలు తప్పకుండా ధార్మిక జ్ఞానాన్ని అభ్యసించాలి అని బోధించబడింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

4 ఈ రాత్రిలో చాలా ముఖ్యమైన తీర్పులు, నిర్ణయాలు తీసుకోబడతాయి. అంటే దివ్యగ్రంథం నుండి దైవదూతలకు ఆదేశించడం జరుగుతుంది. ప్రజల జీవిత ఘట్టాలు అంటే ఆయుష్షు, ఆహారం, చావు మొదలైన వాటిని గురించి నిర్ణయాలు జరుగుతాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

10 అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఉల్లేఖన ప్రకారం: "ప్రవక్త (స)కు వ్యతిరేకంగా ఖురైష్ ప్రజల శతృత్వం అవధులు దాటిపోయింది. అప్పుడు ప్రవక్త (స), "ఓ అల్లాహ్ యూసుఫ్ జాతిని ఏడు సంవత్సరాలు కరవుకు గురిచేసి శిక్షించినట్లు వీరిని కూడా శిక్షించి నాకు సహాయం చేయి" అని ప్రార్థించారు. (బుఖారీ, ముస్లిం, అహ్మద్, తిర్మిజీ, నసాయి)

అల్లాహ్ (త) వారిపై ఎటువంటి కరవు అవతరింపజేశాడంటే చివరికి వారు దుమ్ములు, చర్మాలు, శవాలు, జంతువులను కూడా తినటానికి సిద్ధమయ్యారు. ఆకలి స్థితిలో ఆకాశం వైపు చూస్తే వారికి పొగలా కనిపించేది. ఈ కరవు తాండవాన్ని భరించలేక ఖురైష్ నాయకులలో ఒకడైన అబూ సుఫియాన్ ప్రవక్త (స)కు ఇలా విన్నవించుకున్నాడు. "ఓ ముహమ్మద్! మీరు విధేయత గురించి రక్తసంబంధాలను గురించి బోధిస్తారు. మీ జాతి వారు ఆకలిచావులు చస్తున్నారు. దయచేసి ఈ కరవునుండి కాపాడమని ప్రార్థించండి" ప్రవక్త (స) అల్లాహ్ను ప్రార్థించారు. అయితే కరవు కాటకాలు, ఆకలి చావులు తొలగిపోయిన వెంటనే వారి అహంకారం, ధిక్కారం, శతృత్వం మరీ అధికం అయ్యాయి. అప్పుడు బద్ర్ మైదానంలో అల్లాహ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

16 అంటే బద్ర్ యుద్ధం. ఇందులో 70 మంది అవిశ్వాసులు హతమార్చబడ్డారు. 70 మంది పట్టుబడ్డారు. అంతేకాదు తీర్పుదినం నాడు కూడా వారిని ఇంతకంటే కఠినంగా శిక్షించడం జరుగుతుంది. ఇమామ్ షౌకానీ ప్రకారం ఈ వాక్యం కేవలం బద్ర్ యుద్ధానికే వర్తిస్తుంది. (అహ్సనుల్ బయాన్)

17,18 పరీక్షించడం అంటే మేము వారికి ఇహలోక సుఖాల్ని, అనుగ్రహాల్ని ప్రసాదించి వారి వైపుకు మా ప్రవక్తను పంపాము. కాని వారు మా పట్ల కృతజ్ఞతగా వ్యవహరించలేదు. మా ప్రవక్తను విశ్వసించనూలేదు. ఇబాదుల్లాహ్ అంటే మూసా (అ), అతని జాతి ప్రజలు. ఫిర్ఔన్ వీరిని బానిసత్వానికి గురిచేశాడు. మూసా (అ) తన జాతివారికి స్వాతంత్ర్యం ప్రసాదించమని పట్టుపట్టారు. (అహ్సనుల్ బయాన్)

21 ఒకవేళ నన్ను విశ్వసించకపోతే విశ్వసించకండి. కాని నాకు దౌర్జన్యానికి, హింసకు, హత్యకు గురిచేయకండి. (అహ్సనుల్ బయాన్)

25-29 నశించిన ఫిర్ఔన్, వాడి ప్రజలు ఎన్నో తోటలు, పొలాలు, అందమైన భవనాలు విడిచి వెళ్ళారు. అల్లాహ్ (త) వారిని ఇహలోక సుఖాలకు దూరం చేశాడు. ఇతరులను వాటికి యజమానులుగా చేశాడు. వారిపై ఆకాశం ఏడ్వలేదు. భూమి పెడబొబ్బలు పెట్టలేదు. వారిపట్ల కన్నీళ్ళు కార్చేవారెవరూ లేకపోయారు. హసన్ బస్రీ ప్రకారం వారి వినాశనం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

---

**30-59 వాక్యాల అనువాదం:**

الْعَذَابِ الْمُهِينِ ﴿٣٠﴾ مِنْ فِرْعَوْنَ ۚ إِنَّهُ كَانَ
عَالِيًا مِّنَ الْمُسْرِفِينَ ﴿٣١﴾ وَلَقَدِ اخْتَرْنَاهُمْ عَلَىٰ
عِلْمٍ عَلَى الْعَالَمِينَ ﴿٣٢﴾ وَآتَيْنَاهُم مِّنَ الْآيَاتِ مَا
فِيهِ بَلَاءٌ مُّبِينٌ ﴿٣٣﴾

30 వారికి కొద్దిపాటి వ్యవధి కూడా ఇవ్వబడలేదు. ఈ విధంగా మేము ఇస్రాయీల్ సంతతి వారికి అత్యంత అవమానకరమైన శిక్షనుండి, ఫిర్ఔన్ నుండి విమోచనం కలిగించాము. 31 అతడు హద్దులు మీరిన వారిలో నిజంగానే అగ్రశ్రేణికి చెందినవాడు. 32 వారి పరిస్థితిని ఎరిగిఉండి కూడా వారికి ప్రపంచంలోని ఇతరజాతులపై ప్రాధాన్యం ఇచ్చాము. 33 వారి కొరకు స్పష్టమైన పరీక్షగా

సూచనలను వారికి చూపించాము. 34 వారు ఇలా
అంటారు. 35 "మాకు మా మొదటి మరణమే తప్ప
తరువాత మరింకేమీలేదు. దాని తరువాత మేము
లేపబడేవారము కానేకాము. 36 నీవు నిజమే పలుకుతున్న
ట్లయితే, మా తాతముత్తాతలను లేపి తీసుకురా."37
వారుమేలైనవారా లేక తుబ్బాజాతి వారా, దానికి ముందు
వారా? వారు అపరాధులై పోయిన కారణంగానే మేము
వారిని నాశనం చేశాము. 38 ఈ ఆకాశాన్నీ, ఈ భూమినీ,
వాటి మధ్య ఉన్న వస్తువులనూ మేము కాలక్షేపం కోసం
సృష్టించలేదుసుమా. 39 వాటిని మేము సత్యంతోనే
సృష్టించాము. కాని వారిలో అనేకులు ఎరుగరు. 40
వారందరూ లేపబడటానికి నిర్ణయించబడిన సమయం
తీర్పుదినమే. 41 ఆనాడు దగ్గర బంధువు అయినాసరే తన
దగ్గర బంధువుకి కూడా ఎంతమాత్రం ఉపయోగపడడు;
ఎవరి నుండీ వారికి ఏ సహాయమూ లభించదు; 42
అల్లాహ్‌యే ఎవరి మీదనయినా కరుణ చూపితేతప్ప.
ఆయన శక్తిమంతుడు, కరుణామయుడూను. 43 జఖ్కూమ్
వృక్షం 44 పాపాత్ములకు ఆహారం అవుతుంది. 45 అది
నూనె మడ్డిలాగా ఉంటుంది. 46 సలసల కాగే నీరు
మాదిరిగా అది కడుపులో మసలుతూ ఉంటుంది. 47
అతనిని పట్టుకోండి, నరకం మధ్యకు ఈడ్చుకుంటూ
తీసుకువెళ్ళండి, 48 వాడి తల మీద సలసలకాగే నీటి శిక్షను
పొర్లించండి. 49 నీవు గొప్ప బలవంతుడవూ, గౌరవ
నీయుడవూ అయిన మనిషివి. 50 మీరు ఏ విషయం
రాకను గురించి సందేహించేవారో, ఆ విషయం ఇదే. 51
దైవభీతి గలవారు సురక్షితమైన ప్రదేశంలో ఉంటారు. 52
ఉద్యానవనాలలో, సెలయేళ్లలో, 53 సన్నని పట్టు వస్త్రాలూ,
జరీ పట్టు వస్త్రాలూ ధరించి, ఒకరినొకరు ఎదురుగా
కూర్చుండి ఉంటారు. 54 ఇలా ఉంటుంది వారి దర్పం.
పసిమిరంగుమేనులూ, అందమైన విశాలమైన కళ్ళుగల
స్త్రీలను వారికి ఇచ్చి వివాహం చేస్తాము. 55 అక్కడ వారు
రుచికరమైన అన్ని రకాల పదార్థాలనూ నిస్సంకోచంగా
అడుగుతారు. 56 అక్కడ వారు మరణాన్ని ఎన్నటికీ రుచి

إِنَّ هَٰؤُلَاءِ لَيَقُولُونَ ﴿٣٤﴾
إِنْ هِيَ إِلَّا مَوْتَتُنَا الْأُولَىٰ وَمَا نَحْنُ بِمُنشَرِينَ ﴿٣٥﴾
فَأْتُوا بِآبَائِنَا إِن كُنتُمْ صَادِقِينَ ﴿٣٦﴾
أَهُمْ خَيْرٌ أَمْ قَوْمُ تُبَّعٍ وَالَّذِينَ مِن قَبْلِهِمْ
أَهْلَكْنَاهُمْ إِنَّهُمْ كَانُوا مُجْرِمِينَ ﴿٣٧﴾ وَمَا
خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا لَاعِبِينَ ﴿٣٨﴾
مَا خَلَقْنَاهُمَا إِلَّا بِالْحَقِّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا
يَعْلَمُونَ ﴿٣٩﴾ إِنَّ يَوْمَ الْفَصْلِ مِيقَاتُهُمْ أَجْمَعِينَ ﴿٤٠﴾
يَوْمَ لَا يُغْنِي مَوْلًى عَن مَّوْلًى شَيْئًا وَلَا هُمْ
يُنصَرُونَ ﴿٤١﴾ إِلَّا مَن رَّحِمَ اللَّهُ ۚ إِنَّهُ هُوَ
الْعَزِيزُ الرَّحِيمُ ﴿٤٢﴾ إِنَّ شَجَرَتَ الزَّقُّومِ ﴿٤٣﴾ طَعَامُ
الْأَثِيمِ ﴿٤٤﴾ كَالْمُهْلِ يَغْلِي فِي الْبُطُونِ ﴿٤٥﴾ كَغَلْيِ
الْحَمِيمِ ﴿٤٦﴾ خُذُوهُ فَاعْتِلُوهُ إِلَىٰ سَوَاءِ الْجَحِيمِ ﴿٤٧﴾
ثُمَّ صُبُّوا فَوْقَ رَأْسِهِ مِنْ عَذَابِ الْحَمِيمِ ﴿٤٨﴾
ذُقْ إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْكَرِيمُ ﴿٤٩﴾ إِنَّ
هَٰذَا مَا كُنتُم بِهِ تَمْتَرُونَ ﴿٥٠﴾ إِنَّ الْمُتَّقِينَ
فِي مَقَامٍ أَمِينٍ ﴿٥١﴾ فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿٥٢﴾
يَلْبَسُونَ مِن سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُّتَقَابِلِينَ ﴿٥٣﴾
كَذَٰلِكَ وَزَوَّجْنَاهُم بِحُورٍ عِينٍ ﴿٥٤﴾ يَدْعُونَ
فِيهَا بِكُلِّ فَاكِهَةٍ آمِنِينَ ﴿٥٥﴾ لَا يَذُوقُونَ
فِيهَا الْمَوْتَ إِلَّا الْمَوْتَةَ الْأُولَىٰ ۖ وَوَقَاهُمْ
عَذَابَ الْجَحِيمِ ﴿٥٦﴾ فَضْلًا مِّن رَّبِّكَ ۚ ذَٰلِكَ

هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ فَإِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۝ فَارْتَقِبْ إِنَّهُمْ مُّرْتَقِبُوْنَ ۝

చూడరు. ప్రపంచంలో వచ్చిన మరణమే తుది మరణం.57 అల్లాహ్ తన కృపతో వారిని నరక శిక్ష నుండి కాపాడుతాడు. ఇదే గొప్ప సాఫల్యం. 58 ప్రవక్తా! వారు హితబోధ పొంద టానికి మేము ఈ గ్రంథాన్ని నీ భాషలో సరళం చేశాము, 59 ఇక నీవు కూడా నిరీక్షించు. వారు కూడా నిరీక్షిస్తున్నారు.

**వాక్యాల సంబంధం:**

ఖురైష్ ప్రజల, విగ్రహారాధకుల తిరస్కారానికి కారణం ఇహలోక మనోకాంక్షలు. పరలోకంపట్ల అపనమ్మకం. ప్రవక్త (స) వారిని పరలోకాన్ని గురించి హెచ్చరించినప్పుడు వారు దాన్ని ఎగతాళిగా లెక్కకట్టేవారు. పరలోకం అనేది అసాధ్యమని, అవాస్తవమని భావించేవారు. మానవుడు చేసిన ప్రతి కర్మకు తగిన ప్రతిఫలం ఉంది. మంచీచెడూ సమానం కాలేవు. విశ్వాసి అవిశ్వాసి సమానులు కాలేరు. మానవుల కర్మల ప్రతిఫలం ఇవ్వడానికి పరలోకం తప్పనిసరి విశ్వసించి సత్కార్యాలు చేసినవారు స్వర్గంలోనికి, తిరస్కరించి దుష్కార్యాలు చేసిన వారు నరకంలోనికి ప్రవేశిస్తారు అని పేర్కొనడం జరిగింది.

**30-59 వాక్యాల వ్యాఖ్యానం:**

32 అల్లాహ్ (త) బనీ ఇస్రాయీల్‌కు వారి కాలంలోని ఇతర జాతులన్నిటిపై ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. వారికున్న జ్ఞానం కారణంగా వారే దానికి తగినవారు. అల్లాహ్ (త) ముస్లిములనుద్దేశించి ఇలా ఆదేశించాడు. "ప్రజల కొరకు ఉద్భవించబడిన మీరే అందరికంటే ఉన్నతమైన సంఘం." (ఆలి ఇమ్రాన్-110). దైవానుగ్రహాలను వారికి ప్రసాదించి వారిని పరీక్షించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

33 అంటే మూసా (అ)కు ఇవ్వబడిన మహిమలు. ఇవేకాక ఫిర్ఔన్‌ను, వాడి ప్రజలను ముంచి విముక్తి ప్రసాదించటం, వారి కోసం సముద్రంలో మార్గాన్ని ఏర్పాటు చేయడం. మేఘాలను పంపి వారిపై నీడను, మన్-వ- సల్వాలను అవతరింపజేయటం మొదలైనవి. (అహ్‌సనుల్ బయాన్)

34-36 ప్రళయాన్ని పరలోకాన్ని తిరస్కరించే వారిని ఖండించటం జరిగింది. ఈ ఇహలోక జీవితం తప్ప మరే పరలోక జీవితం లేదని భావించేవారు. చనిపోయిన వారిని బ్రతికించి చూపెట్టమని సవాలు చేసేవారు. అయితే ఇహలోక జీవితం అంతం అయినప్పుడు పరలోక జీవితం ప్రారంభం అవుతుంది. అప్పుడు ఈ మంకు పట్టుగల వాళ్ళందరూ నరకానికి ఇంధనం అవుతారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

38 మేము ఈ విశ్వాన్ని అనవసరంగా సృష్టించలేదు. ఉద్దేశ్యపూర్వకంగా సృష్టించాము. అయితే ఈ విషయం మానవులకు తెలియదు. మేము దేన్నీ అనవసరంగా చేయము. సాద్-38/27లో కూడా దీని గురించి ప్రస్తావించబడింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

43,44 తీర్పు దినం నాడు అవిశ్వాసులు తినటానికి రాకాసి జెముడు చెట్టును ఇవ్వడం జరుగుతుంది. ఇది అవిశ్వాసులందరికీ వర్తిస్తుంది. అయితే వీరిలో మక్కా అవిశ్వాసులు ముఖ్యులు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

47 నరక పాలకులను ఇలా ఆదేశించటం జరుగుతుంది. (అహ్‌సనుల్ బయాన్)

49 అంటే ఇహలోకంలో గౌరవనీయునిగా, నాయకునిగా అధికారాలు చలాయించేవాడు. విశ్వాసులను హీనంగా భావించేవాడు. (అహ్‌సనుల్ బయాన్)

54 అంటే చూపులను ఆశ్చర్యపరిచేవి. అంటే లేడిలా ఉంటారు. తిర్మిజీలోని ఒక హదీసులో "అమర వీరునికి ప్రత్యేకంగా 72 మంది స్త్రీలు లభిస్తారని ఉంది." (తిర్మిజి) (అహ్‌సనుల్ బయాన్)

57 తీర్పుదినం నాడు విశ్వాసులకు అనేక అనుగ్రహాలు లభిస్తాయి. ఏ వ్యక్తీ తన కర్మల కారణంగా స్వర్గంలో ప్రవేశించలేడు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "గుర్తుంచుకోండి ఎవరికీ వారి కర్మలు స్వర్గంలోనికి ప్రవేశింపజేయలేవు." అప్పుడు అనుచరులు ఇలా విన్నవించుకున్నారు, 'మిమ్మల్ని కూడానా?', దానికి ప్రవక్త (స) అవును నన్ను కూడా. అయితే అల్లాహ్ (త) కారుణ్యం నన్ను కప్పుకుంటుంది అని అన్నారు. (తైసీరుర్రహ్మాన్)

59 అవిశ్వాసుల పట్ల అల్లాహ్ తీర్పు గురించి వేచి ఉండమని ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది. మీరెప్పుడు మరణిస్తారా అని వేచి చూస్తున్నారు. దానివల్ల ఆటంకాలు, అంతరాయాలు ఉండవని భావిస్తున్నారు. వ్యాఖ్యానకర్తల ప్రకారం ఈ వాక్యంలో ఆధిక్యం, ప్రాబల్య విజయం విశ్వాసులకే వరిస్తాయని వాగ్దానం చేయబడింది. వాస్తవంగా అలాగే జరిగింది. విశ్వాసులకు విజయం వరించింది, అవిశ్వాసులు అపజయం పాలయ్యారు. (తైసీరుర్రహ్మాన్)

---

# సూరతుల్ జాసియహ్ పరిచయం

ఈ సూరహ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 37 వాక్యాలు, 4 రుకూలు ఉన్నాయి. ఈ సూరాలో ఏకదైవారాధన, పరలోకం పట్ల అవిశ్వాసుల సందేహాలను ప్రధాన అంశాలుగా ఎన్నుకోవటం జరిగింది. దీన్ని ఏకదైవారాధన యొక్క సాక్షాధారాల ద్వార ప్రారంభించడం జరిగింది. ఈ విశ్వంలో ఎటు చూసినా ఏకదైవారాధనకు సంబంధించిన సాక్ష్యాధారాలే కనిపిస్తాయి. విశ్వంలో వస్తువులన్నిటినీ ఒకే ఒక్క సృష్టికర్త సృష్టించాడు. ఆయనే అన్ని సౌకర్యాలు కల్పించాడు. ఆ తరువాత అవిశ్వాసులను హెచ్చరించటం జరిగింది. దైవానుగ్రహాలను పొందిన బనీ ఇస్రాయీల్‌ని గురించి పేర్కొనబడింది. అదే విధంగా ప్రవక్త (స)కు, అనుచరులకు నిలకడగా ఉండమని, సహనం పాటించమని, ఓర్పు వహించమని హితబోధ చేయబడింది.

పరలోకాన్ని తిరస్కరించే అవిశ్వాసుల గురించి పేర్కొనటం జరిగింది. మీరు సత్యవంతులే అయితే చనిపోయిన వారిని తిరిగి బ్రతికించండి అని సవాల్ చేసేవారు. సమాధానంగా ఇహలోక అంతం అయిన తర్వాతనే పరలోకం ప్రారంభం అవుతుంది అని సంబోధించబడింది. ఈ అవిశ్వాసులు జ్ఞానం ఆధారంగా ఇలా అనటం లేదు. సందేహాల వల్ల ఇలా ప్రవర్తిస్తున్నారు. అదే విధంగా ఒక వ్యక్తి మరణించిన తరువాత తిరిగి సజీవుడై రానంతమాత్రాన పరలోకం రాదని మీరు భావిస్తున్నారు. ఇది న్యాయం కాదు. అదే విధంగా మంచి వారిని చెడ్డవారిని మేము ఒకే విధంగా పరిగణిస్తామని మీరు భావిస్తున్నారు. కాని అది ఎంతమాత్రం నిజం కాదు. అల్లాహ్‌ది సత్యవ్యవస్థ. దాసులకు ఏ విధంగానూ అన్యాయం జరుగదు. మంచివారికి మంచి ప్రతిఫలం, చెడ్డవారికి చెడు ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది.

పరలోక తిరస్కారం చాలా ప్రమాదకరమైనది. ఇటువంటి వారు తమ మనోకాంక్షలకు దాసులై ఉంటారు. ఈ అపనమ్మకం వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తుంది. వారి సద్గుణాలన్నీ నశిస్తాయి. వారి కొరకు సన్మార్గ ద్వారాలన్నీ మూయబడతాయి. ఆ తరువాత జీవన్మరణాలు మీ చేతుల్లో లేవని, అవి మా అధీనంలో ఉన్నాయని గుర్తు చేయబడింది.

**1-20 వాక్యాల అనువాదం:**

1 హా.మీమ్. 2 ఈ గ్రంథం శక్తిమంతుడూ, వివేకవంతుడూ
అయిన అల్లాహ్ తరపు నుండి అవతరించింది. 3 వాస్తవం
గానే విశ్వాసుల కొరకు ఆకాశాలలోనూ, భూమిలోనూ
అసంఖ్యాకమైన సూచనలు ఉన్నాయి. 4 మిమ్మల్ని సృష్టిం
చటంలోనూ, అల్లాహ్ భూమిలో వ్యాపింపజేస్తూ ఉన్నటు
వంటి జంతువులలోనూ, నమ్మేవారి కొరకు గొప్ప సూచనలు
ఉన్నాయి. 5 రాత్రీపగల మధ్య ఉన్న తేడాలలో, ఆకాశం
నుండి అల్లాహ్ అవతరింపజేస్తున్న ఆహారంలో- దాని ద్వారా
ఆయన మృతభూమిని బ్రతికిస్తాడు- వాయువుల పరి
భ్రమణంలో, బుద్ధిని ఉపయోగించే వారికి ఎన్నో సూచనలు
ఉన్నాయి. 6 ఇవన్నీ అల్లాహ్ సూచనలు, మేము వాటిని
నీకు యథాతథంగా వివరిస్తున్నాము. ఇక అసలు వారు
అల్లాహ్‌నూ, ఆయనవాక్యాలనూ కాక మరే విషయాన్ని
విశ్వసిస్తారు? 7అసత్యవాది, దుష్టుడయిన ప్రతివాడికీ
వినాశం రాసిపెట్టి ఉంది. 8 అతని ముందు దేవుని
వాక్కులు విన్పిస్తున్నప్పుడు అతను వాటిని వినడానికైతే
ఎలాగో వింటాడు. కాని ఆ తరువాత వాటిని విననే లేదన్నట్లు
తలబిరుసుతో పంతానికి పోయి, తన అవిశ్వాస వైఖరినే
గట్టిగా పెనవేసుకొని ఉంటాడు. అలాంటి వాడికి
దుర్భరయాతన కాచుకొని ఉందని శుభవార్త విన్పించు! 9
మా హితబోధ ఏదైనా అతని దృష్టికి వస్తే దాన్ని ఎగతాళి
చేస్తాడు. అలాంటి వారికి అవమానకరమైన యాతన
సిద్ధంగా ఉంది. 10 వారి ముందు నరకం ఉంది. వారు
సంపాదించుకున్నదేదీ వారికి పనికిరాదు. అల్లాహ్‌ను కాదని
వారు తమ సంరక్షకులుగా చేసుకున్నవారు సైతం, వారి
కొరకు ఏమీ చేయలేరు. వారి కొరకు పెద్ద నరకయాతన
ఉన్నది. 11 ఇది మార్గదర్శక గ్రంథం. తమ ప్రభువు సూక్తులు
విశ్వసించనివారి కోసం కఠిన నరకయాతన కాచుకొని
ఉంది. 12 మీ కోసం సముద్రాన్ని అదుపులో ఉంచినవాడు
దేవుడే. తన ఆదేశంతో ఓడలు నడవడానికి, తద్వారా మీరు
దైవానుగ్రహం అన్వేషించి తనకు కృతజ్ఞతలు చూపడానికే
ఇలా చేశాడు. 13 ఆయన భూమ్యాకాశాల్లో ఉన్న సమస్తాన్ని
మీ ఉపయోగార్థమే అదుపులో ఉంచాడు. యోచించేవారికి
ఇందులో గొప్ప నూచనలున్నాయి. 14 ఓ ప్రవక్తా!

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
حٰمٓ ۚ تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْحَكِيْمِ ۝
اِنَّ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ لَاٰيٰتٍ لِّلْمُؤْمِنِيْنَ ۝
وَفِيْ خَلْقِكُمْ وَمَا يَبُثُّ مِنْ دَآبَّةٍ اٰيٰتٌ
لِّقَوْمٍ يُّوْقِنُوْنَ ۝ وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ
وَمَآ اَنْزَلَ اللّٰهُ مِنَ السَّمَآءِ مِنْ رِّزْقٍ فَاَحْيَا
بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا وَتَصْرِيْفِ الرِّيٰحِ
اٰيٰتٌ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝ تِلْكَ اٰيٰتُ اللّٰهِ نَتْلُوْهَا
عَلَيْكَ بِالْحَقِّ ۚ فَبِاَيِّ حَدِيْثٍ بَعْدَ اللّٰهِ وَ
اٰيٰتِهٖ يُؤْمِنُوْنَ ۝ وَيْلٌ لِّكُلِّ اَفَّاكٍ اَثِيْمٍ ۝
يَّسْمَعُ اٰيٰتِ اللّٰهِ تُتْلٰى عَلَيْهِ ثُمَّ يُصِرُّ مُسْتَكْبِرًا
كَاَنْ لَّمْ يَسْمَعْهَا ۚ فَبَشِّرْهُ بِعَذَابٍ اَلِيْمٍ ۝
وَاِذَا عَلِمَ مِنْ اٰيٰتِنَا شَيْئًا اتَّخَذَهَا هُزُوًا ۚ
اُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ مُّهِيْنٌ ۝ مِنْ وَّرَآئِهِمْ
جَهَنَّمُ ۚ وَلَا يُغْنِيْ عَنْهُمْ مَّا كَسَبُوْا شَيْئًا وَّلَا
مَا اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اَوْلِيَآءَ ۚ وَلَهُمْ عَذَابٌ
عَظِيْمٌ ۝ هٰذَا هُدًى ۚ وَالَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ
رَبِّهِمْ لَهُمْ عَذَابٌ مِّنْ رِّجْزٍ اَلِيْمٌ ۝ اَللّٰهُ
الَّذِيْ سَخَّرَ لَكُمُ الْبَحْرَ لِتَجْرِيَ الْفُلْكُ
فِيْهِ بِاَمْرِهٖ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ
تَشْكُرُوْنَ ۝ وَسَخَّرَ لَكُمْ مَّا فِي السَّمٰوٰتِ وَمَا
فِي الْاَرْضِ جَمِيْعًا مِّنْهُ ۚ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝ قُلْ لِّلَّذِيْنَ اٰمَنُوْا يَغْفِرُوْا
لِلَّذِيْنَ لَا يَرْجُوْنَ اَيَّامَ اللّٰهِ لِيَجْزِيَ قَوْمًا
بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝ مَنْ عَمِلَ صَالِحًا

విశ్వసించినవారికి ఇలా తెలుపు: "దేవుని నుండి తమకు దుర్దినాలు దాపురించవని నిర్భయంగా ఉండేవారి చేష్టల్ని చూసీచూడనట్లు వదిలివెయ్యి. దేవుడే ఒక వర్గానికి దాని చేష్టలకు తగిన దుష్ఫలం చవిచూపిస్తాడు. 15 ఎవరు సత్కార్యం చేస్తాడో అది అతనికే మేలు చేకూరుస్తుంది. మరెవరు దుష్కార్యానికి పాల్పడుతాడో దాని దుష్ఫలితం అతను అనుభవిస్తాడు. చివరికి అందరూ తమ ప్రభువు దగ్గరికి పోవలసినవారే." 16 ఇంతకు ముందు మేము ఇస్రాయీల్ సంతతికి గ్రంథాన్ని, వివేకాన్ని, దైవదౌత్యాన్ని ప్రసాదించాము. వారికి మేము ఉత్తమమైన జీవనసామగ్రి అనుగ్రహించాము. యావత్తు ప్రపంచ జాతులపై వారికి ఔన్నత్యాన్నిచ్చి, ధర్మం గురించి స్పష్టమైన బోధనలు ప్రసాదించాము. 17 కాని ఆ తరువాత వారిలో విభేదాలు ఏర్పడ్డాయి. అంటే దివ్యజ్ఞానం వచ్చిన తరువాతే దాన్ని విస్మరించడం వల్ల పొడసూపాయి. అదీగాక వారు పరస్పరం ఒకరికొకరు అన్యాయం చేసుకోజూశారు. వారు విభేదిస్తున్న విషయాలను గురించి రేపు ప్రళయదినాన దేవుడు తప్పకుండా తీర్పు చేస్తాడు. 18 ఓ ముహమ్మద్! ఆ తరువాత మేము నిన్ను ధర్మం విషయంలో చక్కని రాచబాటలో నిలబెట్టాము. కాబట్టి నీవు అదే బాటలో నడు. ధర్మజ్ఞానం లేనివారి మనోవాంఛలను నీవు ఎన్నటికీ అనుసరించకు. 19 అలా చేస్తే దేవునికి వ్యతిరేకంగా వారు నీకు ఏ విధంగానూ ఉపయోగపడరు. దుర్మార్గులు ఒకరికొకరు స్నేహితులు. దైవభీతిపరులకు దేవుడే స్నేహితుడు. 20 ఈ గ్రంథం యావత్తు మానవాళి కోసం స్పష్టమైన సూచన. సత్యాన్ని విశ్వసించేవారి కోసం మార్గదర్శిని, కారుణ్యప్రదాయిని.

فَلِنَفْسِهٖ ۚ وَمَنْ اَسَآءَ فَعَلَيْهَا ۚ ثُمَّ اِلٰى رَبِّكُمْ
تُرْجَعُوْنَ ﴿١٥﴾ وَلَقَدْ اٰتَيْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ
الْكِتٰبَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ وَرَزَقْنٰهُمْ مِّنَ
الطَّيِّبٰتِ وَفَضَّلْنٰهُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿١٦﴾ وَاٰتَيْنٰهُمْ
بَيِّنٰتٍ مِّنَ الْاَمْرِ ۚ فَمَا اخْتَلَفُوْٓا اِلَّا مِنْۢ بَعْدِ
مَا جَآءَهُمُ الْعِلْمُ ۙ بَغْيًاۢ بَيْنَهُمْ ۚ اِنَّ رَبَّكَ
يَقْضِيْ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ
يَخْتَلِفُوْنَ ﴿١٧﴾ ثُمَّ جَعَلْنٰكَ عَلٰى شَرِيْعَةٍ مِّنَ الْاَمْرِ
فَاتَّبِعْهَا وَلَا تَتَّبِعْ اَهْوَآءَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ ﴿١٨﴾
اِنَّهُمْ لَنْ يُّغْنُوْا عَنْكَ مِنَ اللّٰهِ شَيْـًٔا ۚ وَاِنَّ
الظّٰلِمِيْنَ بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ ۚ وَاللّٰهُ وَلِيُّ
الْمُتَّقِيْنَ ﴿١٩﴾ هٰذَا بَصَآئِرُ لِلنَّاسِ وَهُدًى
وَّرَحْمَةٌ لِّقَوْمٍ يُّوْقِنُوْنَ ﴿٢٠﴾ اَمْ حَسِبَ الَّذِيْنَ
اجْتَرَحُوا السَّيِّاٰتِ اَنْ نَّجْعَلَهُمْ كَالَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۙ سَوَآءً مَّحْيَاهُمْ

**వాక్యాల సంబంధం:**

ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్‌ను ఎంతో గౌరవ, మర్యాదలతో అవతరింపజేయటం జరిగిందని, అది బోధిస్తున్న ఏకదైవారాధన గురించి, పరలోకం గురించి ఈ విశ్వంలో ఎన్నో సాక్ష్యాధారాలు, నిదర్శనాలు ఉన్నాయని తెలుపబడింది. అందువల్ల ప్రజలు వాటిని పరికించాలి. వాటిని గురించి ఆలోచించాలి. ఖుర్‌ఆన్ వాస్తవాలను బహిర్గతం చేస్తుంది. ఖుర్‌ఆన్ బోధనలు వారికి అర్థం కావటం లేదంటే మరి దేన్ని వారు అర్థం చేసుకోగలరు? ఖుర్‌ఆన్ కంటే సులభమయినది, సరళమయినది, స్పష్టమయినది, వాస్తవాలను తెలిపేది మరే గ్రంథమూ లేదు.

**1-20 వాక్యాల వ్యాఖ్యానం:**

5 భూమ్యాకాశాలు, మానవుల జన్మ, జంతువుల జన్మ, రాత్రిపగలు వర్షం ద్వారా నిర్జీవభూమిలో జీవం రావటం వీటిలో ఎన్నో సూచనలు ఉన్నాయి. ఇవన్నీ ఆయన ప్రభుత్వాన్ని, ఏకత్వాన్ని నిరూపిస్తున్నాయి. గాలుల

దిశలు, జీవుల ఆహారం, తుఫాన్లు, ఈవిశ్వానికి ఒక సృష్టికర్త ఉన్నాడని ఆయన ఒక్కడే అని సాక్ష్యమిస్తున్నాయి. (అహ్సనుల్ బయాన్)

7 క్రింది వాక్యాల్లో అవిశ్వాసుల శిక్షా స్థలం వైల్‌గా గుర్తించడం జరిగింది. అల్లాహ్ గుణాలను గురించి కల్పించేవాడు ఘోరంగా పాపకార్యాలు చేసేవాడు, అల్లాహ్ వాక్యాలను తిరస్కరించేవాడు, వినీ విన్నట్టు ప్రవర్తించే వాడు, సత్యాన్ని స్వీకరించనివాడు, వీరిలో ప్రతి ఒక్కరికీ వ్యధాభరితమైన శిక్షకు గురిచేయటం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

9 అంటే ఖుర్‌ఆన్ వాక్యాలు విని హాస్యంగా ప్రవర్తించేవారు ఇటువంటి వారిని తీర్పుదినం నాడు కఠిన శిక్షకు గురిచేయటం జరుగుతుంది. ఒక హదీసులో ఇలా ఉంది: "ఖుర్‌ఆన్‌ను తీసుకొని శత్రువుల్లోకి వెళ్ళకండి. వారు దాన్ని అవమానపరుస్తారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

15 సత్కార్యాలు చేస్తే సుఖాలు అనుభవిస్తారు. దుష్కార్యాలు చేస్తే కష్టాల పాలౌతారు. ఇందులో మాకేం లాభం లేదు. మీకు ఉపకారం చేసే ఉద్దేశ్యంతోనే మీ వైపుకు ప్రవక్తలను, గ్రంథాలను పంపడం జరిగింది. మీరు చేసిందానికి పూర్తి ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

18 అంటే సన్మార్గం దానిపై నడిచి గమ్యాన్ని చేరుకుంటారు. మీరు నడుస్తున్నది సన్మార్గం. దాన్ని అవలంభిస్తే సత్యం వరకు చేరుకోగలరు.

20 అంటే ఈ ఖుర్‌ఆన్ విశ్వసించే వారి కోసం వెలుగు మార్గదర్శకం, కారుణ్యం వంటిది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

**21-37 వాక్యాల అనువాదం:**

21 దుష్కార్యాలకు పాల్పడుతున్నవారు తమను, సత్యాన్ని విశ్వసించి సత్కార్యాలు చేస్తున్నవారిని మేము ఒకేలా పరిగణిస్తామని భావిస్తున్నారా? వారిద్దరి చావుబ్రతుకులు ఒకటే అవుతాయనుకుంటున్నారా? చాలా తప్పుడు ఆలోచన వారిది. 22 ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి మనిషికీ అతని సంపాదనకు తగిన ప్రతిఫలం ఇవ్వడానికి దేవుడు భూమ్యాకాశాల్ని సత్యం ప్రాతిపదికపై సృష్టించాడు. 23 తన మనోవాంఛల్ని దైవంగా చేసుకున్నవాడ్ని గురించి నీవెప్పుడైనా ఆలోచించావా? అతను విద్యాజ్ఞానాలు కలిగి ఉన్నా దేవుడు అతడ్ని దారి తప్పించాడు. అతని హృదయ కవాటాలు మూసివేశాడు. చెవులకు సీలు వేశాడు. కళ్ళకు గంతలు కట్టాడు. దేవుడే అలా చేసిన తర్వాత ఇక అతనికి ఎవరు దారి చూపగలరు? మీరు గుణపాఠం నేర్చుకోరా? 24 "జీవిత మంటే ఈ ప్రపంచజీవితమే. ఇక్కడే మనం చావాలి, ఇక్కడే బ్రతకాలి. కాలచక్ర భ్రమణం తప్ప మనల్ని ఏదీ నాశనం చేయలేదు" అంటారు వీరు. వీరి దగ్గర ఎలాంటి నిజజ్ఞానం లేదు. వీరు కేవలం ఊహాగానాలు చేస్తున్నారు. 25 స్పష్టంగా

وَمَمَاتُهُمْ ۚ سَآءَ مَا يَحْكُمُونَ ﴿٢١﴾ وَخَلَقَ اللّٰهُ
السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ وَلِتُجْزٰى كُلُّ
نَفْسٍۢ بِمَا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿٢٢﴾ اَفَرَءَيْتَ
مَنِ اتَّخَذَ اِلٰهَهٗ هَوٰىهُ وَاَضَلَّهُ اللّٰهُ عَلٰى عِلْمٍ
وَّخَتَمَ عَلٰى سَمْعِهٖ وَقَلْبِهٖ وَجَعَلَ عَلٰى بَصَرِهٖ
غِشٰوَةً ۗ فَمَنْ يَّهْدِيْهِ مِنْۢ بَعْدِ اللّٰهِ ۗ اَفَلَا
تَذَكَّرُوْنَ ﴿٢٣﴾ وَقَالُوْا مَا هِيَ اِلَّا حَيَاتُنَا
الدُّنْيَا نَمُوْتُ وَنَحْيَا وَمَا يُهْلِكُنَآ اِلَّا الدَّهْرُ ۚ
وَمَا لَهُمْ بِذٰلِكَ مِنْ عِلْمٍ ۚ اِنْ هُمْ اِلَّا
يَظُنُّوْنَ ﴿٢٤﴾ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ
مَّا كَانَ حُجَّتَهُمْ اِلَّآ اَنْ قَالُوا ائْتُوْا
بِاٰبَآئِنَآ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٢٥﴾ قُلِ اللّٰهُ

يُحْيِيكُمْ ثُمَّ يُمِيتُكُمْ ثُمَّ يَجْمَعُكُمْ إِلَىٰ يَوْمِ
الْقِيٰمَةِ لَا رَيْبَ فِيهِ وَلٰكِنَّ أَكْثَرَ النَّاسِ
لَا يَعْلَمُونَ ۝٢٦ وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْأَرْضِ ۚ
وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يَوْمَئِذٍ يَخْسَرُ الْمُبْطِلُونَ ۝٢٧
وَتَرٰى كُلَّ أُمَّةٍ جَاثِيَةً ۚ كُلُّ أُمَّةٍ تُدْعٰىٓ
إِلٰى كِتٰبِهَا ۖ الْيَوْمَ تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُونَ ۝٢٨
هٰذَا كِتٰبُنَا يَنْطِقُ عَلَيْكُمْ بِالْحَقِّ ۚ إِنَّا
كُنَّا نَسْتَنْسِخُ مَا كُنْتُمْ تَعْمَلُونَ ۝٢٩ فَأَمَّا
الَّذِينَ اٰمَنُوا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُدْخِلُهُمْ
رَبُّهُمْ فِي رَحْمَتِهِ ۚ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْمُبِينُ ۝٣٠
وَأَمَّا الَّذِينَ كَفَرُوا ۚ أَفَلَمْ تَكُنْ اٰيٰتِي تُتْلٰى
عَلَيْكُمْ فَاسْتَكْبَرْتُمْ وَكُنْتُمْ قَوْمًا مُجْرِمِينَ ۝٣١
وَإِذَا قِيلَ إِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَالسَّاعَةُ
لَا رَيْبَ فِيهَا قُلْتُمْ مَا نَدْرِي مَا السَّاعَةُ
إِنْ نَظُنُّ إِلَّا ظَنًّا وَمَا نَحْنُ بِمُسْتَيْقِنِينَ ۝٣٢
وَبَدَا لَهُمْ سَيِّاٰتُ مَا عَمِلُوا وَحَاقَ بِهِمْ مَا
كَانُوا بِهِ يَسْتَهْزِءُونَ ۝٣٣ وَقِيلَ الْيَوْمَ نَنْسٰىكُمْ
كَمَا نَسِيتُمْ لِقَاءَ يَوْمِكُمْ هٰذَا وَمَأْوٰىكُمُ النَّارُ
وَمَا لَكُمْ مِنْ نّٰصِرِينَ ۝٣٤ ذٰلِكُمْ بِأَنَّكُمُ اتَّخَذْتُمْ
اٰيٰتِ اللّٰهِ هُزُوًا وَغَرَّتْكُمُ الْحَيٰوةُ الدُّنْيَا ۚ

ఉన్న మా సూక్తులు విన్పిస్తున్నప్పుడు, 'నీవు చెప్పేది
నిజమయితే మా తాతముత్తాతల్ని జీవం పోసి లేపుకురా"
వారంటారు. 26 వారికిలా చెప్పు: "దేవుడే మిమ్మల్ని బ్రతికిస్తు
న్నాడు. ఆయనే మిమ్మల్ని చంపుతున్నాడు. ఆ తరువాత
ఆయనే మిమ్మల్ని మళ్ళీ బ్రతికించి ప్రళయదినాన సమావేశ
పరుస్తాడు. ఆ రోజు తప్పకుండా వస్తుంది. అందులో
ఎలాంటి సందేహం లేదు. కాని చాలామందికి తెలియదు.
27 భూమ్యాకాశాల సార్వభౌమత్యం ఆయనదే. ఏ రోజు
ప్రళయఘడియ వచ్చిపడుతుందో ఆ రోజు అసత్యాన్ని
అంటిపెట్టుకున్నవారు ఘోరంగా నష్టపోతారు. 28 ఆ రోజు
ప్రతివర్గం మోకాళ్ళ మీద చతికిలబడి ఉండటం నీవు
చూస్తావు. అప్పుడు ప్రతివర్గాన్నీ తన కర్మల చిట్టా వైపు
రమ్మని పిలవడం జరుగుతుంది. తరువాత దేవుడు ఇలా
అంటాడు: "ఈరోజు మీకు మీరు చేసుకున్న కర్మలకు
ప్రతిఫలం ఇవ్వబడుతుంది. 29 ఇది మేము తయారు
చేయించిన కర్మపత్రాలు. మీ గురించి ఇవి ఉన్నవి ఉన్నట్లు
సాక్ష్యమిస్తాయి. మీరు ప్రపంచంలో చేస్తున్నదంతా మేము
ఎప్పటికప్పుడు వ్రాయిస్తూ ఉండేవాళ్ళం." 30 ఆ తరువాత
సత్యాన్ని విశ్వసించి సాత్విక జీవితం గడిపిన వారిని వారి
ప్రభువు తన కారుణ్యఛాయలోకి తీసుకుంటాడు. ఇదే
అసలు విజయం. 31 అవిశ్వాసుల్ని ఇలా నిలదీయడం
జరుగుతుంది. "బోధకులు మీకు మా ఆయతులు విన్పి
స్తుండేవారు కాదా? కాని మీరు అహంకారంతో విర్రవీగుతూ
నేరస్థులై పోయారు. 32 'దేవుని వాగ్దానం సత్యమైనదని,
ప్రళయం సంభవించడంలో ఎలాంటి అనుమానం లేదని
చెబుతున్నప్పుడు మీరు వ్యతిరేకిస్తూ, 'ప్రళయమంటే ఏమిటో
మాకు తెలియదు. అదేదో ఊహాకల్పనని మా అనుమానం.
దాని మీద మాకసలు నమ్మకం కుదరడం లేదు' అని
చెప్పేవారు. 33 అప్పుడు వారి ముందు వారు చేసిన
అకృత్యాల ఫలితాలు బట్టబయలవుతాయి. వారు దేన్ని
గురించి హేళన చేస్తుండేవారో దాని ఉచ్చులోనే పడిపోతారు.
34 తర్వాత వారితో దైవదూతలు ఇలా అంటారు: "నేటి
సమావేశాన్ని మీరు ఎలా విస్మరించారో ఈరోజు మేము కూడా
మిమ్మల్ని విస్మరిస్తున్నాం. ఇప్పుడు మీ నివాస స్థలం నరకం.
ఇక మీకెవరూ సహాయం చేయరు. మీరు దేవుని సూక్తుల్ని

فَالْيَوْمَ لَا يُخْرَجُوْنَ مِنْهَا وَلَا هُمْ يُسْتَعْتَبُوْنَ ﴿٣٥﴾
فَلِلّٰهِ الْحَمْدُ رَبِّ السَّمٰوٰتِ وَرَبِّ الْاَرْضِ رَبِّ
الْعٰلَمِيْنَ ﴿٣٦﴾ وَلَهُ الْكِبْرِيَآءُ فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ۖ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٣٧﴾

అపహాస్యం చేశారు. మిమ్మల్ని ప్రపంచ జీవితం మోసగించింది. అందుకే మీకీ దుర్గతి పట్టింది." 35 కనుక ఈ రోజు వారిని నరకం నుండి విముక్తి కలిగించడంగాని, క్షమాపణ కోరుకొని దైవప్రసన్నత పొందమని వారికి చెప్పడంగాని జరగదు. 36 కాబట్టి ఇప్పటికైనా నిజమేమిటో తెలుసుకోండి. భూమ్యాకాశాల ప్రభువు, సర్వలోక స్వామి అయిన దేవుడే సకల విధాల ప్రశంసలకు అర్హుడు. 37 యావత్ భూమ్యాకాశాలలో ఘనత, ఔన్నత్యాలు ఆయనకే శోభిస్తాయి. ఆయన అపార శక్తిమంతుడు, అసామాన్య వివేకవంతుడు.

వాక్యాల సంబంధం:

అవిశ్వాసులను తీర్పుదినం గురించి భయపెట్టినప్పుడు, హెచ్చరించినప్పుడు అది వాస్తవమే అయితే మా పెద్దలను బ్రతికించి తీసుకురండి అని సవాలు చేసేవారు. ఇటువంటి అవిశ్వాసులకు తీర్పుదినం నాడు వ్యధాభరితమైన శిక్ష పడుతుంది. అక్కడ వారిని రక్షించడానికి, సహాయం చేయడానికి ఎవరూ రారు. అక్కడ కేవలం విశ్వాసులకు, పరలోకాన్ని విశ్వసించేవారికే సాఫల్యం సిద్ధిస్తుంది.

21-37 వాక్యాల వ్యాఖ్యానం:

21 అల్లాహ్ (త) ఖుర్ఆన్ గ్రంథంలో అనేక విషయాల్ని అనేక విధాలుగా తెలియపరిచాడు. మంచివాళ్ళ, చెడ్డవాళ్ళ పర్యవసానం ఒకే విధంగా ఉండదని స్పష్టపరిచాడు. ఇక్కడ కూడా దాని గురించే వివరించడం జరిగింది. ఇహలోక సుఖాలలో మునిగితేలుతున్న పాపాత్ములు, అవిశ్వాసులు పరలోకంలో కూడా ఇవి లభిస్తాయనే ధీమాలో పడి ఉన్నారు. విశ్వాసులు చేసిన సత్కార్యాల వల్ల వారి వద్ద పుణ్యధనం ఉంది. దానివల్ల పరలోకంలో దైవకారుణ్యానికి స్వర్గానికి వారు అర్హులౌతారు. అవిశ్వాసులు మాత్రం అవిధేయతకు అవిశ్వాసానికి పాల్పడి పరలోకంలో దైవకారుణ్యానికి, స్వర్గానికి దూరమయ్యారు. (తైసీరుర్రహ్మాన్)

23 తన మనస్సుకు నచ్చిన దాన్ని మంచిదిగా భావిస్తాడు. అంటే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశాలకంటే తన మనోకాంక్షలనే ప్రాధాన్యతనిస్తాడు. వాడి మనోకాంక్షలు తప్పటడుగు కూడా వేయగలవు. అంటే ధర్మాన్ని దైవాదేశాలకు, సాక్ష్యాధారాలకు దూరంగా ఉండి ఆచరిస్తాడు. అంటే రాళ్ళను, రెప్పలను, విగ్రహాలను పూజించేవాడు. మొదటి రాయికంటే అందమైన రాయి దొరికితే మొదటి దాన్ని పారవేసి రెండవదాన్ని పూజించడం ప్రారంభిస్తాడు. (అహ్‌సనుల్ బయాన్)

24 మక్కా అవిశ్వాసులు మరణానంతర జీవితాన్ని తిరస్కరించేవారు. ఈ ఇహలోకం తప్ప మరే జీవితం లేదని మొండిగా ప్రవర్తించేవారు. మానవుడు జన్మిస్తాడు, జీవిస్తాడు, నశిస్తాడు. ఆ తరువాత మరే జీవితం లేదు" అని వాదించేవారు. దానికి అల్లాహ్ (త) వీరు అంటున్న ఏ విషయానికి వారి వద్ద ఎటువంటి సాక్ష్యాధారాలు లేవని, ఇది కేవలం వీరి భ్రమ మాత్రమే అని ధృవపరిచాడు. (తైసీరుర్రహ్మాన్)

28 ప్రతి వర్గం అంటే ప్రవక్తల అనుచరులు లేదా తిరస్కారులు. మోకాళ్ళపై కూర్చుంటారు. అందరినీ విచారణ నిమిత్తం పిలవటం జరుగుతుంది. (అహ్‌సనుల్ బయాన్)

29 అంటే ఈ కర్మల పత్రాన్ని మేము సత్యసంధులు, సత్యవంతులైన దైవదూతల ద్వారా వ్రాయించాము. మీ కర్మలన్నీ మీకు చూపించడం జరుగుతుంది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

30 అల్లాహ్ (త) ఈ వాక్యంలో తీర్పుదినం నాడు చేసే తీర్పులను గురించి ప్రస్తావించాడు. అవి ఏమిటంటే అల్లాహ్ (త) తన అనుగ్రహం వల్ల తన ప్రియభక్తులైన విశ్వాసులను స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తాడు. రహ్మత్ అంటే స్వర్గం. ఒక హదీసులో ఇలా ఉంది: "స్వర్గంతో నీవు నా కారుణ్యానివి. నేను ఎవరిని తలచుకుంటే వారిని నీలోకి ప్రవేశింపజేస్తాను అని అల్లాహ్ అంటాడు. స్వర్గాన్ని పొందిన వారు తన మనోకాంక్షను పొందాడు. అప్పుడతను సుఖసంతోషాలలో తేలుతూ ఉంటాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

34 ఒక హదీసులో ఇలా ఉంది: "అల్లాహ్ (త) తన దాసులతో "నేను నీకు భార్యను ఇవ్వలేదా? నేను నీకు గౌరవం ప్రసాదించలేదా? నేనూ నీకు గుర్రాల్ని ఇతర జంతువులను నీ అధీనంలోకి ఉంచలేదా? నీవు నాయకత్వం వహించేవాడవు, పన్నులు వసూలు చేసేవాడవు అని ప్రశ్నిస్తాడు. దానికి అతడు ఓ నా ప్రభూ! అవును అని అంటాడు. అప్పుడు అల్లాహ్(త) అతనితో, నువ్వు నన్ను కలుసుకుంటావని నమ్మకం నీకు ఉండేది కాదా? అని ప్రశ్నిస్తాడు. దానికి అతను, 'లేదు' అని అంటాడు. అప్పుడు అల్లాహ్ (త) అప్పుడు నీవు నన్ను మరచి పోయినట్టు ఈనాడు నీకు నరకంలో వేసి నేను మరచి పోతాను" అని అంటాడు.

(ముస్లిం), (అహ్సనుల్ బయాన్)

36 అల్లాహ్ (త) ఈ సూరాలో తన ప్రఖ్యాత నిదర్శనాలను సాక్షాధారాలను విశదపర్చాడు. దాసులపై తన దయ, కారుణ్యాలను, వాత్సల్యాన్ని గురించి ప్రస్తావించాడు. న్యాయాన్ని, ధర్మాన్ని సమర్థించాడు, అత్యాచారాలను, హింసను దౌర్జన్యాలను ఖండించాడు. అందువల్ల దాసులు ప్రతిస్పందించి ఎల్లప్పుడూ ఆయన్నే స్తుతిస్తూ, ఆయన గొప్పతనాన్నే కొనియాడాలి. అందువల్ల అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు. ప్రజలారా! సమస్త స్తోత్రాలన్ని భూమ్యాకాశాలకు ప్రభువైన అల్లాహ్కే చెందుతాయి" అందువల్ల అల్లాహ్నే కొనియాడాలి. విగ్రహాలను ఆరాధించరాదు. ఇంకా వినండి! విశ్వంలోని గొప్పతనం, అహంకారం, గర్వం అన్ని అల్లాహ్కే చెందుతాయి. ఆయనే అధిక్యత గలవాడు. సర్వాధికారి. ఆయన కార్యాలన్ని వివేకపూరితమైనవి. (తైసీరుర్రహ్మాన్)